Vol. VIII
No. 3

8th September, 1978.
(Friday)
17 Bhadra, 1900 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions | .. 253 |
| Short Notice Questions and Answers. | .. 279 |
| Point of Information: | |
| re: Admissibility of the Adjournment Motion | .. 286 |
| Matters under Rule 329: | |
| re: Engagement of Special Counsel by the State Government to appear before the Supreme Court in the reference pertaining to setting up of Special Courts | .. 296 |
| re: Law and order problem prevailing due to clash of two rival Trade Unions and the closure of I.D.L. Chemical Factory, Kukatpalli, Hyderabad | .. 302 |
| re: Creating obstacles by Land Lords and Officials for the tenants who have obtained patta rights in Pedadevapalli, Nalgonda | .. 304 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| re: Fire accident in Marlagunta of Venkatagiri taluk, Nellore | .. 306 |
| re: The acute Famine conditions in Anantapur District | .. 308 |
| re: The Need to increase seats in Industrial Training Institute at Chittoor and change of criterion for selection | .. 312 |
| re: Mis-appropriation and loss of funds in A.P. Khadi Board during 1976-78 | .. 314 |

[Contd. on 3rd cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.

1978

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker . | | Sri D. Kondiah Chowdary |
| Deputy Speaker. | | Sri K. Prabhaker Reddy |
| Panel of Chairmen : | 1 | Sri A. Eswara Reddy |
| | 2 | Smt. M. N. Vijayalaksami Devi |
| | 3. | Sri S. Alwar Das |
| | 4. | Sri K. B. Siddayya |
| | 5. | Sri S. Sambiah |
| | 6. | Sri K. Govinda Rao |
| Secretary : | | Sri K. Sriramachari |
| Joint Secretary : | | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretary : | | Sri D. L. Narasimham |
| Assistant Secretaries : | 1. | Sri M. Ramanadha Sastry |
| | 2. | Sri S. Purnananda Sastry |
| | 3. | Sri R. N. Sharma |
| | 4. | Sri Md. Ghouse Khan |
| | 5. | Sri T. L. Balaram |
| | 6. | Sri M. Viswanatham |
| | 7. | Sri P. Bashaiah |
| | 8. | Sri A. V. G. Krishna Murthy |
| | 9. | Sri V S. R. Sarma |
| Chief Reporter : | | Sri Habeeb Abdur Rahman |

CONTENTS—Contd.

PAGE

Papers Laid on the Table .. 31

Annual Financial Statement (Budget) for 1978-79.

Voting of Demands for Grants Social Welfare, Tribal Welfare, Women and Child Welfare, Tourism 31

Non-Official Resolutions:

re: Printing and Publishing of Bus Time-Tables for each Bus Depot .. 32

re: Empowering the State Government to control the Central University at Hyderabad .. 32

re: Recommending to the Central Government to take measures to punish the Guilty Persons Identified by Shah Commission .. 33

Announcement:

re: Extention of time for the withdrawal of Nomination to the Financial Committees .. 34

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Twenty Fourth Day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 8th September, 1978.

The House met at Half past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### CHANGING OF WORKING HOURS OF GOVT. OFFICES

417—

*926 Q.—Sarvasri M. Omkar (Narasampet), M. Venkaiah Naidu (Udayagiri) & Poola Subbaiah (Markapur).— Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government have decided on July 5th, 1978 to change the working hours of all Government Offices;

(b) if so, the details of the said decision: and

(c) the expected benefits to be accrued therefrom ?

ముఖ్యమంత్రి (డాక్టరు యం. చెన్నారెడ్డి) :—

(ఎ) అవునండి. సూత్రప్రాయంగా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది.

(బి) ప్రస్తుత పని వేళలను ఉదయం 7-30 నుండి మధ్యాహ్నం 1-30 వరకు మార్చడం.

(సి) రోజులోని శ్రేష్టమైన సమయంలో, అంటే ఉదయం పూట మనసు ప్రశాంతంగాను, ఉల్లాసంగాను ఉంటుంది కాబట్టి ఆ సమయంలో ఉద్యోగులు పని చేయడానికి వీలుకల్పించడమే దీని ఆశయం. దీని మూలంగా పరిపాలనా సామర్థ్యం పెరుగుతుంది. మధ్యాహ్నం పూట ఇంటి పనులు చూసుకోడానికి వారికి కావలసినంత తీరిక లభిస్తుంది. అంతేకాక వారు తమ కుటుంబ వ్యవహారాలు, తమ పిల్లల మంచి చెడ్డలు చూసుకోడానికి కూడ వీలవుతుంది.

*An asterisk before the name indicates confirmation by the member.

శ్రీ ఎం. ఓంకార్ :—ఈ ప్రతిపాదనను అత్యధిక మంది ఉద్యోగస్తులు, అన్ని రాజకీయ పక్షాలు ముక్తకంఠముతో వ్యతిరేకిస్తున్న మాట వాస్తవము కాదా ? పైగా 7 1/2 గంటలకే ప్రభుత్వ కార్యాలయాలలోనికి వచ్చి పని చేయడం అనేది, ఇప్పటికి అలవాటు పడి ఉన్న సామాజిక వాతావరణం ప్రకారం అసాధ్యమైన విషయం కాదా? ఈ దృష్ట్యా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంటుందా?

డా. ఎం. చెన్నారెడ్డి :—ఏక కంఠముతో అధిక సంఖ్య వ్యతిరేకించే మాట వాస్తవం కాదు. చాల మంది అనుకూలంగాను, కొద్ది మంది వ్యతిరేకంగాను ఉన్నారు. నిజంగా చెప్పాలి అంటే అత్యధిక సంఖ్యలో బలపరుస్తున్నారు. అయితే కేవలం ఈ విధంగానే సరిపోతుందని చెప్పి ప్రభుత్వం భావించడం లేదు. దానికి ఒక క్యాబినెట్ సబ్ కమిటీ ఉంది. వారు సమావేశము ఒకటి ఏర్పాటు చేశారు. అది వేరే కారణాలవల్ల పోస్టుపోను అయింది. ఆ సబ్ కమిటీ మీట్ అయి ఇంకా అభిప్రాయాలు కనుక్కుంటుంది. ఈ విధంగా తృప్తిగా ఉన్నప్పుడే చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ :—ఏదైన మనం ఒక నిర్ణయం చేసేప్పుడు ఆచరణలో అమలుకు రావడానికి వీలైన నిర్ణయాలు చేయడం మంచిది. లేకపోతే అనవసరంగా కమిటీలు వేస్తే డబ్బులు దండుగ. ఉద్యోగస్థులలో మహిళలు ఉన్నారు పురుషులు ఉన్నారు. మరి ఇంత పొద్దునే లేచి ఆఫీసులకు రావడం సమస్య వచ్చేప్పుడు ముఖ్యంగా హైదరాబాదు సిటీలో ఎక్కడో దూరము నుంచి రావలసి వస్తుంది; మీరు బస్సులు ఏర్పాటు చేయండి కాని అసలు శారీరకంగా రావడానికి సాధ్యమవుతుందా? సాధ్యం కానటువంటి ఈ విషయాన్ని మీరు అమలు జరపడం కోసం ఇది ఏదో ఒక ప్రతిష్ట సమస్యగా తీసుకొని బలవంతంగా రావడం అనేది తప్పు కాదా? ఏదో మిమ్ములను తృప్తి పరచడానికి కొంత మంది యూనియన్ లీడర్స్ మేము దీన్ని బలపరుస్తున్నామని చెప్పినదానిని కనుక అత్యధిక ఉద్యోగస్తుల యొక్క అభిప్రాయంగా పరిగణిస్తే తప్పుదారిన పడినట్లు అవుతుంది అన్న విషయాన్ని గమనం లోనికి తీసుకొని ఇప్పటికైనా ఆ ప్రయత్నం మానుకుంటానికి ఖచ్చితంగా హామి ఇస్తారా? ఇంక దీనికి ఫరదర్ పరిశీలన అనవసరం.

డా. ఎం చెన్నారెడ్డి:—అధ్యక్షా, ఇందులో ప్రెస్టేజి వ్యవహారం ఏమి లేదు. ఇది మేము తొందరపడి వారిపైన రుద్దవలసిన అగత్యం లేదు. ప్రపంచంలోని అన్ని దేశాలలో ఇది మంచి పద్ధతిగా అమలులో ఉంది. కొత్త పద్ధతి ఏమి వచ్చినా ఇబ్బంది కలుగుతుంది అన్నమాట నిజం. మంచి పని ఏమీ చేయదలచుకున్నా కూడా ఇబ్బంది, చిక్కులు రావచ్చు. అయితే ఏదైనా మేము తొందరపడి చేయమని నేను ఇది వరకు చెప్పాను. పరిశీలన చేయడానికి సబ్ కమిటీకి డబ్బులు అక్కరలేదు. అది కేబినెట్ సబ్ కమిటీ. దానికి అదనంగా సిటింగు ఫీజు ఏమి అవసరం ఉండదు. కాబట్టి సీది సబ్ కమిటీ ఆలోచిస్తుంది. గౌరవనీయ సభ్యులు చెప్పినట్లుగా మేము ఏమి తొందర పడలేదు తొందరపాటుంగా ఏమీ చేయము. అవసరమైతే మానుకుంటాము. బలవంతంగా రుద్దాలని ఏమి లేదు. అయితే ఇది పరిశీలన చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:— ఆ.లు జరిపేటటువంటి ఎన్. జీ. ఓ లు అధిక సంఖ్యాకులు వ్యతిరేకంగా ఉన్నట్లు ప్రభుత్వానికి తెలుసా? సూత్రప్రాయంగానే వదలివేయడం మంచిది కాదా? రాష్ట్రవ్యాపితంగా, ఇబ్బంది అని ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ చేయలేదా?

డా. ఎం. చెన్నారెడ్డి:—నేను ఇదివరకే మనవి చేసాను. రెండు రకాల అభిప్రాయాలు ఉన్నాయి. బలవంతం చేసేది కాదు. ఒక యూనియన్ రిప్రజెంటేటివ్‌తో మీరు ఒప్పుకోండి అని నేను ఏమి బలవంతం చేయలేదు. ఎవరూ చేయరు. ఒక ప్రపోజల్ పెట్టాము. ఒపినియన్ క్రియేట్ అయితే ఉంటుంది లేకపోతే లేదు.

శ్రీమతి ఎం. స్వరాజ్యం (తుంగతుర్తి) :—ఇప్పుడు స్త్రీలు చాల తక్కువ మందే ఉద్యోగం చేసేవాళ్ళు. అందులో మనదేశంలో 10 గంటలకు భోజనం చేసే అలవాటు కదా ఉంది. ఆకలితో వచ్చిన ఉద్యోగులు కాగితాన్ని కూడా మేసేస్తారు ఇప్పటికే లంచాలు విపరీతంగా సాగుతూ ఉన్నాయి. కడుపులో తిండి పోకుండ మనస్సు ప్రశాంతంగా ఉండదు. ఇప్పుడు ఉన్నపద్ధతే మంచిది. కావలసి వస్తే షిఫ్టు పెట్టండి ఉద్యోగులను అదనంగా తీసుకోండి. పనులు ఎక్కువ ఉంటే రాత్రి 7 గంటల దాకా పని చేయించండి. ఇప్పుడు ఉన్న టైమును మెంటెయిన్ చేస్తే చాలు. కొత్తది అక్కరలేదు. నా దన్న నాకియ్యి రాజన్న దేవుడా అంటున్నారు. ఉద్యోగులు, అందుకని అదే ఉండనివ్వండి, ప్రజలకు ఉద్యోగలకు కూడ మంచిది. దీనికి ముఖ్యమంత్రిగారు కాస్త విలువ ఇచ్చి ప్రయత్నిస్తారా?

డా. ఎం. చెన్నారెడ్డి:—నేను మనవి చేశాను. ఇది అభిప్రాయం అవుతుంది గాని ప్రశ్న క్రొత్తగా ఏమి లేదు. సౌకర్యాలు అన్నీ, బస్సులుగాని, మిల్కు సప్లయి గాని వాటర్ సప్లయి కాని ఇవి అన్ని చేసి అంతా తృప్తిగా ఉంటేనే చేస్తాముగాని ఏమీ లేకుండా ఏదో ఒక పని చేయాలి అనేది ప్రభుత్వ ఉద్దేశం కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :—ఆఫీసులు ఉద్యోగులకొరకేననే ఆలోచన ఒకటి జరుగుతూఉంది. ఆఫీసులు ప్రజలకొరకు అని గుర్తుంచుకోండి. అసలు ప్రజలు 7½ కుగాని, 10 గంటలకు గాని గ్రామాలనుంచి హైదరాబాదుకు రాగలరా? వారు అక్కడ నుంచి ఇక్కడకు వచ్చే సరికి ఆఫీసులు మూసివేస్తారు. ఒకరోజు ముందువస్తే తప్ప పనులు కావు. అందుకని ప్రజల కొరకు ఆఫీసులు అనే మాట దృష్టిలో పెట్టుకొని అసలు 10 1/2 కు పెడితేనే 11 గంటలకు గాని అయ్యగారు రారు. అక్కడ జనాభా పడిగాపులు పడి కూర్చున్నా 11 గంటలకు గాని రారు. ఒంటిగంటకు పోయేది ఖాయముగాని వచ్చేది మాత్రం ఉండదు. అందుకొరకు ప్రజలకొరకు ఆఫీసులు అని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రిగారు చూస్తారా?

డా. ఎం. చెన్నారెడ్డి :—కేవలం ఉద్యోగులకే కాకుండా ప్రజలకు సంబంధం ఉంది. అది కూడా దృష్టిలో పెట్టుకుంటాము. నూతనంగా చైతన్యవంతంగా

ప్రపంచంలో అన్ని దేశాలలో చేస్తున్నది మన దేశంలో సాధ్యం అవుతుందా లేదా అని పరిశీలన చేయడం జరుగుతోంది.

శ్రీ ఎం. వెంకయ్యానాయుడు :— ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తూనే ముందుకు పోగుతున్నట్లుగా ఉంది చాల సంతోషం, కాని ప్రజల సౌకర్యాలు దృష్టిలో పెట్టుకోవాలి. తప్పితే, లేదా ఉద్యోగస్తులు సక్రమంగా చేయడం లేదు కాబట్టి వాళ్లను ఈ విధంగా చేయించాలి అనే ఉద్దేశం మంచిది కాదు. నా ఉద్దేశం ఏమిటంటే జనతా పార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, రైటు కమ్యూనిస్టు పార్టీ, అన్ని రాజకీయపార్టీలు కూడా వ్యతిరేకించాయి. అలాంటప్పుడు ప్రజాభిప్రాయం చాలా తక్కువ వ్యతిరేకంగాను ఎక్కువ మంది అనుకూలంగాను ఉన్నారని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. నాలుగు ముఖ్యమైన రాజకీయపార్టీలు, రాష్ట్రంలోని మహిళా సంఘాలు, ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఎన్. జి. ఓలు, వీరందరూ కూడా ఈ కొత్త టైమింగ్స్ వ్యతిరేకిస్తు. వారి అభిప్రాయాన్ని వెలిబుచ్చిన విషయం ముఖ్యమంత్రిగారు మనస్సులో పెట్టుకొన వలసిందిగా, రేపు ఈ సబ్ కమిటి ముందు కూడా ఆ విషయాన్ని తెలియజేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— ఇందులో రాజకీయపార్టీల ప్రమేయం లేదు. అయినా అన్ని విషయాలు మనసులో పెట్టుకుంటాము.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం):— ఇందులో రాజకీయాలు లేవు, పార్టీలు లేవు. ఇది ప్రభుత్వ సిబ్బందిచేత ప్రభుత్వానికి అవసరమైన పని చక్కగా ఎలా నిర్వహించడం అనే విషయం. ఇందులో ప్రిస్టేజి, పట్టుదల లేదు. ఎసంబ్లీని ఎనిమిదిన్నర నుంచే నడపడానికి చాలాకాలం నుంచి అలవాటుపడ్డాము. సిబ్బంది కూడా వస్తున్నారు. ప్రజలు కూడా ఎందరో మన దగ్గరికి పనులకు వస్తున్నారు. అందుచేత ఎనిమిదిన్నర నుంచి 2 గంటలవరకు ఖచ్చితంగా పనిచేయించే విధానమును పెట్టడంలో ఉండే కష్టం ఏమిటి ? లంచ్ ఇంటర్వెల్ అనే పేరుతో ఉద్యోగస్తులు వారి అమూల్యమైన ఎంతో కాలాన్ని ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్న సంగతి అందరికి తెలుసు. కాబట్టి దీనిని అమలు చేయడంలో కష్టాలు ఏమిటో తెలపాలి, కష్టాలు అంటూ ఏమీ లేనప్పుడు తప్పనిసరిగా ఎందుకు అమలు చేయకూడదో తెలపాలి ?

8-40 a.m. డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— కష్టాలు ఏమి ఉన్నా వాటిని పరిశీలన చేసి, వాటిని నివారణ చేయడానికి కూడ తగిన సదుపాయాలు కల్పించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. కాబట్టి అవన్నీ దృష్టిలో ఉంటాయి.

శ్రీ ఎ. పరంధాములు (మార్యాపేట):— గౌరవసభ్యులు మహిళలు చాలా తక్కువమంది ఉన్నారు ఉద్యోగానికి వెళ్ళేప్పుడు సమయం అనుకూలం కావాలి అన్నారు. ఉద్యోగం అన్నప్పుడు ఉద్యోగరీత్యా అన్ని వేళలు వర్తించాలి. ముఖ్యమంత్రిగారు ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సౌకర్యం కలగడానికి, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఈ వేళలు మార్పు చేయడం జరిగింది.

శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్):— టైము మారిస్తేనే చాలా బాగుంటుంది. హైదరాబాదులో కుటుంబాలు పెట్టి ఏ 11 గంటలకో బస్సు పట్టుకొని వెళితే ఎట్లా కనుక టైము పదున్నరకు మారిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:— He says that the sub-Committee is going into the matter.

Sri Poola Subbaiah: — Then, we have to place our grievances. ఇప్పుడు ఉన్న టైములలో పనులు సక్రమంగా జరుగుతున్నాయి. ఈ టైముల మార్పుకు అనుకూలంగా ప్రజాభిప్రాయం ప్రతిధ్వనించిందని ఎలా అంటున్నారు. టైములు మార్పడంలో ఉన్న ఔచిత్యం ఏమిటి ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి:— సక్రమంగా జరుగుతున్నాయని గౌరవసభ్యులు చెప్పడం సరికాదు. ఈవాడు ఎఫిషియన్సీ లేదనిచెప్పే మాటఉంది. ఆ ఎఫిషియన్సీ పాయింట్ ఆఫ్ వ్యూతో ఇవన్నీ చూస్తున్నాము. అన్ని సాధకబాధకాలు కూడా చూస్తాము.

శ్రీ బి. నిరంజనరావు(మల్లేశ్వరం):— ఈ అనిశ్చిత పరిస్థితి ఎక్కువకాలం ఉండకూడదు. ఏ నిర్ణయం చేసేది ఒక నెల రోజులలో లోపల ప్రకటన చేస్తారా?

డాక్టర్. ఎం. చెన్నారెడ్డి:—అనిశ్చిత పరిస్థితి ఏమి ఉంది ? ఇప్పుడు జరిగేది జరుగుతుంది. దానిని ఎవరూ ఆపలేదు. వారు ఉదయం పదిన్నరకు వచ్చి సుఖంగా కాలం గడుపు తున్నారు. 10 గంటలకు భోజనానికి అవస్థ పడడం లేదు.

## EXPENDITURE INCURRED BY STATE GOVT. ON VIMADALAL COMMISSION

418—

*311 Q.—Sarvasri E. Ayyapu Reddy (Panyam) and Ch. Kasaiah (Kothagudem).— Will the Chief Minister be pleased to State :

(a) the expenditure incurred by theS tate Government on all accounts so far till now (13-4-1978) with regard to the Vimadalal Commission of Inquiry; and

(b) the break-up of this expenditure ?

ముఖ్యమంత్రి (డాక్టర్ ఎం. చెన్నారెడ్డి):—

(ఎ) రూ. 74,081.92

(బి) అడ్వకేటు జనరలు మరియు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది యొక్క రుసుములు .. రూ. 49000.00

న్యాయవాదికి ప్రభుత్వ ఉప కార్యదర్శికి ప్రయాణ భత్యము, దిన భత్యము. రూ. 19,122.76

| | | | |
|---|---|---|---|
| హైదరాబాదులో కమీషను అధికారులకు సిబ్బందికి, ఏర్పాటు చేయబడిన భోజన వసతి, టెలిఫోను, రాకపోకల సౌకర్యాలకు. | .. | రూ. | 6,633.7 |
| కమీషను సరఫరా చేసిన వివరణల జిరాక్సు ప్రతులకు అయిన ఖర్చు. | .. | రూ. | 276.00 |

శ్రీ ఎం. ఓంకార్ :—మాజీ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తరపున అప్పటి ప్రభుత్వం వకీలును పెట్టి వాదించడం మంచిది కాదని ఈ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఉపసంహరించుకున్నది. మంచిదే. అంతకుముందు వెంగళరావుగారి తరపున ప్రభుత్వ ఖర్చుతో కల్పించబడిన వకీలుకు గానీ లేక ఇతరాలకు గానీ పెట్టబడిన ఖర్చును వారినుంచి వసూలు చేసే ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఉన్నదా ? లేకపోతే ఇప్పటికైనా ఆలోచిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—వారు ఆఫీసులో ఉన్నప్పుడు ఈ విషయం జరిగింది. అందుకని అప్పటి ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని చేసినట్లు అనుకోబడుతోంది. ఇప్పుడు వారు ఆఫీసులో లేనప్పుడు చేయడం అవుతుంది కదా అని మేము కన్వెన్షన్ను కన్సల్టు చేసి ఈ విధంగా చేయడం జరిగింది.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి (పరవాడ) :—ఇప్పుడు కూడా గౌరవనీయ ఆర్థికమంత్రిగారు పదవిలో ఉన్నారు. వారికి సంబంధించిన మేరకు ఇప్పటికి ప్రభుత్వ ఖర్చుతో ఎడ్వకేటు సహాయం ఇస్తున్నారా లేదా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— అప్పుడు ఉండే ఎడ్వకేటును ఈ విధంగా అవసరం లేదని తీసివేశాము. ప్రభుత్వ ఆఫీసర్ల పక్షాన ఉన్న ఎడ్వకేటుఉన్నాడు. ఈ విషయం వచ్చినప్పుడు అది కూడా చూసుకుంటాము.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—ఇప్పుడు ఉన్నది నిజమా కాదా? ఆర్థికమంత్రిగారికి సంబంధించిన మేరకు ప్రభుత్వం తరపున ఉన్న ఎడ్వకేటు సహాయం అందుతున్న మాట నిజమా కాదా? ఉంటే నాకు ఆక్షేపణ ఏమీ లేదు. వాస్తవం ఏమిటి అన్నదే నాకు కావలసింది.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఆఫీసులో ఉన్నప్పుడు ఇదివరకు చేసినటువంటిది మాత్రి పార్టీయంగా ఇప్పుడు ఒక ఎడ్వకేటులు ముఖ్యంగా గవర్నమెంటు ఆఫీసర్ను కోసం పెట్టాము. ఆర్థికమంత్రిగారి మీద పెద్ద చార్జెస్ లేవు. అవసరమైనపుడు ఈ విషయంలో కూడా పరిశీలిస్తాము.

## Attack of Goondas on People of Allipuram, Vizag Town

419—

* 1753 Q.—Sri N. S. N. Reddy (Visakhapatnam-2) :—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that 300 goondas attacked the innocent people of Allipuram, Visakhapatnam city at 10-30 p. m. on 4-5-1978 and damaged public taxis and some properties;

(b) whether the police arrested any culprits in this connection;

(c) whether it is a fact that the Circle Inspector (Law & Order) misbehaved and used filthy language agaist the ladies and innocent people on that night, with a view to give protection to the culprits; and

(d) the reasons for not controlling the situation on the next day morning despite the complaints made by the public and the local legislator ?

ముఖ్య మంత్రి (డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి):—(ఎ) రిక్షా వారికి, మోటారు పని వారికి జరిగిన చిన్న కొట్లాట ఫలితంగా, సుమారు 200 మంది రిక్షా వాళ్లు 8-4-78 తేదీ రాత్రి 11.00 గంటలకు అల్లిపురంకు పోయి, అక్కడి నివాస దార్లను కొట్టి, రోడ్డు ప్రక్కన ఉంచిన 8 టాక్సీలను నాశనం చేశారు.

(బి) అవునండి.

(సి) లేదండి.

(డి) గత రాత్రి సంఘటన జరిగిన స్థలాన్ని చూడడానికి వెళ్లిన 7 మంది రిక్షా వాళ్లపై దౌర్జన్యం జరిగిన ఒక ఒకే సంఘటన మినహా మరునాటి రోజు పరిస్థితి ప్రశాంతంగా ఉంది. ఆ నాటి సంఘటన తరువాత గాని, మరునాటి రోజున గాని అవాంఛనీయ సంఘటన లేవీ లేకుండా పరిస్థితి పూర్తిగా అదుపులో ఉంది. ఈ సంఘటనలో పాల్గొన్న ఇరువర్గాల వారిని, క్రిమినలు ప్రొసీజరు కోడు 107వ సెక్షను క్రింద నిర్బంధంలోకి తీసుకొన్నారు. వారిపై విచారణ జరుగుతున్నది.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :— ఎవరిపైన ఎన్ని కేసులు పెట్టబడినవి సెలవిస్తారా ?

డాక్టరు ఎం. చెన్నారెడ్డి :—అయిదుగురిని అరస్టు చేసి A case was registered under Crime No. 183/78 under Sections 147 and 324 I.P.C. and 5 accused were arrested. Another case was registered under crime No. 178/78 under section 147, and 324 IPC All the accused have been charge-sheeted and are under trial.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి:— దీనితో ఎవరినైనా రిమాండుకు పంపించడం జరిగిందా ? 800 మంది గుండాలు విశాఖపట్నంలో రిక్షావాళ్ళ పేరుతో ఎవరైనా డబ్బు ఇస్తే కొడుతూ ఉండడం అమాయక ప్రజలపైన చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఆ మర్నాడు ఉదయం ఏమీ జరగలేదనేది వాస్తవం కాదు. నేను అక్కడే ఉన్నాను. మర్నాడు ఉదయం 11 గంటలకు వచ్చి పోలీసులు కొంత దూరంలో ఉండగానే రాత్రి ఎవరివైతే కొట్టారో వారినే మరల కొట్టడం జరిగింది. అప్పటికి కూడా పోలీసులు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఏ పర్ పంచ్ వి రాత్రి 11 గంటలకు నేను లేపాలో, లేపావనే

కీడుతోటి కోపంతోటి ఎవరైతే దెబ్బలు తిన్నారో వారిని నానా దుర్భాషలాడి, వారి మీదనే క్రిమినల్ చార్జి చేయడానికి ప్రయత్నంచేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మీద చర్య తీసుకుంటారా? దీని మీద అక్కడి ప్రజలకు రక్షణ లేకుండా పోయింది. ఆయన కక్ష సాధింపు చర్యలు చేస్తూ, ఎవరైతే దెబ్బలు తిన్నారో వారి మీదనే ఆయన ప్రత్యేకమైనటువంటి కక్ష చూపిస్తున్నాడు. కాబట్టి ఆయనను ట్రాన్స్‌ఫరు చేయడానికిగాని, లేక ఒక కమిటీని వేయడానికి కానీ ముఖ్యమంత్రి హామీ ఇస్తారా?

8-50 a.m.

డాక్టర్ ఎం.చెన్నారెడ్డి:- గౌరవ సభ్యులు నేను చెప్పినది సరిగ్గా వినిపించుకోలేదో అర్థం చేసుకోలేదో గానీ మర్డరు ఏమీ జరగలేదు అనలేదు. ఒక్క పాయింటర్ ఎసాల్ట్ ఆన్ 7 పర్సన్స్ అని నేను క్లియర్‌గా జవాబు చెప్పాను. వారి పైన కూడా కేసులు పెట్టబడ్డాయని చెప్పాను. చార్జి షీటు అయింది. ట్రయిలులో ఉన్నారు. వీరందరినీ సెక్షను 107 క్రింద నిర్బంధం కూడా చేశారు అనే మాట కూడా చెప్పాను. ముందు ముందు ఎటువంటి అవాంఛనీయమైన అత్యాచారాలు చేసే దానికి వీలులేకుండా ఉండడానికే చేశాము.

## Monopoly of The Arrack Trade by Big Contractors

420—

*168Q.-Sri P. Sriramamurthy (Amudalavalasa):— Will the Minister for Excise be pleased to state;

(a) whether the Government are aware of the fact that trade in arrack is held in monopoly by big contractors as units are created on the basis of taluks;

(b) whether it is a fact that contractors having little means are out manoeuvered by big contractors;

(c) whether it is also a fact that the Government are losing their revenue due to above reasons; and

(d) whether the Government intend to encourage small traders?

ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ పి. గంగారెడ్డి):—

(ఎ) 1977-78 లో, మొత్తం తాలూకాను ఒకే గ్రూపుగా పరిగణిస్తూ ఆ తాలూకాలలో వేలం వేయడం జరిగింది. వేలంలో అధిక ధరలను పొందే ఉద్దేశంతో కలెక్టర్లు ఈ విధంగా చేశారు గుత్తాధిపత్యాలను ప్రోత్సహించే విధానాన్ని ప్రభుత్వం ఎన్నడూ రూపొందించలేదు.

(బి) కాదండి.

(సి) లేదండి.

(డి) అవునండి.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—అరక్ సేల్స్ అనేటటువంటిది తాలూకా వైజుగా కలక్టరు చేశారు. ప్రభుత్వానికి చిన్న కంట్రాక్టర్లను తగ్గించేటటువంటి ఉద్దేశం లేదన్నారు. ఏక్చువల్‌గా ఏమవుతున్నదంటే స్మాల్ కంట్రాక్టర్లు అంతే

రు. 10 వేలు, రు. 15 వేలు పెట్టుకోనేవారు కూడా నెలకు లక్ష రూపాయలు పెట్టవలని వస్తోంది. ఇది తాలూకా వైజుగా చేయడం వల జరుగతోంది. చిన్న వారికి అవకాశం లేకుండా పోతోంది. మాకు చిన్న వారిని ఎంకరేజ్ చేస్తున్నామని చెప్పినా మొనోపలి అయిపోతోంది. స్పెసిఫిక్ గా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలి. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయ తగ్గదం లేదని మంత్రిగారు అంటున్నారు. ఎక్సువల్ గా నష్టంవస్తోంది. ఒక తాలూకాలో 10 మంది వచ్చి కాంపిటీషన్ పడేకంటే ఒక్కొక్కరే పాడుకోవడం వల్ల గవర్నమెంటుకు నష్టం వస్తుంది. చిన్న కంట్రాక్టర్లమ మోనోపలైజు చేసి పెద్ద కంట్రాక్టర్లు పాడుకుంటున్నారు. దీని గురించి మరల ఆలోచించి కలక్టర్లకు ఆదేశాలు ఇస్తారా?

శ్రీ పి. గంగారెడ్డి :—ఒక పోలసీ మటుకు ఉండాలి. ప్రత్యేకంగా ఆదేశాలు కలక్టర్లకు ఇవ్వడం జరిగింది. వేలములో తక్కువ వస్తే తప్ప ఒకే గ్రూపుగా పరిగణించడం జరగదు. దీని విషయం కమిషనర్ గారు కలక్టర్లకు క్లియర్ గా ఆదేశాలు ఇచ్చారు. వారికి టోటల్ గ్రూపులుగా చేసే అధికారాలు తీసివేయబడ్డాయి. కమిషనర్ పర్మిషన్ లేనిదే గ్రూపుగా చేసేదానికి ఈ సంవత్సరం అవకాశం లేదు.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి (నరసపూర్) :—వేలము చేసే దుకాణాలే కాకుండా కొన్ని స్థలాలలో బ్లాకు దుకాణాలు కూడా పెడుతున్నారు. దీనిపైన ఏమి చర్య తీసుకుంటారు బ్లాకు దుకాణాలు ఆపేదానికి వెంటనే ఆదేశాలు ఇస్తారా ?

శ్రీ పి. గంగారెడ్డి :—దానికి దీనికి సంబంధము లేదు. నేను ఇంతకు ముందు క్లుప్తముగా చెప్పాను. బ్లాక్ షాప్ అని వైట్ షాప్ అని ఉండవు. అన్ లైసెన్సుడు షాప్స్ ఉండవచ్చు. అటువంటివి మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు (కోదాడ) :—ఈ నెల 2,3,4 తేదీలలో నల్గొండ జిల్లాలో వేలములు అయినాయి. అక్కడ వారిచ్చిన పోలసీ స్టేట్ మెంటు ప్రకారం ఉన్నటువంటి గ్రూప్పుకి అన్నింటికి వేలములు అయినాయి. కాని ఇండివిడ్యుయల్ దుకాణాలవల్ల ఎక్కువ డబ్బు రాలేదని కంట్రాక్టర్ల ఒత్తిడి వల్ల మరల గ్రూపులు పెట్టాలనే రిక్వెస్టు వస్తే ఈ నెల 14, 15 తేదీలలో వేలము వేస్తామని వాయిదా వేసారు. అట్లాగ గ్రూపులుగా పెట్టకుండా ఉండడానికి కఠినమైన చర్యలు తీసుకుంటారా ?

శ్రీ పి. గంగారెడ్డి :—నేను నిన్న రాత్రి భువనగిరికి వెళ్ళి వచ్చాను. అక్కడ ఉన్న అధికారులతో మాట్లాడాను. ఎక్కడైతే పాటలో ఇండివిడ్యుయల్ పాపుల వల్ల తక్కువ వచ్చి గవర్నమెంటుకు నష్టం వస్తే అక్కడ ఆలోచిస్తాము కాని కావాలని ఒకరికే లాభము చేసేదానికి పెద్ద గ్రూపులు చేయము అని చెప్పుతున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు :— అందులో చాలా దగా ఉంది. పెద్ద కంట్రాక్టర్లు వాడికి లోబడి గ్రూపులు పెట్టాలనే అభిప్రాయం తప్ప వేరు కాదు. పాట అయిన తరువాత నిజంగా నష్టం వస్తే అప్పుడు ఆలోచించమనండి.

శ్రీ పి. గంగారెడ్డి :— కమిషనర్ గారు క్లియర్ గా ఉత్తరువులు ఇచ్చారు. వాటికి గ్రూపుగా చేసే అధికారం లేదని, అటువంటిది ఎక్కడయినా ఉంటే అది మా దృష్టికి వస్తే మేము జాగ్రత్తగా పరిశీలిస్తామని వారు ఆదేశాలు ఇచ్చారు.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :— మంత్రిగారు ఏమో లాభము రాదు, ఇప్పుడు ఉన్నదే బాగా ఉంది అన్నారు. మా అందరి ఎక్స్‌పీరియన్స్ ఏమిటంటే మొనోపలీ అంతంగా పెరిగిపోతోందని. 4, 5 మైళ్ళ పరిధిని ఒక యూనిట్ గా పెట్టుకుంటే గవర్నమెంటుకు లాభాలు ఎక్కువ వస్తాయి. చిన్నచిన్న కాంట్రాక్టర్లు కూడా అందులో పాల్గొనే దానికి అవకాశం ఉంటుంది. మీరు ఆ పోలసీ తీసుకోవడంలో మీకు వచ్చే నష్టం లేదు. కొన్ని తాలూకాలను ఎగ్జామ్‌పుల్ గా కనీసం తీసుకునే ప్రయత్నం చేస్తారా ? మీరు ఏమీ చేయకుండా నష్టం వస్తుందని చెప్పడం భావ్యం కాదు. ఇప్పుడయినా కనీసం ఆలోచిస్తారా ? స్ట్రెయిట్ రెవెన్యూ మొనోపలిస్టులకు పోతోంది. కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వస్తోందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. గంగారెడ్డి :— మెయిన్ క్వశ్చన్ అన్సర్ చేసేటప్పుడు చెప్పాను. కమిషనర్ గారు ఇట్లా చేయాలని ప్రత్యేకంగా కలక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. దాని తరువాత ఏమయినా సందేహం ఉంటే ఆ సందర్భాలు మాకు తెలియ చేయాలి.

శ్రీ జి. వెంకటనారాయణరెడ్డి (మదనపల్లి) :— ఈ అరాక్ షాపులు, వీటిలో ఉండే కరప్షన్ చాలా రెంపెంటుగా ఉంది, మదనపల్లె ప్రాంతములో నోటిఫైడు షాపులు 13.14 ఉంటే అక్కడ 36 వరకు రన్ చేస్తున్నారు. నోటిఫైడు షాప్సు నుంచి మాత్రమే యుటిలైజు చేసే దానికి కమిషనర్ గారికి స్ట్రిక్టు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను, ఊరూరా ప్రతిఇల్లు సారామయం అయిపోయింది. స్కూళ్ల దగ్గర, ఆఖరుకు దేవాలయాల దగ్గరకూడా సారా షాపులు వెలుస్తున్నాయి. ఇటువంటి ప్రదేశాలలో షాపులు పెట్టకుండా ఉండేలా ఎక్సయిజ్ కమీషనర్ గారికి ఉత్తరువులు జారీ చేస్తారా?

శ్రీ యస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి): ఇండివిడ్యుయల్ షాపులకు అతను డిక్లేర్ చేసిన తర్వాత అటువంటి అతను ఆపి గ్రూప్సుగా చేయడం చాలా అధర్మం. అటువంటి పద్ధతిని వెంటనే ఆపేస్తారా ?

శ్రీ పి. గంగారెడ్డి:- గెజిట్ లో నోటిఫై చేశారు. మొదట ఇండివిడ్యుయల్ - అతను జరపాలి. కలక్టర్లకు గ్రూపులుగా చేసే అధికారాలు లేవు. కమిషనరు గారికి పంపించాలి ఏమయినా తప్పులు జరిగితే అటువంటివి చెపితే సవరిస్తాము.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి:—ఇప్పుడు స్పష్టంగా ప్రశ్న వేశాను. ఇండివిడ్యుయల్ టావర్స్‌కి అతను చేసేటటువంటి షాపున్ను ఆపి వాటిని తీసుకుపోయి గ్రూపులుగా చేయాలనే ప్రయత్నము చేస్తున్నారు. ఎంత డబ్బు వస్తుంది అనేది సమస్య కాదు. దీని వల్ల పెద్ద కంట్రాక్టర్లకు బూస్టు ఇవ్వడం తప్ప మరొకటి కాదు. ఆ పద్ధతిని వెంటనే మానిపిస్తారా? దానికి మంత్రిగారు సమాధానం ఇవ్వకుండా దానికి డబ్బురాకపోతే కలక్టరు మాకు రిపోర్టు ఇస్తాడు అంటున్నారు. అసలు ఆ షను జరగనిదే మాకు డబ్బురానిది వచ్చేది ఎట్లా తెలుస్తుంది?

శ్రీ పి.గంగారెడ్డి:—మిస్ లీడ్ చేయాలని నా ఉద్దేశ్యం కాదు. గౌరవనీయులైన డిప్యూటి లీడర్ అపోజిషన్‌గారికి మా శాఖ మీద యింత యింటరెస్ట్ ఉన్నది అంటే నేను సంతోషపడుతున్నాను. ఎక్కడైనా మొనాపలి ఉండి, కొన్ని గ్రామాలలో గ్రామ పరిస్థితులను బట్టి లోకల్ పరిస్థితుల బట్టి డబ్బు యివ్వక, ఒక్కొక్క గ్రామంలో 20,30 వేల రూపాయలు చందా యిచ్చి అమ్మనివ్వమని, యిటువంటి పరిస్థితి వచ్చి స్పెషల్ సర్కమస్టెన్సెస్ ఉంటె కమీషనర్ చూచి చేస్తాడు, లేకుంటే చేయడు అని చెప్పాను. దానిలో మిస్ లీడ్ చేసేది ఏమీ లేదు. 9-00 a. m.

మిస్టర్ స్పీకర్:—సింగిల్ షాప్ ఉంటే వాటిని వేలం వేస్తే మొనాపలి లేకుండా పోతుంది. చేయనటువంటి దానిని క్లబ్ చేయడం కోసం ఎందుకు ఆలోచించాలి అని అడుగుతున్నాను.

శ్రీ పి.గంగారెడ్డి:—ఫిగర్ చూస్తూ ఉంటే పెరిగేది తగ్గుకుంటూపోతున్నది. లోకల్ పరిస్థితులలో పెత్తందారులు, మొనాపలిస్ట్సు బిడ్ రాకుండా బాధ పెడుతూఉంటే అటువంటి దానికి కమిషనర్ చూస్తారు. మా దగ్గర హయ్యెస్ట్ ఆఫీసర్ కమీషనర్.

శ్రీ ఎ.వాసుదేవరావు:—గత సంవత్సరం బిడ్ మేరకు డబ్బు వస్తే డబ్బు వచ్చినట్లుగా భావిస్తారా?

శ్రీ పి.గంగారెడ్డి:—డబ్బు సమస్య కాదు. ఆ పరిస్థితుల బట్టి చూసి చేస్తారు.

శ్రీ పూల సుబ్బయ్య:—మీకు ఎక్కువ లాభం రావాలి. ఎక్కువ లాభం రావాలంటే గ్రూప్ సిస్టమ్ వల్లనే వస్తుందని చెప్పారు. ఎక్కువ లాభం రావాలంటే విడి విడిగా వేలం పెట్టడం ద్వారా వస్తుంది గదా అంటే డబ్బు నిమిత్తం కాదు అన్నారు. ఇది పరస్పర విరుద్ధంగా వున్నది. గ్రూప్‌గా పెట్టడం అనేది మొనాపలీస్‌కు లాభం చేకూర్చడమే. ప్రభుత్వం ఆ మొనాపలి యారక్ డీలర్స్‌కు లొంగి ఈ విధంగా గ్రూప్ తత్వాన్ని తీసుకువస్తున్నది. కనుక ఆ ఆర్డర్‌ను మార్చుకుంటారా?

శ్రీ పి. గంగారెడ్డి:—ఏ మాదిరిగా సమాధానం చెప్పాలని వారు డైరక్టు చేస్తే ఆ మాదిరిగానే వారికి తృప్తి అయ్యేటట్లు చెప్పగలుగుతాను. ఎక్కడైతే మొనాపలి ఉన్న షాప్స్ ఉన్నాయో, ఎక్కడ గవర్నమెంట్‌ను నష్టపెట్టాలని కొందరు,

యిండివిడ్యువల్ పైన ప్రెషర్ చేసి పడగొట్టాలని చూస్తారో అటువంటి కేసు లలో స్పెరింగ్‌గా కలెక్టరు చేయటం కమిషనర్‌కు పంపాలనే దానిలో ఏమి లోపం వున్నదో నాకు అర్థం కాలేదు.

శ్రీ శ్రీనివాసరావు (నాగరకర్నూలు) :---గ్రూప్ సిస్టమ్ లేకుండా చేసి షాప్ వైజ్ ఎందుకు యివ్వరు ? మొనాపలి సిస్టమ్ లేకుండా యిండివిడ్యువల్ షాప్స్‌కు యిస్తే బాగా ఉండదా ?

శ్రీ పి. గంగారెడ్డి:- నల్లగొండ ప్రాపర్‌లో 5,10 షాప్స్ ఉంటాయి. 5,10 షాప్స్ ఒకే ఊరిలో ఒక కాంట్రాక్టర్‌కు యివ్వాలనా వారి ఉద్దేశ్యం ? చిన్న వాడికి అవకాశం చిక్కకుండా పెద్దవాడికి లాభం చేసేటందుకు గ్రూప్ చేస్తే అది తప్పు. అది కావద్దు. కాని ప్రతి గ్రామంలో యిండివిడ్యువల్ అంటే సాధ్య పడదు. గ్రూప్ సిస్టమ్ యిస్తాము.

Sri S. Jaipal Reddy:— This question relates to a vital excise policy of the Government.

Mr Speaker . —Why don't you speak on the Exeise Demands?

శ్రీ ఎస్ జైపాల్ రెడ్డి:- ఎక్సయిజ్ డిమాండ్ వచ్చే వరకు ఆక్షన్స్ అయి పోతాయి. ప్ర ప్స అయిపోతాయి. అందుకని అడుగుతున్నాము. వాసు దేవరావుగారు స్పష్టంగా అడిగారు. లాస్ట్ యియర్ బిడ్ వరకు వస్తే వచ్చి నట్లేనా ? దానికి సమాధానం యివ్వకుండా లోకల్ ప్రెషర్ వల్ల లోకల్ విలేజ్ మొనాపలి వల్ల బిడ్ రాకపోయినట్లయితే, we will create groups. This we are not understanding. ఇది కాంట్రడిక్టరి ఆర్గ్యుమెంట్. మాకు అర్థం కాలేదు.

శ్రీ పి. గంగారెడ్డి:– నేను చెప్పాను. అక్కడున్న అవసరాల బట్టి చేస్తాము. స్పెసిఫిక్ యిన్‌స్టెన్స్ అడిగితే చెపుతాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—అవసరం అంటే ఎవరి అవసరం?

We seek a clarification. Rather, we want an assurance from the Government that individual shops that are already declared will be retained as individual shops and will not be treated as in group shops. We have introduced the Excise Act to regulate it but not to behave as Shylock.

Sri P. Ganga Reddy :—Individual shops are separate and groups are separate....

(Interruptions)

Sri M. Venkayya Naidu:—What is meant by monopoly? From the beginning, he was saying that he is against monopoly and again he wants to club them.

శ్రీ పి. గంగారెడ్డి:—వారు యింత కోసంగా ఎందుకు అడుగుతున్నారో తెలియదు. ఎక్సైజ్ మినిస్టర్ యత్నం చూసి. మొనాపలి చేసి అక్కడ ఉన్న పరిస్థితిలో నష్టపెట్టాలని అనుకుంటే అటువంటి చోటనే మేము చేస్తాము.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—ఎక్కడైతే మొనాపలి ఉంటుంది అనుకుంటారో అక్కడ యిండివిడ్యుయల్ షాప్స్ తీసి కట్టి చేసి ఆక్షన్ చేస్తామంటున్నారు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి: హైదరాబాద్ సిటీలో గ్రూప్ డిక్లేర్ చేసినట్లయితే 20 పర్సెంట్ ఎక్కువ వస్తుంది. డబ్బు రావడమే ప్రధానం కాదు మోనాపలీస్‌ను ఎంకరేజ్ చేయకుండా ఇండివిడ్యుయల్ షాప్స్ వేసి నడిపించాల్సిన అవసరం వున్నది. మేము స్పష్టంగా చెపుతున్నాము. లాస్ట్ యియర్ బిడ్ వరకు వచ్చినట్లయితే అక్కడ మాత్రము యిండివిడ్యుయల్ షాప్స్ ఉంచాలి. Let the individual shops also be encouraged and let them also be profitted to some extent. Let not monopoly exist.

శ్రీ పి. గంగారెడ్డి:—It is not the correct thing, Sir. అటువంటిది ఏదో చేయాలని, హైదరాబాద్‌లో ఎవరినో నష్టపెట్టాలని కాదు. అక్కడున్న కేసుల బట్టి ప్రత్యేకంగా ఆలోచన చేస్తాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—హైదరాబాద్ సిటీలో గ్రూప్ సిస్టమ్ పెట్టినట్లయితే 20, 25 పర్సెంట్ ఎక్కువ వచ్చే దానికి అవకాశం వున్నది. అక్కడ పెడతారా? పెట్టరు గదా? Please see that the monopoly trends are checked. What is the policy or philosophy involved in this project? That is the specific question and the Minister has been consistently evading the answer.

**Sri P. Ganga Reddy.**—The Commissioner has given clear instructions that no group should be formed without prior approval.

శ్రీ ఎమ్. ఆదెయ్య (పాయకరావుపేట):—ఇంతవరకు సభ్యులు ఎవరూ కూడ ఏజెన్సీ విషయాలు ప్రస్తావించ లేదు. గిరిజనులు ఉన్న ఏరియాలలో పెద్ద పెద్ద కాంట్రాక్టర్స్‌ను ప్రోత్సహిస్తూ ఎవరికైతే న్యాయం జరగదు అనుకుంటున్నామో ఆ గిరిజనులు ఉన్న ఏరియాలో విలేజ్ సొసైటీలు గాని, యాలిక్ సొసైటీలు గాని వారికి యివ్వకుండా పెద్ద పెద్ద కంట్రాక్టర్స్‌ను విశాఖపట్టణం జిల్లాలో పెట్టారు. మంత్రిగారు దానిమీద ఏ విధమైన చర్య తీసుకొన్నారో చెప్పాలి. ఇవ్వాళ 8వ తారీఖు. నాలుగవ తారీఖు ఆక్షన్ జరగవలసి వున్నది. చాల అన్యాయం. గిరిజనులను ఉద్ధరించాలి. అభివృద్ధి చేయాలి అనుకుంటూ కూడా అక్కడున్నటువంటి పెద్ద పెద్ద కాంట్రాక్టర్స్‌ను ప్రోత్సహించి యిచ్చినట్లయితే చాల ద్రోహం. దీనికి వెంటనే మంత్రిగారు చర్య తీసుకుంటారా?

శ్రీ పి. గంగారెడ్డి:—గిరిజన ప్రాంతాలకు ఏ గ్రూప్ చేయబడలేదు. నిరుటి సంవత్సరం ఉన్నదే ఈ సంవత్సరం అట్లనే ఉంచాము.

Payment of tree tax by the contractors direct to Pattadars

421—

*2048 Q. –Sri M. Jayaramuloo (Wanaparthi):-Will the Minister for Excise be pleased to state:

(a) whether there is any proposal before the Government to make toddy contractors directly pay the tree tax (hakke malikana) to pattadars for date and palm trees in patta lands; and

(b) whether the Goverment are aware that the ryots are experiencing severe hardships to get from Tahasil Offices the amount that are being deposited in taluk Treasury by toddy contractors under tee tax ?

శ్రీ పి. గంగారెడ్డి :—

(ఎ) ఉన్నదండి.

(బి) తెలుసునండి.

9-10 a.m. శ్రీ ఎం ఓంకార్ — గత అనేక సంవత్సరాలుగా. యీ హక్కేమాలిఖానా ఆ చెట్ల యొక్క నిజమైన యజమానులకు ముట్టని విషయం వాస్తవమేనా? ప్రత్యేకంగా, వరంగల్లు జిల్లాలో వారికి ముట్టని విషయం, అక్కడ వారు ఆందోళన చేస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసా? రెండవది— కోర్టు కూడా నేరుగా హక్కేమాలిఖానా యజమానులకే ముట్టజెప్పాలని ఆర్డరు యిచ్చిన మాట వాస్తవమేనా ?

శ్రీ పి. గంగారెడ్డి:— అవును, రూలు 4 క్రింద హక్కేమాలిఖానా గవర్నమెంటు ట్రెజరీలో కట్టాలని, తహసిల్దారు 45 రోజుల్లో నేరుగా యివ్వాలని వున్నది. కొన్ని సాధక బాధకాలవలన, కొన్నిచోట్ల, చాలా కాలం నుంచి పే చెయ్యలేదు. వరంగల్లు విషయంలో –నాకు సరిగా ఫిగర్ తెలియదుగాని, దాదాపు 21 లక్షలు హక్కేమాలిఖానా యిచ్చేది వున్నది

శ్రీ డి. కె. సత్యారెడ్డి (గద్వాల్):— ఈ విషయంలో తెలంగాణాలో ఒక రూలు, ఆంధ్రలో ఒక రూలు వున్నది. ఆంధ్రలో డైరెక్టుగా రైతుకే చెల్లించాలని వున్నది. తెలంగాణాలో తహసిల్దారును పెట్టారు, ఆ వచ్చే రెండు రూపాయలలో అర్థ రూపాయి పేష్కార్ కి, అర్ధరూపాయి గిర్దావర్ కి యిలా అందరికీ పోను చివరికి రైతుకు మిగిలేది అర్ధరూపాయి. ఇట్లా గాకుండా, ఆంధ్రలో ఏ పద్ధతి వున్నదో దానినే తెలంగాణాలో కూడా ఎందుకని అమలు జరపకూడదు ?

శ్రీ పి. గంగారెడ్డి:— ఆంధ్రలో తెలంగాణాలో ఒకటే పద్ధతి అమల్లో వున్నది. ఆంధ్రలో కొందరు డైరెక్టుగా పే చేసే ఆ రశీదు తెస్తే డిపార్టుమెంటు ఒప్పుకోలేదు. కాబట్టి హైకోర్టు ఆదేశం యిచ్చింది-వారు యిచ్చిన రశీదు ఒప్పుకోవాలని, మేము డిసైడ్ చేశాము, డైరెక్టుగా పే చేయమని. అందువలన వారు అనుమానపడవలసిన అవసరం లేదు.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట) :— అసలు హక్కేమాలికానా రైతుకు ముట్టడం లేదు. పటేల్ పట్వారీలు సంతకాలు చేస్తారు, పేదా తీసి పెట్టారు ఆఫీసులో, రెవిన్యూ బకాయి వుందని. తహసిల్దారే స్వయంగా సంతకం పెట్టి, తన ఖాతా జమచేసుకుంటున్నారు. పరకాల్ తాలూకాలో పరిస్థితి యిదే విధంగా వుంది దయచేసి డైరెక్టు పేమెంట్‌కు గాను పాలసీ నిర్ణయం చేస్తారా?

శ్రీ పి. గంగారెడ్డి :— డైరెక్టు పేమెంట్ చెయ్యాలనే నిర్ణయం చేశామని చెప్పాను.

శ్రీ డి. వి. సత్యారెడ్డి:— అది ఎప్పటినుంచి అమలు చేస్తున్నారు ?

శ్రీ పి. గంగారెడ్డి:— కొత్త సంవత్సరం, అక్టోబర్ ఫస్టు నుంచి చేస్తారు.

శ్రీ ఎం. జయరాములు :— హక్కేమాలికానా అంటే ఏమిటి? దాని నిర్వచనం చెబుతారా మంత్రిగారు?

శ్రీ పి. గంగారెడ్డి :— హక్ అంటే రైట్, మాలికానా అంటే ఓనర్. ఓనరుకు వున్న రైటు, చెట్టు ఏ భూమిలో అయితే వుంటుందో ఆ ఓనర్‌కు ఆ చెట్టుపై డబ్బు తీసుకునే హక్కు వుంటుంది. దానిని హక్కేమాలికానా అంటారు.

శ్రీ ఎం. ఓంకార్ :— ఒక్క వరంగల్లు జిల్లాలోని 21 లక్షల రూపాయలు బకాయీ వున్నట్లు మంత్రిగారు చెప్పారు. ఇంకా వారి దృష్టికి రానివి ఎన్ని లక్షలు వున్నాయో. ఈ బకాయిలు ఎప్పటిలోగా వారికి ముట్టజెప్పే ఏర్పాటు చేస్తారు ? రెండవది—కోర్టు ఆర్డరు ప్రకారం నేరుగా యీ యజమానికే డబ్బు ముట్టేందుకుగాను మీరు ఏమి చర్యలు తీసుకోబోతున్నారు ?

శ్రీ పి. గంగారెడ్డి :— డైరెక్టుగా ముట్టేట్లు చేయాలనే నిర్ణయం గవర్నమెంటు తీసుకున్నదని చెప్పాను వారికి మూడు నెలలలోగా యీ డబ్బు యిచ్చెయ్యాలని ఆదేశం యిచ్చాము.

శ్రీ సంతోష్‌రెడ్డి (ఆర్మూరు) :— నిజామాబాద్ ఆర్మూరు తాలూకాలో యీ తాటి చెట్లు, ఈత చెట్లకు సంబంధించి ఎన్ని సంవత్సరాల నుంచి హక్కేమాలిఖానా యివ్వలేదు? ఈ జాప్యానికి కారణాలేమిటి ?

శ్రీ పి. గంగారెడ్డి :— ఆర్మూర్ తాలూకాలో 8 సంవత్సరాల నుంచి హక్కేమాలిఖానా యివ్వలేదు. నేను స్వయంగా చూసి, కలెక్టరుకు చెప్పాను— మూడు మాసాలలో యివ్వమని.

శ్రీ ఎం. జగన్నాథం (వర్ధన్నపేట) :— ప్రభుత్వ భూములలో కూడా తాటిచెట్లు యీతచెట్లు వేలాది వున్నాయి. ఈ చెట్లకు కూడా హక్కేమాలిఖానా కడతారు ; కాంట్రాక్టర్లు గాని, టాపర్స్‌గాని, గవర్నమెంటు భూములలోని యీ చెట్లకు సంబంధించిన హక్కేమాలిఖానా ట్రెజరీలో రిజర్వ్ అయివుండాలి గదా. ఆ డబ్బు అంతా ఏమైనట్లు? మంత్రిగారు దానిని విచారించి జవాబు చెబుతారా?

శ్రీ పి. గంగారెడ్డి :—నేను స్పెసిఫిక్‌గా దాని విషయము తెలుసుకుంటాము.

శ్రీ ఎ. నిహాచ్. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, వీరు గాక, యిప్పుడు వేల మంది రక్షిత కౌలుదార్లు వున్నారు. దీనితోపాటుగా 38-ఇ క్రింద సెట్టున్న రక్షిత కౌలుదార్లున్నారు. వారికి యీ సంకేత మాలిఖానా వర్తిస్తుందా ? పట్టాదారుకే వర్తిస్తుందా ? చట్ట ప్రకారం వారికి కూడా హక్కున్నది కాబట్టి వారికి కూడా (రక్షిత కౌలుదార్లకు) యివ్వడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

శ్రీ పి. గంగారెడ్డి :— సింగిల్‌గా ఎవరికి అర్హత వుంటే వారికి ముట్ట చెబుతాము.

## Proposal to Equip the Police Stations Located Between Srikakulam & Nellore Dists. with High Frequency Wireless Sets.

422—

*1807 Q.—Sri Poola Subbaiah:— Will the Minister for Home be pleased to state:

(a) whether the Government propose to equip with high frequency wireless sets in most of the Police Stations located on the coast line between Srikakulam and Nellore districts to enable the vigilant Police men to catch any cyclone and storm warnings put out by the Meteorology Department and relay them to the higher authorities,

(b) if so, when; and

(c) if not, the reasons therefor?

Sri M. M. Hashim·-(a) and (b) Yes, Sir. High Frequency Wireless Radio Stations have already been installed in Police Stations of the Coastal Districts of Andhra Pradesh.

(c) Does not arise.

## Expenditure on Security Measure of the then Chief Minister During Assembly General Elections

423—

*99 Q.- Sri M. Jagannadham ·— Will the Minister for Home pleased to state:

(a) the amount of expenditure incurred towards the security measures of the then Cheif Minister Sri Vengal Rao when he undertook tours in connection with the last Assembly General elections;

(b) the number of police force and the officers posted on special duty in the name of law and order in Vardhannapeta constituency during elections and the number of persons arrested?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— (ఎ) రూ 2,362-65 పైసలు.

| | | |
|---|---|---|
| (బి) పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ | - | ఒకరు |
| సర్కిలు ఇనస్పెక్టరు .. | - | ఒకరు |
| సబ్-ఇనస్పెక్టర్లు ... | - | నలుగురు |

| | | | |
|---|---|---|---|
| హెడ్ కానిస్టేబుళ్లు | .... | - | ముగ్గురు |
| పోలీసు కానిస్టేబుళ్లు | .... | - | సివిలు పోలీసులు 22 మంది సాయుధ రిజర్వు పోలీసులు 15 మంది. |

వర్ధన్నపేటలో ముఖ్యమంత్రిగారి రక్షకగళంపై రాళ్లు రువ్వినందుకు బందోబస్తు డ్యూటీపై ఉన్న పోలీసులపై దాడి జరిపినందుకుగాను 30 మందిని అరెస్టు చేశారు. భారత శిక్షాస్మృతిలోని 147, 353, 336 మరియు 427 సెక్షన్ల క్రింద నేరం నెంబరు 19/78 లో కేసు రిజిస్టరు చేశారు. ఈ కేసు విచారణ పెండింగులో ఉన్నది.

మిస్టర్ స్పీకర్ :—ఇది కోర్టుముందు విచారణలోవుంది. సబ్‌జుడిస్ అవుతుందేమో, దానిని గమనించి సభ్యులు ప్రశ్నలు వేయడం మంచిది.

శ్రీ ఎం. జగన్నాథం :—ఎన్నికల తరువాత, రెండుమూడు గ్రామాల నుంచి 30 మంది కూలీలను కేసుల్లో త్రిప్పుతున్నారు. మేము యివి దండుగమారి కేసులని అనుకుంటున్నాం. మా కార్యకర్తలు తప్పుచెయ్యలేదు. ప్రభుత్వం వారికి వీరిపై కేసులను వుపసంహరించుకోవాలనే ఆలోచన వుందా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఇది మేము విచారణచేసి, తప్పకుండా దానిని చూస్తాం.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు :—సామాన్యంగా చీఫ్ మినిస్టర్సు పాప్యులర్ మెను అని ఎస్యూమ్ చేయాలి. అటువంటి సందర్భంలో, ఎలక్షన్స్ కాలంలో, ఛీఫ్ మినిస్టర్సు పబ్లిక్‌లోకి వెళ్లేటప్పుడే యీ పాప్యులారిటీ టెస్ట్ అంతా కనబడాలి. అందుచేత. యీ సెక్యూరిటీ, ప్రొటెక్షన్ అవసరం వారికెందుకు వచ్చింది ? దీని గురించి స్టేట్‌కు ఎందుకు ఖర్చుకావాలి ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, జనరల్ ప్రిన్సిపుల్ ఏమిటంటే— ఛీఫ్ మినిస్టర్సు ఎక్కడకు పోయినా—ఆయన పాప్యులారిటీ టెస్ట్ రాళ్లువేయడము, బ్లాక్ ఫ్లాగ్ డిమాన్‌స్ట్రేషన్ కాదు; ఛీఫ్ మినిస్టరు ఏ ఎలక్షనుకు వెళ్ళినప్పటికి— ఆయన ఆఫీసు తెడాన్ చేసేవరకూ ఆయన ప్రొటెక్షన్ ఇంటెలిజెన్స్ డిపార్టుమెంటు యొక్క బాధ్యతగా వుంటుంది. దానికి మించి మరేమీ కాదు.

శ్రీ పి. జంగారెడ్డి (శ్యాంపేట) :—పార్లమెంటు ఎన్నికల సందర్భంలో వున్న కేసులను విరమింపజేశారు. అదేవిధంగా విధానసభ ఎన్నికల సందర్భంలో వచ్చిన కేసులు విరమింపకపోవడం బాధాకరంగా వుంటుంది. దయచేసి యీ కేసులను విరమించమని జనరల్ జి. ఒ. యిస్యూ చేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—జగన్నాథంగారు అడిగినదానికి విచారణ చేస్తానని చెప్పాను. ఈ విషయం కూడా విచారణ చేస్తాను.

## Tax on Agricultural Income

424—

*679 Q.-Sri Bhattam Srirama Murthy:—Will the Minister for Revenue be pleased to state:

(a) whether the Central Government consulted the State Government on the question of taxing agricultural income;

(b) if so, the details of the same; and

(c) the final position in that regard?

రెవెన్యూ శాఖమంత్రి (శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి):—(ఎ) సంప్రదించిందండీ.

(బి) వ్యవసాయ సంపదపైన ఆదాయంపైనపన్ను విధించే విషయానికి సంబంధించిన కమిటీయొక్క ముఖ్యమైన నిర్ణయాలు సిఫారసులు సంగ్రహంగా 1974 సంవత్సరంలో సభా సమక్షమందు ఉంచబడ్డాయి. ప్రస్తుత భూమి శిస్తుకు బదులుగా వ్యవసాయకమతాల పన్నును విధించాలని ముఖ్యంగా సిఫారసు చేయబడింది.

(సి) ఈ విషయం ఇంకనూ ప్రభుత్వం పరిశీలనలో ఉన్నది.

9.20 a.m. శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇప్పటివరకు ప్రభుత్వ అభిప్రాయం పంపించారా లేదా ? ఎప్పటి లోగా పంపిస్తారు ?

శ్రీ ఎస్. జనార్ధన రెడ్డి :—కె.ఎన్.రాజ్ కమిటీ సిఫార్సును రివెన్యూ బోర్డుకు పంపడం జరిగింది. దీనిని ఇంప్లిమెంట్ చేయడం కష్టమని ఇప్పుడున్న అధికారులను పెంచాలని రికార్డులను మార్చాలని ఇది ఎకడమిక్‌గా ఉంది కాని ఇంప్లిమెంట్ చేయడం కష్టమని రివెన్యూ బోర్డు వారు అభిప్రాయపడ్డారు. 1974, 1975 తరువాత మనం భూ సంస్కరణలను తీసుకరావడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చిన్న కమతాలకు శిస్తు తీసివేయడం జరిగింది. వీటి దృష్ట్యా రాజ్ కమిటీ రికమెండేషన్లు పరిశీలించవలసి ఉంది. పరిశీలిస్తాం. ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ప్రశ్న వేసిన తరువాత వేసిన వారికి సప్లిమెంటరీకి అవకాశం అవ్వడం న్యాయం అవునా కాదా ? మీరు వేసుకున్న నిబంధనలు మీరే మార్చుకుంటూ పోతే ఎట్లా ?

శ్రీ పి. వెంకటారావు (నూజివీడు) :—బస్తీలలో సంపాదించుకొని గ్రామాలలో టాక్స్ తప్పించుకోడానికి వ్యవసాయం చేస్తున్నవారున్నారు. గ్రామాలలో వ్యవసాయంపైనే ఆధారపడిన వారున్నారు. బస్తీలలో వ్యాపారం చేసుకుంటూ గ్రామాలలో వ్యవసాయం చేసే వారిపై టాక్స్ వేయడానికి మాకేమీ అభ్యంతరం లేదు. పూర్తిగా గ్రామాలలో వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్న వారిపై టాక్స్ వేస్తే అగ్రికల్చరల్ కమ్యూనిటీ దెబ్బతింటుంది దీనిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటారా ?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి :—వారు చెప్పే దానికి రాజ్ కమిటీ సిఫార్సులకు సంబంధం లేదు. లాండ్ రివెన్యూ బదులుగా లాండ్ టాక్స్ వేయడం గురించి వారు రికమెండ్ చేసారు. అంటే భూమి నుండి వచ్చే ఆదాయంపై టాక్స్ వేయడం అన్న మాట.

మిస్టర్ స్పీకర్ :—ఇటువంటి విషయాలపై సప్లిమెంటరీ కాకుండా వేరే చర్చ పెట్టుకుంటే బాగుంటుంది.

శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి :—గౌరవ నీయులైన స్పీకర్ గారి సలహా ప్రకారం ఒక నిర్ణయానికి వచ్చే ముందు సభ ముందు చర్చకు అవకాశం కలిగించి తరువాత ఒక నిర్ణయానికి వచ్చే పద్ధతి అనుసరిస్తారా ?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:—కె.ఎన్. రాజ్ కమిటీ సిఫార్సులను సభ ముందు పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు. చర్చ విషయమై సభా నాయకులు, తమరు ఆలోచించవలసి ఉంటుంది.

శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి :—కె.ఎన్. రాజ్ కమిటీ సిఫార్సులు సభ ముందు ఉంచండి. తరువాత చర్చించే అవకాశం ఇవ్వండి. ఈ సభలో చర్చ జరుగక పూర్వం ఈ రికమెండేషన్లపై ఇదమిద్ధమైన ఒక అభిప్రాయానికి వచ్చి కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయకుండా ఉంటారని మేము అనుకోవచ్చునా? ఇక్కడ చర్చ జరిగిన తరువాతనే ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చి కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయడం జరుగుతుందని హామీ ఇవ్వగలుగుతారా ? It shall be first discussed before the House.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :—దీనిని గురించి ఆలోచిస్తున్నాము. చర్చిస్తాము తరువాత నిర్ణయం తీసుకుంటాము.

Sri S. Jaipal Reddy : — The recommendations of Dr. K.N. Raj Committee have since become out-dated. When he examined the agricultural sector, the market of agricultural produce was very buoyant. Secondly, the Land Reforms have since been introduced and implemented. Therefore would the Government consider rejecting the recommendations of K.N. Raj Committee? Thirdly, as the Minister himself admitted and as the Revenue Board have pointed out they are very difficult to implement in the agricultural sector, because, each farmer will have to maintain an account and the income varies from year to year depending upon market conditions. The farmers will be placed at the fancies and mercies of income-tax inspectors. Therefore, will the Government consider writing to the Government of India rejecting the recommendations of K.N. Raj Committee.

Sri N. Janardhana Reddy : — I am sorry. I don's know why Mr. Jaipal Reddy has brought income-tax here. It is only replacing the land revenue by land tax. It is being done by Revenue Department.

Sri S. Jaipal Reddy : —Land tax is dependent upon income.

Sri N. Janardhan Reddy : — It has to be assessed by Revenue officials.

Sri S. Jaipal Reddy : — Your Revenue department people are in no way better than the income tax people.

Sri N. Janardhan Reddy : —Very good compliment. రెవిన్యూ బోర్డు వారు చెప్పిన మాట నేను చెప్పితాను. ఇది ఒక ఎకడమిక్ ఎక్సర్సైజ్ అని వారు అన్నారు. తిరిగి చర్చించడానికి నాకు ఆక్షేపణ లేదు. కాని ఆ రికమెండేషన్స్ విషయమై ఏ నిర్ణయం తీసుకోలేదు. I am prepared to place.

Sri S. Jaipal Reddy : —We don't want uncertainty in the sector, because, the Democles sword of agricultural tax should not be made to hang over on the necks of farmers. This particular thing was referred to the State Government in 1974 and it is high time the State Government came to the conclusion and let the Government of India know about it.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఈ రికమెండేషన్సు ఇంప్లిమెంట్ చేయాలనే నిర్ణయానికి ప్రభుత్వం రాలేదు. అటువంటప్పుడు ఈ తర్జన భర్జన ఎందుకు ?

Sri Poola Subbaiah :–I welcome the recommendations of the Raj Committee. రాజ్ కమిటీ సిఫార్సులకు ఇంప్లిమెంట్ చేస్తే ప్రభుత్వానికి ఆదాయం పెరగుతుంది. గిట్టుబాటు కాని వ్యవసాయ కమతాలు పన్ను నుంచి మినహాయించబడతాయి. ఇటువంటి రికమెండేషన్లు అమలుచేయకపోవడంలో అర్థం లేదు. అతి త్వరలో ప్రభుత్వం ఫైనలైజ్ చేసి అమలుచేస్తారా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—దీనివల్ల ఆదాయం పెరుగుతుందని సుబ్బయ్య గారు లెక్క వేసారేమో తెలియదు.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇప్పుడు వచ్చే 27 కోట్లు బదులు 40 కోట్లు వస్తుంది వారి రిక్కంమెండేషన్లు ప్రకారం.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఇటువంటి లెక్క వారేమీ ఇవ్వలేదు. వారు కొన్ని గైడ్ లైన్స్ ఇచ్చారు.

శ్రీ పూల సుబ్బయ్య :—వారు చెప్పిన గైడ్ లైన్స్ అమలుచేస్తే మనకు 27 కోట్లు బదులు 40 కోట్లు వస్తుంది.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—మనకు వచ్చేది రూ. 36 కోట్లు. రాజ్ కమిటీ రికమెండేషన్స్ అమలుచేయడానికి అనేక సమస్యలు చూడవలసి ఉంది. రెవెన్యూ రికార్డులు కొత్తగా ఏర్పాటు చేయవలసి ఉంటుంది. స్టాఫ్ ను ఇంకా పెంచాలి. ప్రభుత్వం ఇంకా కాదనలేదు, అంగీకరించలేదు. ఇంకా పరిశీలనలో ఉంది. రైతులపై బర్డెన్ అవుతుందా, చిన్న రైతులకు సహాయం అవుతుందా, ఇంకా అన్ని

ఆలోచించుకోవాలి. అందుకే ప్రయత్నం జరుగుతోంది. సహకార సూచనలు, సాయాలు కూడా తీసుకుంటామని చెబుతున్నాను.

## Collection of Land Revenue and other Taxes from the Agriculturists.

425—

*2023 Q.—Sri K. Govinda Rao (Anakapalli):—Will the Minister for Revenue be pleased to state :

(a) whether the Government propose to collect Land Revenue and other taxes due from the Agriculturists during the harvest season only and not at other times; and

(b) if so, when it would be implemented?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి:-(ఎ) మరియు (బి) ఈ విషయం పరిశీలనలో వున్నది.

శ్రీ పూల సుబ్బయ్య :— హార్వెస్టింగ్ సీజనులోనే రైతుల నుంచి పన్నులు వసూలు చేస్తామని ప్రభుత్వమే ప్రకటించినది. దానిని యిపుడు ప్రభుత్వం ఖాతరు చేయడంలేదు. ఈ విధంగా వసూలు చేస్తే రైతులకు యిబ్బంది అవుతుంది. ఆ విధంగా పంటల కాలములోనే వసూలు చేసేదానికి ఆలోచన చేస్తారా ? 9.30 a.m.

శ్రీ యస్. జనార్ధనరెడ్డి :—ప్రతి జిల్లా కలెక్టరును అడిగాం. మీ మీ జిల్లాల్లో పంటలు ఎప్పుడువస్తాయి ? ఇంచుమించు 2, 3 నెలల టైములో వసూలు చేయాలని సూచించి కలెక్టర్లకు ఆదేశాలు యివ్వడం జరిగింది. చిన్న రైతులు ఖచ్చితముగా పే చేస్తున్నారు. పెద్దవారు సాంప్రదాయముగా అవాయిడ్ చేసే వారువుంటే ఆ తరువాత కట్టుకోవడముతో కూడ తప్పు ఏమీలేదు. ఆ 3 నెలల తరువాత కట్టకూడదు అనేది ఏమీ లేకుండా కట్టేవారు వుంటే కట్టుకొంటారు. పై సంవత్సరాలది అనేది తీసుకురాకుండా వుండాలి వసూళ్ళలో యిబ్బంది వస్తున్నదని కలెక్టర్ల కాన్ఫరెన్సులో కొందరు కలెక్టర్సు చెప్పడం జరిగింది. లాండ్ రివెన్యూ కమీషనరు, రెవెన్యూ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీలు కూర్చొని దీని విషయములో సలహాలు యివ్వాలని ముఖ్యమంత్రిగారు కోరారు. వారు జులై 28న కలిసారు. దీని విషయం ఆలోచిస్తున్నారు. పంట కాలాన్ని బట్టి ఇప్పుడు వసూలు చేస్తున్నారు.

## Distribution of Banjor Lands in Ex-Zamindari Areas

426—

*1688 Q.-Sarvasri K. Balaramakrishna Murthy (Addanki), M. Narayana Rao (Paruchuru) and G. Pattabhiramaswamy Chowdary (Kondapi):—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact, that after distribution of banjar Lands in the ex-Zamindari areas by the Government some of the ryots who had the possession of those lands and got benami records, had filed suits in the settlement Department and obtained stay orders;

(c) whether the Government will provide legal aid to such persons whose applications are pending with Settlement Department and got them settled by impleding themselves as party; and

(c) the number of such settlement cases pending in Prakasam, Nellore and Chittoor districts?

శ్రీ యస్. జనార్ధన రెడ్డి:-(ఎ) భూములులేని పేదలకు బంజరు భూములు పంపిణీ చేయబడినట్టి సెటిల్‌మెంటు కోర్టులలో కేటాయింపు చేయబడ్డ భూముల అక్రమదారుల కేసులు దాఖలు చేసినట్టి కొన్ని సందర్భాలను గురించి కలెక్టర్లు తెలియజేశారు. ఈ విషయం కోర్టు విచారణలో ఉన్నందున క్లెముదార్లకు బినామి రికార్డులున్నవని చెప్పడానికి ఇది సమయం కాదు.

(బి) లేదండి.

(సి) జిల్లాల వారిగా ఆ కేసుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| ప్రకాశం | లేవు. |
| నెల్లూరు | 17 |
| చిత్తూరు | 84 |

## Purchasing of Sugar cane from the Ryots by Kovur Co-op. Sugar Factory, Nellore Dist.

427 —

*2281-C-Q.—Sarvasri M. Venkaiah Naidu, N. Venkataratnam Naidu (Rapur) and Nallappareddy Sreenivasul Raddy (Venkatagiri):- Will the Minister for Commorcee, Export Promotion, Sugar Industries and Small Industries be pleased to state:

(a) where it is a fact that Kovur Cooperative Sugar Factoy, Nellore District, has not so far purchased sugar cane from ryots though they encourged them to raise sugar cane crop and entered into an agreement with them to purchase the sugar cane planted during April 1977, and in October, 1977' and to purchase the subsequent crop within six months;

(b) whether it is also a fact that on account of this, the crop raised in nearly 250 acres has become useless as it had ripened long back;

(c) whether the Government will pay compensation to the ryots who sustained loss as the factory refused to purchase sugar cane;and

(d) whether steps are being taken by the Government to see that the standing crop is purchased by the factory ?

చిన్నతరహా మరియు చక్కెర పరిశ్రమశాఖ మంత్రి (శ్రీ కె.బి. నర్సప్ప):-

(ఎ) చెరకు పెంపకం దార్ల ఫ్యాక్టరీ ఎట్టి ఒప్పందం చేసుకోలేదు. 1977 మార్చిలోను, 1977 ఆగస్టు డిశంబరు మాసాలలోను 328 ఎకరలలో వేసిన చెరకును ఫ్యాక్టరీ కొనలేక పోయింది.

(బి) 42 ఎకరాలలోని పంట బాగా దెబ్బ తిన్నదని, 158 ఎకరాలలోని పంట పనికి రావచ్చునని తెలియజేయబడింది.

(సి) ఈ విషయం పరిశీలనలో ఉన్నది.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఇది మొదటిసారి కాదు ఈ ప్రశ్న రావడం, ఇంతకుముందు కాల్ అటెన్షన్ మోషనుకూడ వచ్చింది. అయినప్పటికి స్పష్టమైన సమాధానం రాలేదు. 1977 మార్చి-ఆగస్టులలో కేన్ కొనడానికి రైతులతో ఒప్పందం పెట్టుకొనలేదని చెప్పారు. ప్రతి గ్రామానికి వెళ్ళి రైతులను ఒప్పించి వ్రాయించిన కాగితాలు మా దగ్గర వున్నాయి. పలుకుబడి గల వారినుంచి కేన్ కొన్నారు. 800 ఎకరాలలోని చెరుకు వేస్టుగా పడివుంది. 2000 రూపాయలు కాంపెన్సేషన్ యివ్వవచ్చునని జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి వ్రాశారు. ప్రభుత్వము దానిపైన ఏమి చర్య తీసుకొంటున్నది ?

శ్రీ యన్. జనార్దనరెడ్డి :—గౌరవ సభ్యులు చెప్పిన మాట నిజమే. ఇంతకు ముందు పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారి కాల్ అటెన్షన్ మోషనుకు సమాధానం యిచ్చాము. ఆ తరువాత కలెక్టరు, డైరెక్టరు ఆఫ్ షుగర్స్, కేన్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌ను కూర్చొని రిపోర్టు తయారుచేయాలని చెప్పడం జరిగింది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత ఆ జిల్లాలోని యితర సభ్యులను కూడ కూర్చోబెట్టి రైతులకు నష్టం లేకుండా యిచ్చినమాట ప్రకారం కొంతవరకు కాంపెన్సేషన్ యివ్వడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. రిటెన్ అగ్రిమెంట్ ఎక్కడా ఏమీలేదు.

## CONTRACT SYSTEM IN CEMENT INDUSTRY

428—

*1243-Q.—**Sri Ch. Rajeshwara Rao (Sircilla)** :—Will the Minister for Labour and Employment be pleased to state :

(a) whether the Committee appointed by the Government has recommended that the contract system in the Cement industry should be abolished immediately ;

(b) if so, whether the Government has taken necessary steps for the same ;

(c) whether the Government are also aware of the fact that still contract system is in existance in the Ramakrishna Cements, Macherla for unloading of coal, conveyance of lime stone from the quarries to the factory etc., works, and

(d) if so, the total number of workers involved in the contract system in the Factory and Mines?

శ్రీ జి. వెంకటస్వామి (కార్మిక ఉపాధికల్పన శాఖా మంత్రి) :—(ఎ) అవునండీ. సిఫారసు చేసింది.

(బి) అవునండీ.

(సి) అవునండీ. కాని సిమెంటు పరిశ్రమలో సరుకు ఎత్తుటకు, దించుటకు నియమించిన కాంట్రాక్టు కార్మికులను రద్దుపరచలేదు.

| | | |
|---|---|---|
| (డి) సిమెంటు ఎత్తుటకు | — | 45 మంది |
| బొగ్గు దింపుటకు | — | 60-70 మంది |

గనుల నుండి ఫ్యాక్టరీకి, పనులు
జరిగేచోటికి సున్నపురాయి చేర
వేయడానికి — 98 మంది

## Notification of Vacancies to the Employment Exchange by Andhra Bank.

429—

*2106 Q—Sri Ch. Kasaiah.— Will the Minister for Labour and Employment be pleased to state;

(a) whether the Andhra Bank authorities are notifying vacancies to the Employment Exchanges for their recruitment; and

(b) if not, the reasons therefor?

శ్రీ జి. వెంకటస్వామి :-

(ఎ) అవునండీ, తెలియ జేస్తున్నారు,

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## Construction of houses by the Industrial Managements for workers

430—

*1875-A. Q-Sri N. Raghava Reddy (Nakrikal):— Will the Minister for Housing be pleased to state:

whether the Government will take steps to costruct small houses in large scale and also to direct the Industrial Managements to construct houses for their workers to reduce the demand for houses thereby

గృహనిర్మాణశాఖ మంత్రి (శ్రీ కె. రంగారావు):—అవునండి ఈ విషయం సాధ్యమైనంత మేరకు చర్యలు తీసుకోనబడతాయి.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—సిటీలో ఇళ్ళ సమస్య చాల తీవ్రముగా వుంది. కొంచెం వివరాలు చెప్పమనండి.

Mr. Speaker :-The Minister will send a written reply to the hon. Member.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—చాలా మంది కొంపలు లేక యిబ్బంది పడుతున్నారు. ముఖ్యమైన ప్రశ్న కాబట్టి అడగనివ్వాలి అధ్యక్షా.

Mr. Speaker :-Otherwise, I must announce that the question hour is over and the replies to the remaining questions will be placed on the Table of the House.

Sri S. Jaipal Reddy:—The convention we are following is a good one. I would like to suggest one thing. When an answer is being read towards the end of the question-hour without permitting for supplimentaries; the Minister will be dierccted to read comprehensive answers, because answers given to A. B. C. are technical. If they have more information let them read, that will be better.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— వివరాలు తెలియచేయనివ్వండి

Sri S. Jaipal Reddy ;—Let him read the material.

Mr. Speaker :—For each and every Member I cannot follow a new convention. Here after, I will say that the question hour is over and answers will be placed on the Table of the House. Then that will be more easy for me.

శ్రీ కె.రంగారావు:—ఇండ్లగిరాకి తగ్గించడానికి పారిశ్రామిక యజమానులను గృహాలు కట్టవలసిందిగా ఆదేశాలు ఇచ్చే విషయానికి సంబంధించినంతవరకూ ప్రభుత్వం పారిశ్రామిక కార్మికులకు గృహవసతి కలిగించే ఏర్పాటు చేస్తూనేవుంది సబ్సిడైజ్ ఇండస్ట్రియల్ హౌసింగు స్కీము, ఇంటిగ్రేటెడ్ సబ్సిడైజ్ హౌసింగ్ స్కీమ్‌ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్ అండ్ ఎకనామికలీ వీకర్ సెక్షన్, ఫాక్టరీ రంగంలో కార్మికులకు గృహవసతి కల్పిస్తున్నది అనేక పారిశ్రామిక సంస్థలు అనేకమంది కార్మికులకు గృహాలు నిర్మించే విషయంలో చర్యలు తీసుకున్నారు: నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. దానికిగాను ప్రభుత్వం చురుకుగా ఆదేశాలు ఇచ్చి ఇంకా ఎక్కువ తొందరగా గృహనిర్మాణం చేసి కార్మికులకు గృహవసతి కల్పించి గిరాకి తగ్గించాలని, దానికి కావలసిన పరపతి సౌకర్యాలు పెంచి, హడ్కోనుంచి, ఎల్.ఐ.సి.నుండి అప్పులు ఇప్పించే ఏర్పాట్లు ఉద్యోగస్థులకు సహకార సంఘాలద్వారా గృహనిర్మాణం చేయటానికి కావలసిన ఏర్పాటు ప్రభుత్వం చేస్తుంది. దీనిని ఇంకా అభివృద్ధిచేసి ఎక్కువ ఇండ్లు కట్టే కార్యక్రమం రూపొందించాలనిఆలోచనలో వుందని మనవిచేస్తున్నాము. 9-40 a.m.

## Construction of Houses for Rural and Urban Population

431—

* 681 Q.— Sri Bhattam Srirama Murthy :— Will the Minister for Housing be pleased to state :

(a) whether there is any proposal by the Centre to setup a Central Fund for the construction of houses for the rural and urban population :

(b) whether the Government are also aware of the fact that the private and public sector industries are being required by the Centre to pay certain amount by way of some kind of housing cess for the above purpose ; and

(c) what are its implications as far as this State is concerned?

శ్రీ కె. రంగారావు:

(ఎ), (బి) మరియు (సి):— ఈ విషయంలో సమాచారం తెలుపవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వారి సమాచారం అందవలసివుంది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— ఇది ముఖ్యమైనది కనుక దీని పై అర గంట చర్చకు అవకాశం ఇస్తే బాగుంటుంది.

మిష్టర్ స్పీకర్ :— బిజినెస్ ఎడ్వైజరీ కమిటీలో డిస్కస్ చేద్దాము.

LAQ. Postponed from 29-8-79 to 8-9-78

Delay in Declaration of Probation of the Secretariat Employees.

32—

*91 Q.—Sri B. Niranjan Rao: Will the Chief Minister be pleased to state:

(a) whether the Government Departments in Secretariat are not taking proper steps in time to declare the probations and confirmations of the employees; and

(b) if, so, whether the Government will issue immediate orders to all the Departments to declare probation of the employees who put in two years or one year of service as the case may be and confirmations of those who are working in permanent posts to avoid further complications in services?

డా. యం. చెన్నారెడ్డి:...

(ఎ) మామూలుగా, ఉద్యోగుల ప్రొబేషను ప్రకటించటంలోనూ, వారిని కన్ఫర్మ్ చేయటంలోను జాప్యం జరగలేదు.

(బి) ఉత్తరువులు జారీచేయడం జరిగింది.

L A Q Postponed from 29-8-78 to 8-9-78

Constitution of Departmental Promotion Committees

328-

*92 Q-Sri B. Niranjana Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whetherit is fact that orders were issued to constitute Departmental Promotion Committees in G. O. Ms. No. 283, G. A. (A. R & S. C.) Department dt. 30-5-1973 for giving promotions and regularising services of Temporary appointments in the Departments of Secretariat,

(b) whether it is also a fact that in some Departments of Secretariat the D. P. Cs. though constituted have not taken up the proposals for promotion and regularisation of services of Assistants and other non-gazetted post evenafter lapse of five years,

(c) is so, the names of the Departments where the D. P. Cs. failed to complete the work,

d) the reasons for not taking appropriate action in time by the D. P. Cs. consequently the employees are put to hardship and

e) whether the Government will give suitable instructions to take up the work on top-priority basis and complete the same as early as possible?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—

(ఎ) అవునండి. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను పరిధికి వెలుపలవుండే పదవులు మరియు సర్వీసుల విషయంలో, క్రింది వర్గం నుండి తదుపరి పై

వర్గానికి ప్రమోషను ఇవ్వడానికై తగిన వ్యక్తులను ఎంపిక చేసే నిమిత్తం, డిపార్టుమెంటులు ప్రమోషను కమిటీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఆ కమిటీలు ప్రమోషను చేయతగు వ్యక్తులను గురించి సిఫారసు మాత్రమే చేస్తాయి. క్రమబద్ధీకరణ విషయంతో వాటికి సంబంధం లేదు

(బి) లేదండీ.

(సి) మరియు (డి) : ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు

(ఇ) 1978, మేలో ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Establishing of Paper Mill at Hyderabad

431—A.

S. N. Q No. 2283-B : Sri M Omkar :—Will the Chief Minister be pleased to state :

(a) whether the Government have taken any steps to explore the possibilities for getting established a paper mill at Hyderabad ; and

(b) if so, the progress made so far ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యం. ఓంకార్ :—ఇటీవల ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారి సభలో అండమాన్ దీవుల నుండి కలప తీసుకుని స్టేటులో వున్న ఇతర వనరులను ఆధారం చేసుకుని ఇక్కడ మంచి పేపరు మిల్లు పరిశ్రమను వృద్ధి చేయటానికి అవకాశాలు వున్నాయని అనేకమంది సూచన చేసిన మాట వాస్తవమా ? దానిలో పాల్గొన్న మంత్రిగారు ఇది మంచి సూచన. కేంద్ర ప్రభుత్వాన్ని మేము పర్సూ్యడ్ చేస్తామని చెప్పిన మాట వాస్తవమా ? ఆ దృష్ట్యా ఏమి చర్య తీసుకున్నారు ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అండమాన్ నుండి తీసుకువచ్చే విషయమై ఇదివరకే ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమాలోచనలు చేసింది. హైదరాబాదులో అనే మాట కాకుండా ఇప్పుడున్న ఫ్యాక్టరీలో పెంచటానికి, ఆ విషయమై కేంద్ర ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నాము.

శ్రీ యం. ఓంకార్ :—కనీసం మన స్టేటులో వున్న వనరులను ఆధారం చేసుకుని అయినా హైదరాబాదు నగరంలో పెట్టటానికి ఇప్పుడైనా ఆలోచిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—మొత్తం దాని మీదనే ఆధార పడకుండా కొంత మనకు వుండి, తరువాత పై నుండి తెచ్చుకొనేది వుంది. వాటర్ సప్లయి అవసరంగా కావాలి. ప్రపోర్షనల్‌గా చూస్తే హైదరాబాద్ సిటి దగ్గరగా ఇతర

ఉపయోగకరమైన పరిశ్రమలు రాజాలతాయి. ఇది మరొకచోట వస్తే బాగుంటుంది. అండమాన్ ఎడ్వాన్టేజ్ అక్కడకు ఎక్కువగా తీసుకోవచ్చు.

Different Age Limits for Retirement of Government Officers.

431-B.

S. N. Q. No. 2287-J:— Sri Ch. Rajeswara Rao:— Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that Government Officers holding same or similar posts have got different ages of retirement, and

(b) whether the Government as a policy intend to remove this discrimination immediately by adopting a uniform age of 58 years for all its employees as in the case of employees of the Central Government and of many of the Northern States?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి (శ్రీ జి. రాజారామ్):—

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

UN-EARTHING OF GOLD COINS WORTH Rs. 20 LAKHS IN PANDINEEDU VILLAGE BADVEL TALUK.

431—C.

S. N. Q. No. 2281—M : Sarvasri V. Sivaramakrishna Rao and M. Venkaiah Naidu :— Will the Minister for Home be pleased to state ;

(a) whether it is a fact that gold and silver coins worth more than Rs. 20 Lakhs had been unearthed in Pandineedu village of Badvel Taluk of Cuddapah District by Sarvasri Urimindi Narayana Reddy (2) Sri Venkateswarlu (3) Vijayendra Rao (4) Urimindi Ramachandra Reddy ;

(b) whether it is also a fact that all these four people have been apprehended by the police and remanded in custody for the purpose of investigation ;

(c) whether it is also a fact that some influential people of the taluk have tried to hampher investigation and see that the entire property of Gold is knocked away the above four people ;

(d) the steps Government propose to take to ensure the restoration of the entire property to the Government ;

(e) whether culpr its are produced before the court of law ; and

(f) if not, the reasons therefor ?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :— (ఎ) రాజంపేట సబ్-కలెక్టర్ ఈ విషయంలో విచారణ జరిపారు. విచారణ జరుపుతున్న సమయంలో వాస్తవంగా జరిగిన సంగతిని గురించి ఎవరు తెలియజేయలేదని పొండి[illegible]డు గ్రామంలోని పొలంలో ఒక పాత్ర కనుగొనబడిందని అందులో వున్న వస్తువులు గురించి ఎవరు కూడా వెల్లడి చేయలేదని ఆయన తెలియజేశారు.

(బి) అవునండి. ఈ వ్యవహారంలో సంబంధం ఉన్న వ్యక్తులందరిని పోలీసువారు పట్టుకొన్నారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నది. అసలు విషయం ఇంకా బయటికి రాలేదు.

(సి) దీనికి సంబంధించిన సమాచారం ఏమీ లభ్యం కాలేదు.

(డి) ఈ విషయంలో సమగ్రంగా దర్యాప్తు జరపవలసిందని కోరిక తీయబడిందని తెలియజేసిన ఆస్తిని స్వాధీనం పరచుకొనడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందని రాజంపేట సబ్-కలెక్టరును కడప జిల్లా కలెక్టరును ఆదేశించారు. ఇంతేకాక ఈ విషయం దర్యాప్తు నిమిత్తం పోలీసు శాఖకు అప్పచెప్పడం జరిగింది. పోలీసు శాఖవారు ఇంకా దర్యాప్తు జరుపుతున్నారు.

(ఇ) (ఎఫ్) :— పోలీసు శాఖవారు దర్యాప్తు జరుపుతున్నందువల్ల నిందితులను కోర్టుముందు హాజరు పర్చడం జరగలేదు.

శ్రీ వి. శివరామకృష్ణారావు :—ఇది మే నెలలో అయిదవ తేదీన జరిగింది. జరిగిన తరువాత నలుగురు వ్యక్తులు పొలం నుండి ఆ పాత్రను బయటకు తీసుకు వచ్చారు. తీసుకువచ్చిన తరువాత కొలుచుకోవడంలో గలాటా అయింది. లేకపోతే ఎవరికీ తెలిసేదికాదు. దాంతో గ్రామంలోనివారు తెలుసుకొని 20 లక్షల విలువగల బంగారం దొరికింది ఫలానా ఫలానా కాయిన్స్ వున్నాయి అని వాటిని తెచ్చి పోలీసు స్టేషనులో పెట్టారు. అలా పెట్టి రిపోర్టు ఇస్తే ఇంత వరకూ సబ్ఇన్స్‌పెక్టర్ చర్య తీసుకోలేదు. నా నియోజకవర్గంలో ఇట్లా జరిగిందని నేను ముఖ్యమంత్రిగారికి జాబు వ్రాశాను. తగిన చర్య తీసుకుంటాము, హోమ్ డిపార్టుమెంటుకు పంపిస్తున్నాను అని నాకు సమాధానం కూడా వచ్చింది. ఇది జరిగి అప్పుడే నాలుగు నెలలైంది. ఒకరు ఇచ్చిన స్టేటుమెంటును నలుగురు కన్‌ఫర్మ్ చేశారు. యథార్థంగా తీసుకు వచ్చామని చెప్పారు. గురువారెడ్డి అనే పిల్లవాడు నేను చూశాను, ఫలానా ఫలానావి వున్నాయి అని పోలీసు వారి దగ్గర స్టేటుమెంటు ఇచ్చారు. కాని పోలీసులు ఇంతవరకూ ఎవరినీ కోర్టు ఆఫ్ లా కు పంపలేదు. అక్కడ వుండే అధికారులు తలాకాస్త పుచ్చుకున్నారని అనుకుంటున్నారు. ఆ నియోజకవర్గంలో వుండే ఇన్‌ఫ్లూయన్స్ పీపుల్ దీనిలో జోక్యం కల్గించుకున్నారని తెలిసింది. అందుకే నేను షార్టు నోటీసు క్వశ్చన్ పంపాను. 20 లక్షలు ప్రాపర్టీ దొరికే అవకాశం వున్నప్పుడు పోలీసులు ఎలాటి చర్యా తీసుకోకుండా వదిలిపెట్టడం సమంజసంగా వున్నదా? ఏమి చర్య తీసుకొని ఏవిధంగా కాయిన్స్ బయటకు తెస్తారో సెలవిస్తారా?

9-50 a. m. శ్రీ ఎస్. జనార్దన్ రెడ్డి:—పోలీసువారు, రెవిన్యూవారు కలిసి, వారిచ్చిన పిటీషన్ను మీదనే గాకుండా వెంకటసుబ్బారెడ్డి మరొకరు యిచ్చిన పిటీషన్ను పైన కూడ ఎంక్వయిరీ చేశారు. గుర్విరెడ్డిగారు చెప్పిన సేటుమెంటు కూడా రికార్డు చేయబడింది. ఆయన యిచ్చిన స్టేటుమెంటు ప్రకారం ఆ గ్రామంలో నిధులు న్నాయని ఎప్పటి నుండో పూర్వీకులు చెప్పుకునేవారట ఒక భూత వైద్యుడిని పట్టుకొని ఓబులురెడ్డి యింటికి దిగ్బంధనం చేసి ఆయన భూముల్లో నిధులున్నాయని గుర్విరెడ్డిగారి స్టేటుమెంటు చెబుతున్నాను. అంజనం వేసే అతనిని పట్టుకొని ఫలాన చోట నిధులు వున్నాయని లొకేట్ చేశారు. గుర్విరెడ్డి, రామచంద్రారెడ్డి, అంజనం, వేసినతను, భూతవైద్యుడు వెళ్ళి నాలుగు అడుగులు త్రవ్వితే ఏమీ కనబడలేదు. వారందరిని, భూతవైద్యుడు, 50 అడుగుల దూరం పొమ్మన్నాడు. పెద్ద కేక వేసి ముంత దొరికిందన్నాడు. చెంబును తీసి బయట పెట్టాడు. దానికి గుడ్డ కట్టమన్నాడు. ఇది గుర్విరెడ్డిగారి స్టేటుమెంటు. తరువాత ఆ చెంబును బండి మీద తీసుకువెళ్ళి నారాయణరెడ్డి అరటి తోటలో పెడతామంటే దానివల్ల ఏమి యిబ్బంది వస్తుందోనని ఆయన వద్దు అన్నాడు. దానితో ఒక జొన్న చేనులో పాతిపెట్టారు. శనివారం రోజు ఓపెన్ చేద్దామని. దానిలో ఏమున్నాయో చూశావా అంటే గుర్విరెడ్డిగారు చెప్పింది. గుండ్రంగా వున్నాయన్నారు, కాయన్స్ వున్నాయని చెప్పలేదు. పోలీసు, రెవిన్యూ అధికారుల ముందు గుర్విరెడ్డి వ్రాత మూలకంగా యిచ్చింది. చదివి వినిపించాను. పాతి పెట్టి వెళ్ళిపోయారు. తిరిగి మరునాటి రోజు వచ్చేసరికి చెంబులేదు. వారు ఎత్తుకు పోయారని వీరు వీరు ఎత్తుకుపోయారని వారు చెంబు మాయమయింది. పోలీసు ఎంక్వయిరీ జరుగుతున్నది. ఎం ఎల్ ఎ. గారు పంపించారు. దర్యాప్తు జరిగితే గాని యిదమిద్ధంగా చెప్పలేము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—నావద్ద వుత్తరాలు వున్నవి—ఎవరైతే వుత్తరాలు చూశారో వారిని పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళి ఎస్. ఐ. హ్యాండోవరు చేసుకొని వారిని అక్కడి నుండి బెదరగొట్టి నలుగురితో పరీభు అయి ఆ డబ్బును మిస్అప్రోప్రియేట్ చేశాడు. సబిన్స్పెక్టరు నుండి మిగతా అధికారులు పంపకం చేసుకున్నారు. సి. ఐ. అడ్డం చెప్పినందువల్ల సి. ఐ. మీద కోపం వుందని తండ్రి పేరుతో సహా సంతకం చేసిన పిటీషన్స్ వున్నాయి. 20 లక్షల ప్రాపర్టీ, మంత్రి గారికి సమాధానం సరిగా వచ్చి వుండకపోవచ్చును. స్థానికంగా వుండే పోలీసులు 20 లక్షలు తినడానికి కారకులు అని ఆరోపించబడినారు. ఎంక్వయిరీ చేస్తే విషయం బయటకురాదు బంగారు పాత్రను తీసుకువెళ్ళేటప్పుడు చూచిన జనం చాలా మంది వున్నారు. ఉర్విరెడ్డి నారాయణరెడ్డి ప్రాపర్టీని బయటకు తీశారని రిటన్ స్టేటుమెంటు యిచ్చాడు. అందుకని రాష్ట్రస్థాయిలోవున్న సి. ఐ.డి. కి కేసును హ్యాండోవర్ చేసే ప్రాపర్టీ బయటకు వస్తుంది. వాములు తినే స్వాములవారికి పచ్చిగడ్డి బరాబరా అన్నట్లు వారు చేసే లాభంలేదు. సి.ఐ.డి కి హ్యాండోవర్ చేసి ఎవరైతే పిటిషన్ను పెట్టారో వారిని పర్సనల్‌గా ఎంక్వయిరీ చేయించాలి స్థానికంగా వుండే ఆ పోలీసులను ట్రాన్స్‌ఫర్ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఎస్.ఐ.ని సి. ఐ. డి వారిని పంపించుమంటే అభ్యంతరం లేదు. తప్పకుండా చర్య తీసుకొని రాష్ట్ర స్థాయిలో ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— ఈ విషయంలో లోకల్ ఇన్స్పెక్టరు మీద ఆరోపణలున్నవి. కలెక్టరుగారు కలెక్టరుగారికి పంపించినప్పుడు ఎస్. ఐ. ఒకటిన్నర నెల లీవ్ మీద వెళ్ళాడు ఈ హడావిడి తగ్గగానే ఎగేన్ back there only. He has been entrusted with the task of enquiry nt o the whole thing. ఏ ఎస్. ఐ. అయితే యింత కప్పి పుచ్చుతున్నాడనే ఆరోపణ వుందో ఆయన లీవ్ మీద వెళ్ళాడు మరల తిరిగి అక్కడికే రావడం జరిగింది అతనికే ఎంక్వయిరిని ఎంట్రస్ట్ చేయడం జరిగింది. దానివల్ల న్యాయం ఎట్లా జరుగుతుంది?

మిస్టరు స్పీకరు :—వేరే సి. ఐ. డి. వారిచేత ఎంక్వయిరీ చేయిస్తామన్నారు

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఎస్.ఐ. మీద వున్న ఆరోపణల విషయం సి ఐ డి. వారు చూస్తారు. ఈ రోజు వుదయమే నేను కలెక్టరుగారితో మాట్లాడాను. మేము కూడ చూస్తున్నాం. పోలీసు వారు చూస్తున్నారు. యిప్పుడే ఏమి చెప్పలేకపోతున్నానన్నారు.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—పోలీసు స్టేషనులో చెంబు మాయం అయిందని మంత్రిగారు తెలియజేస్తున్నారు పోలీసుల ముందు చెంబు ప్రత్యక్షం అవడం, చెంబులో వున్నటువంటి వాటిని ముఖ్యముగా అందరు దర్శనం చేసుకొని సంగ్రహించడం జరిగిందని స్పష్టంగా ఎరుగుదుమని గౌరవసభ్యులు తెలియజేస్తున్నారు. పరస్పర విరుద్ధమైన విషయాలున్నవి మంత్రిగారు సి ఐ డి వారిని వేస్తామన్నారు. మంచిదే. కాని అంతకంటే స్పెషల్ గా ఐ.ఎ.ఎస్ ఆఫీసరు యించార్జిగా ఎంక్వయిరీ వేస్తే మంచిదేమో ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—పెద్దలు లచ్చన్నగారికి మనవి చేస్తున్నాను నర్సి రెడ్డిగారి స్టేటుమెంటులో కూడ పోలీసువారికి అందినట్లు లేదు. చెంబును తీసుకు వెళ్ళి జొన్న చేనులో పాతిపెట్టారు. పోలీసు స్టేషనుకు పోయిందని చెప్పడం సత్య దూరమైన విషయం జొన్న చేనులో పెట్టిన చెంబు మరుసటి రోజు మాయం అయింది. భూతవైద్యుడు మాయం చేశాడో, అంజనం వేసినవాడు మాయం చేశాడో తెలియదు. అనుమానమైన విషయాలున్నాయి గనుక let us entrust it to the C.B.I. and make it clear.

శ్రీ వి. శివరామకృష్ణారావు :—సి.బి.సి.ఐ.డి. కి యిస్తామన్నారు. సంతోషమే. కాని లోకల్ సబిన్స్పెక్టరు అక్కడనే కంటిన్యూ చేస్తే ఆ సి.ఐ.డి. ఏమి చేస్తుంది? కాబట్టి వెంటనే ఆ ఎస్. ఐ. ని. ట్రాన్స్ఫరు చేయాలి. ఆయన తీసుకున్నాడు. I am ready to prove it ఎస్ ఐ: పది వేల రూపాయలు తీసుకున్నాడు.

Sri N. Janardhan Reddy :—He is one of the petitioners. He will also be called for during enquiry and his statement will also be recorded.... వారిని కూడ పిలుస్తాము, వారు ప్రూవ్ చేయండి. నిన్ననే రెవిన్యూ డిపార్టుమెంట్ నుండి యిది ట్రాన్స్ఫరు అయింది. ప్రతి రిపోర్టును

ఆసక్తి కరంగా చదివాను. 20 లక్షల నిధినిక్షేపాలు వస్తుంటే ఎందుకు అడ్డు పడాలి అని. ఎస్. ఐ. మీద ఏదో చెప్పారు, స్థానికంగా కొల్లాయిడ్ అయినా రంటే సి. ఐ. డి. ని పంపిస్తాను.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :—ఎస్. ఐ. వెళ్ళి సి ఐ కి పది వేలు యిస్తామని చెప్పాడు. మొత్తం హుషప్ చేయాలని చూస్తున్నారని ఎం.ఎల్.ఎ. గారు చెబుతున్నారు.

శ్రీ వి. శివరామకృష్ణారావు :—లోకల్ పోలీసు అక్కడనే వుంటే సి.బి.సి.ఐ. డి ఏమి చేస్తుంది ?

శ్రీ యం. వెంకయ్య నాయుడు : —ఎస్ ఐ.ని అక్కడి నుంచి ట్రాన్స్ఫరు చేయండి. నిష్పక్షపాతంగా ఎంక్వయిరి జరుగుతుంది. ఆయనను డిస్మిస్ చేయ మనడం లేదు. When he is there, will it not be difficult for others to face the enquiry?. . .

శ్రీ యం. ఓంకార్ :—ఇంత తీవ్రమైన ఆరోపణలున్నప్పుడు ఆయనను అక్కడ వుంచడం న్యాయం కాదు. ట్రాన్స్ఫరు చేసి విచారణ జరిపించండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—శాసన సభ్యులు గాని యితరులు గాని అభియో గాలు చేస్తున్నారు. ప్రైమాఫేసియా కేసు లేకుండా ఎందుకు ట్రాన్స్ఫరు చేయాలి ? Transfer is not a punishment and I know that. There is no need also.

శ్రీ గౌతు లచ్చన్న :—ఇప్పుడు ప్రైమా ఫేసియా కేసు లేదని మంత్రి గారు చెప్పడం, యిదివరకు యిచ్చిన ఫోగట్టా ప్రైమాఫేసియా వుందని బుజువు కావడం, ఎస్. ఐ. భూత వైద్యుడు, జొన్న చేనులోకి చెంబు వెళ్ళిందనడం, అక్కడి నుండి మాయం అయిందనే విషయం చెప్పినప్పుడు, ప్రైమాఫేసియా కేసు ఎస్టాబ్లిష్ అయింది. ఎస్. ఐ. యీ హడావిడి నా మీదకు ఎక్కడ వస్తుందోనని సెలవు మీద పోవడం జరిగింది. సస్పెండు చేయాలన్నప్పుడు ప్రైమాఫేసియా కావాలని అడుగవచ్చు. ట్రాన్స్ఫరు చేయడానికి ప్రిస్టేజ్ పడవలసిన అవసరం లేదు. ఆయనలో నేరం లేనప్పుడు ట్రాన్స్ఫరు చేసినంతమాత్రాన దొంగ సాక్ష్యం వచ్చి నేరస్తుడవుతాడని మంత్రి గారు భయపడుతున్నారా ? వారు కోరింది ట్రాన్స్ఫరు, పట్టుదలకు పోకుండా ట్రాన్స్ఫర్ చేసి నిష్పక్షపాతమైన ఎంక్వయిరీ జరపడానికి అవకాశం యిస్తారా ?

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి :—నిష్పక్షపాతమైన ఎంక్వయిరీ జరగడానికి అక్కడున్నటువంటి...

శ్రీ గౌతులచ్చన్న --అక్కడ ఆ సబ్-ఇనస్పెక్టరు ఉంటే సాక్షాలు రావడంలో ఇబ్బంది ఉంటుందిగదా ?

10-00 a.m. శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి : — ఎస్ బి, సి.ఐ.డిని పంపిస్తాము అని చెప్పాము, దానిని ఎంక్వయిరీ చేసేటప్పుడు అక్కడ ఆ సబ్ఇనస్పెక్టరు ఉండకూడదనే

యం పోలీసు డిపార్టుమెంటు తీసుకొని చేస్తుంది. ఆ విషయం నాకు తెలియదు. అందువలన కలెక్టరుగారికి, ఎస్.పి గారికి నేను ఇన్ ఫారం చేసాను. అతను అక్కడ ఉండడం మంచిదికాదు అనుకుంటే సబ్ ఇన్స్పెక్టరును ట్రాన్స్ ఫర్ చేసేది ఎస్.పి. కనుక ఆయన చేస్తారు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:-1½ మాసాలు సబ్ ఇన్స్పెక్టరు లీవుపైన వెళ్లాడు. If he has not done an offence in the matter, why he would go on leave for one and a half month The Sub-Inspector was gulty. There is a 'ready a primafacis case. ie. , atleast tor the transfer that is what exactly the point Iam trynin to impress

Sri N. Janardhau Reddy :— Definitely when he will be an hindrance to the Case he will be transfered.

శ్రీ ఎమ్. ఓంకార్ : — ట్రాన్స్ ఫర్ చేయడమనేది కనీస విషయం.

L.A.Q. No. 334 postponed for further Supplementries.

re-Removal of sand Casted due to floods in Nellore District

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి — నెల్లూరు జిల్లాలో ఒక్క హరిజనులకు గిరిజనులకు మాత్రమే ఈ సబ్సిడీ ఇచ్చారా? అందరికీ ఇవ్వలేదా? ఇవ్వకపోతే ఎందుకు ఇవ్వలేదు ? కోస్తా ఆంధ్రకు సంబంధించి ఎంత మంది రైతులకు సబ్సిడీ ఇచ్చారు—ఈ శాండ్ రిమూవల్ కు?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— నెల్లూరు జిల్లాలో హరిజనులకు, గిరిజనులకు ఇవ్వడం జరిగింది. అది 1976లో జరిగింది. 1977లో సెంట్రల్ గవర్నమెంటు వారి టీము ఇచ్చిన రికమెండేషన్సు ప్రకారం చిన్నకారు రైతులకు కూడా ఇమ్మని చెప్పడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—1976లో కెలామిటీ జరిగిన తరువాత నెల్లూరు జిల్లా విషయంలో శాంక్షను ఇచ్చింది. జి. ఓ. ఇష్యూ చేసింది ఏప్రిల్ 1978లో. అసలు విషయం స్పష్టంగా చెప్పండి. కోస్తా ఆంధ్ర విషయం చెప్పండి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందా, లేదా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాలలో చిన్నకారు రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తున్నది నెల్లూరు జిల్లాలో 1976లో కలెక్టరుగారు హరిజనులకు, గిరిజనులకు ఇమ్మని రికమెండు చేసారు. ఆ ప్రకారంగా మేము ఒప్పుకున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— మిగిలిన వారికి ఇవ్వడానికి ఎందుకు ప్రయత్నం చేయరు? 5 ఎకరాల మెట్ట, 2 1/2 ఎకరాల మాగాణి భూమి ఉన్నటు వంటి స్మాల్ ఫార్మర్సుకు ఎందుకు ఇవ్వరు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:—ఏదైనా దరఖాస్తు వస్తే యోచన చేస్తాము

శ్రీ పి. సుబ్బయ్య.— హరిజనులకు, గిరిజనులకు ఇవ్వడమేమిటి? తక్కిన వారికి ఇవ్వకుండా ఉండడమేమిటి? విడ్డూరంగా ఉంది కాబట్టి ఆ జి. ఓ.ను

మాత్రమే వారికి కూడా తప్పకుండా ఇప్పిస్తారా? నేచురల్ కెలామిటీ క్రింద వారు కూడా ఎన్‌టైటిలే?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి.— ఎన్‌టైటిల్ ఏమీ కాదు. అప్పుడు మనకు సాంప్రదాయం లేదు, ఆనాడున్నటువంటి హౌసింగ్ మినిస్టరు శ్రీ ధర్మారెడ్డి గారు నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్ళినప్పుడు అక్కడి హరిజనులు రిప్రజెంటుచేస్తే ఆయన దానిపైనే నోటు వ్రాసి కలెక్టరు రిపోర్టు కాల్‌ఫర్ చేసి ఇవ్వడం జరిగింది, 1977లో ఉప్పెన వచ్చినప్పుడు కోస్తా ఆంధ్ర జిల్లాలలో దానికి గురైన ప్రాంతాలలోని సన్నకారు రైతులందరికీ ఇమ్మని నిర్ణయం జరిగింది. ఆ నిర్ణయం అక్కడ కూడా ఎందుకు చేయ కూడదని అన్నారు. అది తప్పకుండా యోచన చేస్తాము.

## Point of Information
## re : Admisibility of Adjournment Motion.

శ్రీ గౌతులచ్చన్న :— అధ్యక్షా, ఇప్పుడు నాకు నోటీసు అందింది

"I am directed to state that as there will be discussion on the Demand relating to the Police Administration on 9-9-78, the notice of Adjournment Motion is therefore disallowed by the Hon'ble Speaker as it attracts Rule 65 of the Assembly Rules" ఇది మీ రూలు ప్రకారంగా చెప్పలేదనీ నేను చెప్పడం కాదు. మన జాయింటు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ మీటింగులో కాని, అదివరకు కాని ఏ మెంబరు అయినా ఒక అడ్జర్న్‌మెంటు మోషను ఇస్తే—ఆ మోషను ఇచ్చినవారిని ఛాంబర్సులోకి పిలిపించి ఈ కారణాలవల్ల డిస్‌ఎలౌ చేస్తున్నాను అని చెప్పి చేస్తే బాగుంటుందని, సాంప్రదాయంగా ఉంటుందని ఒక అండర్‌స్టాండింగు మనం చేసుకున్నాము అని నేను పూర్తిగా నమ్ముతున్నాను, తప్పు ఉంటే మీరు దిద్దవచ్చు. ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ నేను ఒక్కడినే ఇవ్వలేదు. నలుగురు ప్రతిపక్ష నాయకులు సంతకాలు పెట్టి తమకు ఇచ్చాము. ఆ అండర్‌స్టాండింగు ఉందని అన్నప్పుడు మమ్ములను పిలవకుండానే మీరు కొట్టి పారవేస్తే ఎలాగ ? పోలీసు డిమాండులోకి రాలేదని మేము నోటీసు ఇచ్చామని అనుకుంటే పొరపాటు. పోలీసు డిమాండులో ఇది మాట్లాడడానికి మాకు వీలు ఉండదని భయపడి మేము నోటీసు ఇచ్చామని అనుకున్నా పొరపాటే పోలీసు డిమాండు ఉందని మాకు తెలుసు. అందులో ఇటువంటి సమస్యలన్నీ చర్చకు పెట్టడానికి సభ్యులకు హక్కు ఉందని తెలుసు. కాని ఈనాడు రాష్ట్రం మొత్తంమీద ఒక ఆందోళన కలుగజేస్తే, రాజధానిలోని ప్రజలు తీవ్రంగా ఆందోళనపడుతూ తిరగడానికి స్వేచ్ఛలేని పరిస్థితుల గురించి ప్రత్యేకంగా శాసనసభ ద్వారా ముఖ్యమంత్రిగారి నోటీసుకు తేవాలని ప్రతిపక్షాల వారంతా ఆలోచించుకొని చేసుకున్న నిర్ణయాన్ని తమకు నోటీసు ద్వారా తెలియ జేస్తే అంత తేలికగా మీరు కొట్టిపారవేసారు. నాకు రూలు ఉందని మీరు అంటే అవవచ్చు. మీకు అధికారం లేదని కాదు. మీకు అన్ని అధికారాలున్నాయి. అధికారాలు లేకండా బయటకు పోయే అవకాశాలు మాకు కూడా ఉన్నాయి.

లేకపోలేదు. అందువల్ల కనీసం సుమ్ములను పిలవకుండా ఎందుకు ఈ నోటీసు ఇచ్చారు? మీ సాంప్రదాయాన్ని ఎందుకు భంగపరిచారు?

మిస్టరు స్పీకరు —మీ కోసం సెక్రటరీకి చెప్పి పంపించాను.

శ్రీ గౌతు లచ్చన్న :—ఎప్పుడు చెప్పి పంపించారు?

మిస్టరు స్పీకరు :—మా సెక్రటరీని పంపించాను. సుందరయ్యగారు ఉన్నారు. వారితో డిస్కస్ చేసాను. సుందరయ్యగారు, ఆ విషయం మీతో మాట్లాడలేదా?

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—మాట్లాడారు. నేను ఒక ప్రతిపక్ష నాయకుడిని.

మిస్టరు స్పీకరు:—లచ్చన్నగారు ఉన్నారేమో చూడమని సెక్రెటరీగారితో చెప్పాను.

శ్రీ గౌతు లచ్చన్న :—సోషల్ వెల్ఫేరు డిమాండుమీద మాట్లాడడానికి నోట్సు వ్రాసుకొంటూ రాలేక మీ ఛాంబరుకు ఫోను చేస్తే ఛాంబరులో ఉన్న బజర్ పని చేయడం లేదు వారికి ఏమైనా చెప్పుతుంటారా అని పి. ఎస్ గారు అంటే సదాశివరెడ్డిగారిని పిలవమని చెప్పాను. ఆయన వచ్చినతరువాత ఆయనకు చెప్పాను. మీరే గనుగ పిలిపించి ఉన్నట్లయితే సదాశివరెడ్డిగారు ఈ సంగతి నాకు అప్పుడే చెప్పవచ్చు కదా. మీకు కబురుపెట్టాము, మీరు లేరని అప్పుడే వచ్చిచెప్పిచ్చు కదా.అప్పుడు వారు చెప్పలేదు.

మిస్టరు స్పీకరు :—మీరు ఇక్కడ లేరని చెప్పారు. లేకపోతే పిలిపించి ఉండేవాడిని.

శ్రీ గౌతు లచ్చన్న :—అందుచేత నేను ఫోను చేసాను.

మిస్టరు స్పీకరు :—మీరు ఫోను చేసిన సంగతి కూడా నాకు తెలిసింది.

శ్రీ గౌతు లచ్చన్న :—మేము ఏమైనా అరాచకం, ఉద్రేకం ! ఆందోళన రెచ్చగొట్టే తత్వంలో ఉన్నామని అనుమానపడి కొట్టివేసారేమో ?

మిస్టరు స్పీకరు :—అటువంటి అనుమానం ఏమీ లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :—అనుమానం లేనప్పుడు కనీసమైన అవకాశం, ఇవ్వ వలసిన మర్యాద ఉంది కదా. సాంప్రదాయాలు కొన్ని ఉన్నాయి, మర్యాదలు కొన్ని ఉన్నాయి. మీరూల్సుకు మించినవి ఉన్నాయి.

మిస్టరు స్పీకరు :—ఉన్నాయి; లేవని, కాదని ఎవరు అన్నారు?

శ్రీ గౌతు లచ్చన్న :—వాటిని మీరు ఎక్కడ పాటిస్తున్నారు?

మిస్టరు స్పీకరు :—మీరు లేకపోతే నేనేమి చేయాలి.

గౌతు లచ్చన్న :—మీరు నాకు కబురే పంపలేదు. 8-25 నిమిషాలకు నేను ఫోను చేసినప్పుడు మీ జాయింట్ సెక్రటరీ ఆ మాట చెప్పలేదు.

మిస్టరు స్పీకరు :—మీకు తెలియజేయమని చెప్పాను. మీరు లేకపోతే నేనేమి చేయాలి.

శ్రీ గౌతు లచ్చన్న :—నేను 8-25 నిమిషాలకు ఫోను చేసినప్పుడు మీకు కబురు పెట్టాము. మీరు లేరనే మాట జాయింటు సెక్రిటరీ చెప్ప లేదు.

మిస్టరు స్పీకరు .—మీరు ఉంటే తప్పకుండా పిలిచేవాడిని, దానికే ముంది?

శ్రీ గౌతు లచ్చన్న :—నేను చచ్చిపోలేదు. బ్రతికే ఉన్నాను. ఉంటే, ఉంటే ఉంటారు.

మిస్టరు స్పీకరు :—మీరు హౌసులో లేరు.

శ్రీ గౌతు లచ్చన్న :—అందువల్ల ఇప్పుడు చెప్పడానికి మాకు అవకాశం ఇవ్వండి. తమరు పునరాలోచన చేయండి ఇది చాలా సీరియస్ మాటరు.

మిస్టరు స్పీకరు :—తరువాత మీ అభిప్రాయం తీసుకొని చెబుతాను. మీరు ఛాంబర్సులోకి రండి, కూర్చుని మాట్లాడదాము.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇప్పుడు తరువాత మాట్లాడమన్నారు బాగుంది. మాకు అభ్యంతరం లేదు. ప్రతిపక్ష నాయకులు గౌతులచ్చన్నగారు చెప్పినట్లు కనీసం దీన్ని గురించి ఒకసారి తమ చాంబరులో మాట్లడడం అయినా కనీసధర్మం. ఒక సాంప్రదాయం. ఒక వేళ వారు దొరకలేదు, కనీసం ఆ పార్టీ తరఫున మనిషి ఉన్నారు కదా. సీరియస్ మేటర్ అయినప్పుడు, నోటీసు ఇచ్చిన తరువాత, ఇన్ని పార్టీలు కలసి ఇచ్చిన తరువాత మీరు గదిలో కూర్చుని ఇట్లా కొట్టేసి అవకాశం లేకుండా మా నోరు బందు చేస్తే ఏమైన బాగుంటుందా?

మిష్టర్ స్పీకర్ :— మీరు ఇంత స్వీపింగుంగా ఎప్పుడూ చెప్పవద్దు శ్రీరామ మూర్తిగారూ.

10-10 a.m. శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— ఉన్నమాట చెప్పాను. ఉన్నమాట చెబితే స్వీపింగు అంటారేమిటి ?

మిష్టర్ స్పీకర్ :— మీ నోరు కట్టివేస్తున్నారు అంటారు, ఎవరి నోళ్ళు కట్టేస్తున్నాము. ఒకరి నోళ్ళు కట్టివేయవలసిన అవసరం మాకు లేదు

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— మీకు అవసరం లేదనే నేను కూడామనవి చేస్తున్నాను. ఇది దేశంలో ఉన్న పరిస్థితి, రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితి. ప్రతిపక్షాలు చర్చించడం అనేది మా తాలూకు ధర్మం.

మిష్టర్ స్పీకర్ :— నేను అందుకనే చెప్పినాను. మాట్లాడాలి రమ్మని అన్నాను

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— వారు ఒక్కరే కాదే నోటీసు ఇచ్చిన వారిలో నేను కూడా ఉన్నాను. అందుచేత ఎవరి మటుకు వారిని ఎక్కడికక్కడ డిస్క్రిమినేట్ చేసి మీ ఇష్టము వచ్చిన పద్ధతిలో.........

Mr Speaker :—I am not discriminating. You are going on talking something.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి .— నేను కూడా నోటీసు ఇచ్చాను. నన్ను ఎందుకు పిలవలేదు ? నోటీసులో నా సంతకం ఉంది. మీ ఇష్టము వచ్చిన వారిని పిలుస్తారా, తక్కిన వాళ్ళని మానివేస్తారా ? దీనికి పద్ధతి మర్యాద అవసరం లేదా ? నేను అందుకే మనవి చేస్తున్నాను. మీరు ఈ రకమైన డిస్క్రిమినేషన్ పెట్టడం బాగాలేదని నేను ఘంటాపథంగా మనవి చేస్తున్నాను. మమ్మల్నికూడా మీరు పిలవాలి, పిలవ వలసి వచ్చినపుడు ఎందుకు పిలవలేదు ?

మిష్టర్ స్పీకర్ :—ప్రతిపక్ష నాయకులను పిలిచినప్పుడు మిమ్మల్ని అందరినీ పిలుస్తున్నామా లేదా ? మిమ్మల్ని పిలుస్తున్నాము కదా.. ....

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—మీరు కేవలం ప్రభుత్వాన్ని ప్లీజు చేయడం కోసం...

Mr. Speaker :—There is absolutely no necessity for me to defend. The Government can very well take care of itself.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి .—ప్రతిపక్షంగా మా తాలూకు ధర్మం మాకు ఉంది. వ్యతిరేకించడానికే పని చేయడం లేదు కనీసం మా ధర్మాన్ని కూడా నిర్వర్తించ లేకుండా—

శ్రీ పి. సుందరయ్య :—మీరు ఎవరినీ పిలవలేదు. నన్ను పిలచాను అనడం సరి అయినది కాదు మీరు జరిగిన విషయం సభలో చెబితే నాకు ఏమీ అభ్యంతరం లేదు. నిన్న మేము 4 పార్టీల వారము కలిసి ఇది చాల క్లిష్టమైన సమస్య ముఖ్యమంత్రిగారితో మాట్లాడి వారితో చెప్పాలి అంటే ఇది ఒక్క ముఖ్యమంత్రితో అయ్యే సమస్యకాదు, శాసన సభ జరుగుతూ ఉంది, జరుగుతున్నప్పుడు ఈ విషయాన్ని ఎడ్జార్న్మెంటు మోషను క్రింద ప్రజల దృష్టికి కూడా తీసుకు రావలసిన అవసరం ఉంది అని చెప్పి 4 పార్టీలుసంప్రదించుకొని ఒక ఎడ్జార్న్మెంటు మోషన్ నోటీసు ఈచ్చాము. ఇచ్చిన తరువాత మామూలుగా సంప్రదాయం ప్రకారం మీరు నలుగురిని పిలిచి ఈ విషయాన్ని గురించి చాంబరులో రూలింగు ఇవ్వవచ్చు. మాకు ఏ పార్టీకి ఆ పార్టీ చేసేదానికి హక్కుఉంది. అయినా మేము నలుగురం ఆ ఎడ్జార్న్మెంటు మోషన్ ఇచ్చాము కాబట్టి దానిమీద కొంత చర్చ జరుగుతుందనే ఆశించి మీరు పిలవక పోయినా 8 గంటలకు నేను మీ చాంబరుకి వచ్చాను. అప్పటికి మీరు రాలేదు. గం 8-15కి మీరు వచ్చిన తరువాత మీరు చెప్పింది ఏమిటంటే మీరు 4 పార్టీలు ఎడ్జార్న్మెంటు మోషన్ ఇచ్చారు. నేను అది రూల్ అవుట్ చేయబోతున్నాను; ఎందుకంటే రేపు పోలీసు డిపార్టుమెంటు చర్చ వస్తుంది, దాంట్లో మాట్లాడవచ్చు కనుక అని అన్నారు. అప్పటికి మిగిలిన ప్రతిపక్షాలు రాలేదు, మీరు పిలిచి ఉంటే అందరూ తప్పకుండా వస్తారు. అది మీరు పోలీసు డిమాండు వచ్చినప్పుడు చర్చించుకోవచ్చు అన్నారు. ఇది పోలీసు

డిపార్టుమెంటు సమస్యకాదు, ఇది లా అండ్ ఆర్డరు సమస్య. ఇది హైదరాబాదు సిటీలో జరుగుతున్న దానిని గురించి. దీనిని శాసనసభా వేదికమీద చర్చించవలసిన అవసరము ఉంది కాబట్టి మేము నల్గురము కలిసి ఇచ్చాము. అందుచేత ఇది మీరు ఈ విధంగా రూల్ అవుట్ చేయడం సరి అయినదికాదు అని నేను అన్నాను నేను మీ దగ్గరికి వచ్చాను. అంతేకాని మీరు నన్ను పిలవడంగాని, ఎవరినైనా పిలవడంగాని జరగలేదు. ఇప్పుడు వారికి ఇచ్చిన అభిప్రాయం ఏమిటి? మీరు ప్రత్యేకంగా నన్ను పిలిచి సంప్రదించారేమో అని వారు అనుకుంటారు. మీరు ఎవరిని పిలువలేదు మనం రూల్సుని అనేకరకాలు ఇంటర్‌ప్రెట్ చేయవచ్చు. చాంబరులో డిస్కస్‌చేసి మిమ్మల్ని కన్విన్స్‌చేసి రూల్సు అనేకరకాలుగా ఇంటర్ ప్రెట్ చేసుకోవచ్చు. నేను 8 గంటలకు వచ్చాను. ముఖ్యమంత్రిగారు వచ్చే దానికన్నా 10 నిముషాలు ముందుగానే వచ్చాను. అప్పుడు అందరు ప్రతి పక్షాలు లేరు. రూలు 67 క్రింద నేను రూల్ అవుట్ చేయబోతున్నాను; అన్నారు. అది మంచిదికాదు అని చెప్పాను. ఈ లోపుగా టైము అయిపో యింది. నేను లోపలికి వచ్చాను. ఏ ప్రతిపక్షాన్ని మీరు పిలవలేదు. గం. 8-25 కి ఫోను చేస్తే వారు లేరు అని అన్నారు .......

శ్రీ గౌతు లచ్చన్న :—వారి ప్రయివేటు సెక్రటరీగారికి ఫోను చేస్తే అయ్యా వారి బజరు పనిచేయడంలేదు, ఏదైనా మెస్సేజి ఉంటే చెప్పండి నేను వెళ్ళి చెబుతాను అంటే సదాశివరెడ్డిగారిని పిలవండి అన్నాను. వారిని పిలిపించాను.

శ్రీ పి. సుందరయ్య :—ఏమైనా ప్రతిపక్షాలను పిలవలేదు. అందరి తరఫున నేను మాట్లాడే హక్కు నాకులేదు. మా పార్టీ తరఫున మాట్లాడడం తప్ప నేను అందరి బాధ్యత తీసుకోడానికి తయారుగా లేను. బ్రిటిష్ పార్ల మెంటరీ సాంప్రదాయం ప్రకారం మీరు ప్రతిపక్ష నాయకుడిని గుర్తించారు. వారు మాట్లాడడం అర్థం ఉందిగాని నేను అందరి తరఫున మాట్లాడడం అర్థం ఉండదు, మా యొక్క విషయాలు మాత్రం చెప్పదలచాను, కాబట్టి సుందరయ్యగారితో మాట్లాడాను అని చెప్పడం సవ్యముగా లేదు. ఇది అనవస రంగా ప్రతిపక్షాలమీద అపోహ కలగడానికి దారితీస్తుంది తప్ప అంతకన్నా ఏమీ లేదు. ఇది చాల ముఖ్యమైన సమస్య. మేము పూర్తి బాధ్యతలు తీసుకొని దీనిని శాసనసభా వేదికమీద ఎడ్జార్నమెంటు మోషనుగా ఇచ్చాము చిన్న పార్టీ పెద్ద పార్టీ అని కాదు ఎవరు ఇచ్చినా ఎడ్జార్నమెంటు మోషన్ సీరియస్‌గా ఇచ్చి నప్పుడు చాంబరులో డిస్కస్ చేయడం మీ కారణాలు మీరు చెప్పడం అవుతుంది. మీరు త్రోసివేస్తే ఇది శాసనసభలో తీసుకురాలేదు అని అనడం కాదు. ఎడ్జార్న మెంటు మోషన్ గురించి అటువంటి అవగాహనలేదు. మీరు చాంబరులోనే తీసివేస్తె ప్రతిపక్షం దానితో సంతృప్తి పడతారని లేదు. రూల్సునిబట్టి వారు ఎట్లా తీసుకురావాలో చూస్తారు. ప్రివిలేజి మోషన్‌కి అట్లా ఉందిగాని ఎడ్జార్న మెంటు మోషనుకి చాంబరులోనే రెజెక్టు చేస్తె తీసుకురాకూడదు అనే కన్వెన్షన్ లేదు. ఇందులో 4 ప్రతిపక్షాలు ఇచ్చినప్పుడు, రికగ్నైజుడు పొలిటికల్ పార్టీస్ ఇచ్చినప్పుడు మీరు చాంబరులో వారిని పిలవకుండా రూలింగు ఇచ్చారు. ప్రతి

ప్రతిపక్షాల వారు చేయవలసిన పని వారు చేయవలసి ఉంటుంది ఇప్పుడైనా మీరు చాంబరులో విని ఎడ్జార్న్ మెంటు మోషన్ కి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—సాయంకాలం మాట్లాడదాము.

శ్రీ పి సుందరయ్య :—మీరు రూలు 67 క్రింద మాకు సమాధానం పంపేశారు. పోలీసు డిపార్టుమెంటుమీద చర్చ జరగబోతూ ఉంది కాబట్టి బడ్జెటు చర్చలలో చూసుకోవచ్చు కాబట్టి మీరు ఆ ఎడ్జార్న్ మెంటు మోషన్ క్రింద ఇవ్వడానికి వీలులేదు అన్నారు, మేము చాంబరులో మాట్లాడలేము. అందుచేత మళ్ళీ ఎడ్జార్న్ మెంటు మోషన్ గురించి ఈ రూలు సంబంధం లేకుండా మనం చర్చించి అవసరాన్నిబట్టి చేయాలి. పోలీసు డిపార్టుమెంటు చర్చ వేరు ఈ లా అండ్ ఆర్డర్ సిటీని గురించి ప్రత్యేకంగా సమస్యను తీసుకున్నప్పుడు దానిని దీనిని ముడిపెట్టి చేస్తే సమస్య పరిష్కారం కాదు. ఈ రోజు నే చేయాలని నేను అనడం లేదు. సిట్యుయేషన్ సీరియస్ గా ఉంది కాబట్టి దీనిమీద తగిన చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అందుచేత ఈవేళ కాకపోయినా రేపు అయినా సభావేదిక మీద, ఇప్పుడు పట్టణంలో ఉన్న పరిస్థితిని ఇంకా అధ్వాన్నం కాకుండా మెరుగు పరచాలని ఉద్దేశంతోనే ఇది చర్చించాలి అంటున్నాను. ప్రజలకు కూడా ఏదో లోపాయికారిగా జరుగుతోంది అనుకునేటట్లు కాకుండా సభావేదిక మీద కూడా అందరూ కలసి ఈ సమస్యకు పరిష్కారం తెచ్చేదానికి శాసనసభా వేదిక కూడా జాగ్రత్తగానే రెస్పాన్సిబిలిటీతోనే వ్యవహరిస్తోంది అని అనుకునేటట్లు, ప్రజలకు కూడా అప్పీలు చేయాలని మేము ఈ ఎడ్జార్న్ మెంటు మోషన్ ఇచ్చాము. అందుచేత లా అండ్ ఆర్డర్ బడ్జెట్ తో ముడిపెట్టకుండా ఈ ఎడ్జార్న్ మెంటు మోషన్ రేపు ఎడ్మిట్ చేసేదానికి మనం చాంబరులో కూర్చుంటాము అంటే సరే గాని రేపు ఊరికినే చాంబరులో చర్చించి మరల వస్తే ఈ రోజు అయిన గల్లంతే రేపు అవుతుంది. 10-20 a.m.

మిస్టర్ స్పీకర్ :—గల్లంతులు ఎప్పుడూ వస్తూనే ఉన్నాయి.

శ్రీ పూల సుబ్బయ్య :—అధ్యక్షా, అసలు సమస్యేమో చాలా సున్నితమైంది. లా అండ్ ఆర్డరుకు సంబంధించిన ఇట్లాంటి సందర్భంలో ఇచ్చిన ఎడ్జర్న్ మెంట్ మోషన్ తమరు ముఖ్యమంత్రిగారితోనూ, ప్రతిపక్షాల నాయకులతోనూ చర్చించి నిర్ణయం చేసి వుంటే చాలా సమంజసంగా ఉండేది. అలా కాకుండా ఎవరిని పిలువలేదు, పిలవకుండా మీరు తీసుకున్న నిర్ణయాల్ని మీరు తిరిగి పునరాలోచన చేయడానికి హక్కు ఉంది. అందువల్ల తాము ఇచ్చిన ఆర్డరును ఆర్డరుగా భావించకుండా అందర్ని పిలిపించి చర్చించే అవకాశం ఇవ్వడం సబబుగా ఉంటుంది. అందువల్ల పరిస్థితులను బాగా మెరుగుపరచ గలుగుతామని, లా అండ్ ఆర్డరుకు దోహదం చేసేందుకు ఈ ఎడ్జర్న్ మెంట్ మోషన్ ఉండాలని కోరుతున్నాను. మీరు ఆ దృష్టితో ఆలోచిస్తారని మరొకసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ సిహెచ్. శ్యామలరావు (చీపురుపల్లి) :-అధ్యక్షా, మీరు ప్రతిపక్షాలతో చర్చించడం సాంప్రదాయంగా పెట్టుకున్నారు. చాలా సంతోషమే. ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వ పక్ష సభ్యులకు కూడా వర్తింపచేస్తే మాకు చాలా ఆనందం

కలుగుతుంది. మేము కాల్ ఎటెన్షన్‌లు, 329 మోషన్సు 10 మంది కలిసి ఇచ్చినా మీరు కనీసం మాతో చర్చించకుండా రిజెక్టు చేస్తున్నారు కాబట్టి ఈ సాంప్రదాయాన్ని మాకు కూడా వర్తింపచేసేట్లుగా తమరు చూడాలి. పోతే సాంప్రదాయం అన్న పేరుతో సుందరయ్యగారు చాలా మర్యాదగా చెప్పారు గానీ లచ్చన్నగారు డిక్టేటు చేయడం అనేది ఏమీ బాగాలేదు. వారు ఇక్కడ లేరంటే ఎక్కడో జన్మదినాలు జరపడానికి వెళ్ళి ఉంటారో ఏమోగాని సాంప్రదాయాన్ని డిక్టేట్ చేయడం బాగాలేదని మాత్రం మనవి చేస్తున్నాను వారు ఆ సమయంలో లేరు. ఎక్కడో జన్మదినోత్సవాల్లో హాజరు అయివుంటారు, అందువల్ల వారు లేకపోయి ఉంటారు.

(ఇంటరప్షన్సు—చాలామంది గౌరవ సభ్యులు ఒకేసారి లేచి మాట్లాడటం మొదలు పెట్టారు)

మిస్టర్ స్పీకర్ :—దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ పి సుందరయ్య :—అధ్యక్షా, అందరికీ నేను విజ్ఞప్తి చేసేది, ఈ రకంగా శ్యామలరావుగారి వాగ్దాటి చాలా బాగుంది, అంతా హర్షిస్తాము, కానీ మనం కొన్ని సభా సాంప్రదాయాలు పాటించాలి. వారు నన్ను గట్టిగా విమర్శించవచ్చు. లచ్చన్నగారిని విమర్శించవచ్చు, లేక ఇంకొక పార్టీని విమర్శించవచ్చు. మేము దానికి ఇవ్వగలిగిన సమాధానాలు ఇస్తాము. కానీ సుందరయ్యగారు మర్యాదగా మాట్లాడారు, లచ్చన్నగారు మాట్లాడలేదు అనేటటువంటి భాష కనుక ఉపయోగిస్తే మేము ప్రతిపక్షాలు అన్నీ కలిసి చాలా గట్టిగా వ్యతిరేకించవలసి వస్తుంది. నన్ను విమర్శిస్తే నాకు ఏమీ అభ్యంతరం లేదు. లచ్చన్నగారు తప్పు మాట్లాడితే లచ్చన్నగారిని విమర్శించవచ్చు. అంతేగానీ సుందరయ్యగారు మర్యాదగా మాట్లాడారు లచ్చన్నగారు మాట్లాడ లేదంటే మా ప్రతిపక్షాలను ఒకరి మీద ఒకర్ని ఎక్కించే ఎత్తుగడ మొదలుపెడితే, వారి వాగ్దాటి ఏమైనా సరే మేము అందరం కలిసి దానిని వ్యతిరేకిస్తాము. అందువల్ల ఇటువంటివి జరగకుండా చూడాలని కోరుతున్నాను. ఇలాంటి పదాలు వాడితే సహించడానికి వీలు లేదు. వారిని నేను కోరేది ఏమంటే నా ఉద్దేశ్యం, అది కాదు, ఇకముందు ఈ రీతిగా ఒకరి మీద ఒకర్ని ఎక్కించే విధంగా మాట్లడటం జరగదని చెప్పమనండి, అలా ఏమీ కాకుండా ఉంటే ఈ సభను నడపడం సాధ్యం కాదు

(ఇంటరప్షన్సు)

Sri M. Venkaiah Naidu :-what is this? He must withdraw it. He is levelling charges against the Leader of the Opposition, If he levels one charge, we canlevel one thousand charges. Nobody can stop me. I can tell you. Let him throw a challenge. we will face it. Whatever he spoke is not concerning with the adjournment motion. Under what rule he has spoken?

Mr. Speaker :—I request you all to end this.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—మా లీడరు డిక్టేటు చేస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నాడు అన్న చార్జిని విత్‌డ్రా చేయకపోతే మేము ఈ హౌసును నడపడానికి ఒప్పుకోము

Sri M. Venkaiah Naidu:–Unless he is going to withdraw that I am not going to allow this House . . .

Mr. Speaker :–You are going too far.

Sri B. Machinder Rao (Secunderabad contonment) :–He has to withdraw.

(interruptions)

Sri M. Venkaiah Naidu; –He must withdraw.

Mr Speaker:–Mr. Venkaiah Naidu, you cannot dictate to me.

Sri M Venkaiah Naidu –Please give me an opprtunity. I am not dictating. It cannot go unchallenged.

Mr Speaker .–I appeal to you to resume your seat.

Sri S. Jaipal Reddy :- The situation is this. We must clarifythe shand of a party Sir. Sir, the Chair thought it fit to disallow the adjournment motion tabeled by all the Opposition leaders In that context, our leader rose with your permission and made certain submissions In the course of making submissions, you also conceded that there are so many rights under the rules. But the conditions would demand a word of consultation with the opposition leaders in view of the importance of the motion tabled This certainly does not amount to dictation of terms. On the contrary a Leader of the Opposition can state about the right of the Chair to do so many things. But he made certain submissions in view of the importance of the motion, in view of the urgent situation in Hyderabad city.

In that context, how best the Chair thinks the remarks of Mr. Shamala Rao to the effect that Mr. Lachanna has sought to dictate terms to the House, are relevant or correct. If the Chair does not think that remarks are irrelevant or not relevant or incorrect, then the Chair should expunge. That is exactly our demand Our demand is not to allow the remarks of Mr. Shyamala Rao that Mr. Latchanna dictated terms to the House which would amount to contempt of the Chair. Therefore, we want that those remarks should be expunged. That is exactly the demand. We are exacising over the matter because Mr. Shyamala Rao, through a clever twist of the matter by seeking to put the leader of the opposition in the wrong box. Mr. Latchanna never sought to dictate terms to the Chair.

మిస్టర్ స్పీకర్ :— లచ్చన్నగారు నన్ను డిక్టేటు చేస్తున్నారని నేను అనుకోవడంలేదు. I never thought it so. ఆయన, ఒక కన్వెన్షన్ మనం పెట్టుకున్నాము. దానిప్రకారం మమ్మల్ని పిలవలేదు, అన్నారు. అంతవరకు తప్పితే గాని ఇక్కడ ఎవరు డిక్టేటు చేయలేదు. Let us end that matter.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— ఆయన కేవలం కంటెప్టు అఫ్ హౌస్‌గా మాట్లాడటం కాకుండా హైద్రాబాదులో అశాంతి పరిస్థితి ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు జన్మదినోత్సవాలు జరుపుకుంటున్నారు అని అసందర్భంగా మాట్లాడారు. It is not concerned with this business. If he throws charges, we will also throw charges.

వారి లీడరు ఇందిరాగాంధి ఆంధ్రదేశములో పర్యటించుతూ, హైదరాబాదులో కర్ఫ్యూ ఉన్నప్పుడు తిరుగుతూ ఫర్లాంగు దూరములో స్టేడియంలో వారు మాట్లాడారు.

10-30 a.m. (ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకరు:— అందరూ కూర్చోండి. అపోజిషన్ లీడరుగారు చెపుతారు

శ్రీ పి. వెంకటరావు :— జైపాల్ రెడ్డిగారు చెప్పారు. మరల వారి లీడరుగారు మాట్లాడే దానికి అవకాశం ఇస్తున్నారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునిగోడు) :—అధ్యక్షా, మీరు వారి మీద చర్య తీసుకోకుండా ప్రభుత్వ పక్షం వారిమీద విరుచుకు పడుతున్నారు. మాకు ఎక్స్‌ప్రెస్ చేసే దానికి అవకాశం ఇవ్వకపోతే ఎట్లాగ ?

మిస్టర్ స్పీకరు :—దీనిని ఇంకా పెంచుకొందామా ?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—వారే ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు.

మిస్టర్ స్పీకరు :— ఇదే పెంచుకుంటూ సెషన్ జరగకుండా చేసుకొందామా !

శ్రీ గౌతు లచ్చన్న :— గౌరవనీయులు శ్యామలరావుగారే కాకుండా ఈ సభలో గౌరవసభ్యులు ఎవరి ఉపన్యాసము గురించి అయినా తమ యొక్క భావము, విమర్శ చేసే హక్కు ప్రతివారికి ఉంది. లేదని కాదు. కాని దాని యొక్క సబబు సందర్భము, సమస్య యొక్క మంచి చెడ్డలు చూసి వారి వాగ్ధోరణి ఏవాగ్ధోరణి అవలంబిస్తే సభా నాయకులకు తృప్తి అవుతుందో చూసి చేయడం అన్నదానికి నాకు ఏమి అభ్యంతరంలేదు. నేను మనవి చేసేది ఏమంటే వారు నేను డిక్టేట్ చేస్తున్నాననే అభిప్రాయం చెప్పారు. వారికి అభిప్రాయం కలిగిందేమో, చెప్పవచ్చు. స్పీకరుగారు అది నిజమో, అబద్ధమో చెప్పడం వారి ధర్మం..........

మిస్టర్ స్పీకరు :— నేను చెప్పాను......

(ఇంటరప్షన్సు)

శ్రీ గౌతు లచ్చన్న :- నేను అలాగ అనుకోలేదని మీరు చాలా గౌరవంగా పరోక్ష భాషలో చెప్పారు. నాకు అర్థము అయింది. మీరు పరోక్ష భాషలో గౌరవంగా, మరల రూలింగు సభ్యునికి ఏమి కోపం వస్తుందోనని నేను అనుకోవడం లేదని మీరు చెప్పారని నేను అనుకొంటున్నాను.. తప్పయితే మీరు దానిని రద్దు

చేయండి, మీ బాధ్యతలు, మీ భయాలతో మీరు ఏదో చెప్పారు. నేను ఏదో జన్మదినోత్సవానికి పరిగెత్తానని వారికి అంతబాధగా ఉంటే వారు నా పేరుతో తద్దినము పెట్టుకొంటే నాకు అభ్యంతరము లేదు. నేను జన్మదినోత్సవానికి వెళ్లానని వారికి బాధగా ఉంటే, కడుపు మంటగా ఉంటే వారు నా పేరుతో వారి ఇంట్లో తద్దినము పెట్టుకుంటే నేను హాజరవుతాను. తద్దినం పేరుతో పిలిచినా నేను హాజరవుతాను. దాని గురించి వారు బాధపడవలసిన అవసరం లేదు. కాని ఇది ఏ సందర్భంలో జరిగింది....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. వెంకటరావు :—ఇది చాలా తప్పు...

మిస్టర్ స్పీకరు :—అందులో ఏమి తప్పు ఉంది ?

(ఇంటరప్షన్)

శ్రీ గౌతు లచ్చన్న :—తద్దినము నా పేరుతో వారి ఇంటిలో పెట్టుకోమని చెప్పాను. వారికి తద్దినము అని నేను చెప్పలేదు.

మిస్టర్ స్పీకరు :—ఏదో జరిగింది జరిగిపోయింది. మీరు అనవసరంగా దానిని ఇంకా పెంచుకోవద్దు. మీరు నాకు డిక్టేట్ చేస్తారని గాని డిక్టేట్ చేసే ఉద్దేశం మీకు ఉందని నేను ఎప్పుడూ అనుకోను.

శ్రీ గౌతు లచ్చన్న :—మీరు అలా చెప్పడం తప్పు, నేను అలా అనుకో లేదని మీరు వారికి చెప్పండి.

శ్రీ పి. శేషావతారం :—తద్దినము తండ్రికి కొడుకు గాని, కొడుకకు తండ్రిగాని పెడతాడు. అది చిన్నమాట కాదు. అంతకంటే మరొక కష్టమైన, నిష్టూరమైన, బాధాకరమైనటువంటి మాట లేదని లచ్చన్నగారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :—మీరు అందరూ ఈ రకంగా సభా మర్యాదలు పాటించకుండా సభా కార్యక్రమాలు జరగనీయకుండా ఎవరి ఇష్టము వచ్చినట్లుగా వారు మాట్లాడుతూ సభా కార్యక్రమాలకు విఘాతము కల్గిస్తే సభ ఎట్లా జరుగుతుంది. నేను సభను ఎడ్జరన్ చేస్తాను. అంతకు తప్ప మరొక మార్గం లేదు.

Everybody is standing and speaking without seeking my permssion. I am not going to allow this. I am going to the next...

Sri M. Venkayya Naidu:—You have to expunge...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకరు:—నేను రికార్డు అంతా తెప్పించి దానిలో అబ్జక్షనబుల్ స్పీచ్ ఉంటే ఎక్స్‌పంజ్ చేస్తాను. If there is any objecttonable statement will certainly expnge.

## Matters Under Rule 329

re (1) Engagement of Special Counsel by the State Government to appear before the Supreme Court in the reference pertaining to setting up of Special Courts.

Sri S. Jaipal Reddy:—Sir, as the House knows, the President of India made a reference to the Supreme Court about the proposal for setting up of separate Courts for trying all those criminals who are found guilty by the Shah Commission. You know, Sir, the political parties tried to appear before the Supreme Court through their Advocates But the Supreme Court did not admit their appearance The Congress (I) Party also tried to make an appearance before the Supreme Court in the matter.

సుప్రీమ్ కోర్టు ఈ విషయాన్ని ఒప్పుకోలేదు అయితే మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయానికి, ఆంధ్రప్రదేశ్ ప్రజల యొక్క అవసరాలకు ఎటువంటి సంబంధము లేనప్పటికి కూడా ఒక అడ్వకేట్‌ను ఈ విషయంలో స్పెషల్‌గా పంపిస్తున్నారు. సాంప్రదాయము ఏమిటంటే స్టేటు గవర్నమెంటు తన ప్రజల యొక్క అవసరాలకు సంబంధము ఉంటేనే సుప్రీమ్ కోర్టుకు పంపించాలి కాని షా కమిషన్‌చే నిందించబడిన నేరస్తులకు, ఆంధ్రప్రదేశ్ ప్రజల అవసరాలకు ఎటువంటి సంబంధము లేదని స్పష్టముగా అర్థమౌతోంది. అటువంటి సందర్భములో ఒక అడ్వకేటును స్పెషల్‌గా గవర్నమెంటు తరపున ఈ విషయములో పంపించడం చాలా అన్యాయం, అక్రమం. మరొక విషయం ఏమిటంటే సాంప్రదాయ సిద్ధముగా అడ్వకేట్-జనరల్ స్టేటు గవర్నమెంటుని రిప్రజెంట్ చేయాలి. కాని ఈ విషయంలో ప్రత్యేకంగా వేరొక అడ్వకేట్‌ను పంపిస్తున్నారు. వారు తలచుకుంటే అడ్వకేట్‌ని ఎవరినయినా ప్రెటనజ్ చేయవచ్చు. కాని వేరొక అడ్వకేట్‌ని సుప్రీమ్ కోర్టు ముందు ఈ విషయంలో పంపడం చాలా అక్రమం. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల యొక్క ప్రయోజనాలను వమ్ము చేయడమే అవుతుంది. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజా ధనాన్ని దుర్వినియోగ పరచడమే అవుతుంది కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టపర్చవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

10-40 a.m. శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—అత్యవసర పరిస్థితి సమయంలో రాజ్యాంగాన్ని కాలరాచి, ప్రజల హక్కులను నేలరాచి లక్షలాది మంది జనాన్ని, జైలులో త్రోసి బలవంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ చేసి లక్షలాది ప్రజలను..

Minister for Roads and Buildings (Sri M. Manik Rao) :—He is repeating the old story. What is the subject matter and what is that he is saying. If he wants to say anything, it would not be good. Let him not repeat the old stories.

Sri S. Jaipal Reddy: Because the old criminals are ruling the country.

Sri M. Manik Rao :—Everybody knows what the Janata Party is doing and who is ruling the country. We are far better than your Govrenment.

(Interruptions)

Sri P. Govardhana Reddy : —Sir, I want to speak,..

(Interruptions)

Smt. Roda Maistry :—Sir, point of order. Sir.

Sri S. Jaipal Reddy :—She is not the Member of this House. She cannot raise a point of order.

Sri N. Janardhana Reddy :—Point of order, Sir.

Sri M. Venkayya Naidu : He also cannot raise a point of order.

Sri N. Janardhana Reddy : Let the Chair give a ruling. I have no voting power. But I can raise a point of order.

Sri M. Venkayya Naidu : You cannot raise a point of order.

Sri N. Janardhana Reddy : You ask your Raj Narayan, who did so in the Parliament.

Sri M. Venkayya Naidu : You ask Sanjay Gandhi, He will be able to tell you more than Raj Narayan.

(Interruptions)

Mr. Speaker : You confine to the notice.

Mr. M. Venkayyanaidu : How does the Minister know what I am going to speak, Sir.

అత్యవసర పరిస్థితి సందర్భంగా ఎవరైతే రాజ్యాంగాన్ని వమ్ము చేశారో

శ్రీ పి గోవర్ధనరెడ్డి :—రూల్ 329 లో చాల స్పష్టంగా వున్నది. "No matter, however important and urgent may be, shall be raised by any Member, without having given at least half an hour's notice to the Speaker before the commencement of the sitting for the day and obtained his permission." ఏదైనా సబ్జక్టు ఉంటే ఆ సబ్జక్టు మీద మాట్లాడాలి గాని, he should not make it a political one. He Cannot Politicalise the issue. This subject should not be politicalised. గౌరవసభ్యులు అసలు విషయం మాట్లాడకుండా పూర్తి పొలిటికల్ స్పీచ్ మాదిరిగా చెపితే 329 తో ఆవిధంగా లేదు. ఇంకొకటి కూడ క్లియర్ గా వున్నది Not more than two matters under 329 should be discussed in the House on one day. మీరు ఎలా చేసిన తరువాత పొలిటికల్ స్పీచెస్ చేయడం మాని సబ్జక్టు గురించే మాట్లాడాలి.

Mr. Speaker : There is no point of order.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ (విశాఖపట్టణం-1) :—సభలో లేని వ్యక్తి మీద డెరోగేటరీగా మాట్లాడకూడదు అని ఒకసారి అప్‌హోల్డ్ చేశారు. ఇప్పుడు మాట్లాడితే మీరు ఎలా చేయడం శాస్యం కాదు,

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—సుప్రీం కోర్ట్ ముందు జరిగే వివాదం ఏదైతే రాష్ట్రపతికి నివేదించారో ఆ వివాదం రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలకు సంబంధించినది కాదు. అత్యవసర పరిస్థితి సంబంధంగా ప్రజల హక్కులను కాలరాచి లక్షలాది మంది ప్రజలను జైలులో పెట్టి బలవంతంగా ఆపరేషన్స్ చేయించి రాజ్యాంగంలో యిచ్చిన హక్కులను కాలరాచిన వ్యక్తుల మీద చర్య తీసుకొని భవిష్యత్తులో అలాంటిది జరగకుండా ఉండాలని భయపెట్టడం కోసం ఈ స్పెషల్ కోర్టు సెటప్ చేస్తున్నామని కేంద్రప్రభుత్వంలో ఉండే మంత్రివర్యులు పార్లమెంట్ లో స్టేట్ మెంట్ యిచ్చారు ఈ ఎన్నికల తరువాత వచ్చినటువంటి చెన్నారెడ్డిగారి ప్రభుత్వం అత్యవసర పరిస్థితిలో ఉన్న ప్రభుత్వం అని అనుకోవడం లేదు. అత్యవసర పరిస్థితిలో జరిగిన పొరపాటును గుర్తించి వాటిని రెక్టిఫై చేయడం కోసం ప్రయత్నం చేయకుండా, ఎవరైతే ఆనాడు యావత్ సమాజం చేత దోషిగా నిర్ణయించబడ్డారో వారిని రక్షించడం కోసం, వారికి వత్తాసు పలకడం కోసం సుప్రీం కోర్టులో సామాన్య ప్రజల డబ్బును ఖర్చు పెట్టాల్సిన అవసరం ఏమాత్రం లేదు ముఖ్యమంత్రిగారు ఆలోచించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పెషల్ కౌన్సిల్ ను సుప్రీంకోర్టు ముందునుంచి విత్ డ్రా చేయించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— అధ్యక్షా, ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు విషయమై రాష్ట్రపతి చేసిన నిర్దేశానికి సంబంధించి, రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో హాజరైనది. రాష్ట్రంలో ఎడ్వొకేట్ జనరల్ వున్నప్పటికీ, ప్రభుత్వం యిందు నిమిత్తం ఒక ప్రత్యేక న్యాయవాదిని నియమించినట్లు తెలుస్తున్నది.... యిదీవారు అడిగినది. దానికి సంబంధించి నేను చెబుతున్నాను.

అత్యవసర పరిస్థితి కాలములో ఉన్నత పదవులు వహించిన వ్యక్తుల నేరాలు విచారించడానికి ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలని 1978 ప్రత్యేక న్యాయస్థానాల బిల్లు ప్రతిపాదించబడినది. ఈ ప్రతిపాదిత శాసనం రాజ్యాంగ బద్ధత విషయంలో సలహా పూర్వకమైన అభిప్రాయం తెలియజేయవలసినదిగా భారత రాష్ట్రపతి-భారత రాజ్యాంగం 143-1వ పరిచ్ఛేదం క్రింద సుప్రీం కోర్టును అడగడం జరిగింది. దానిపై సుప్రీంకోర్టు హైదరాబాద్ లోని, ఆంధ్రప్రదేశ్ ఎడ్వొకేట్ జనరల్ కు నోటీసును జారీ చేసినది. ప్రత్యేక న్యాయస్థానాల బిల్లులో చేయబడిన ప్రత్యేక నిర్దేశం విచారణ ప్రొసీడింగ్స్ లో హాజరై, సలహా యివ్వబడే రీతిగా పాల్గొనవలసిందిగా ఆ నోటీసులో ఆయనకు తెలియజేయబడింది. నోటీసు అందిన తరువాత ఎడ్వొకేట్ జనరల్ ఆ విషయంలో సూచనలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతిపాదిత బిల్లు వివాదాస్పదమైన అంశాలతో కూడి వున్నది, దానిని చట్టముగా చేసినట్లయితే-అత్యవసర పరిస్థితి కాలములో రాష్ట్ర వ్యవహారాలతో సంబంధం కలిగివున్న ప్రతివ్యక్తిని, ఆ కాలములో జరిగిన దురాచారాలకు బాధ్యులుగా చేయడానికి వీలు కలుగుతుంది, అదిగాక, రాజ్యాంగ రీత్యా, మనం ఏర్పరచుకున్న ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రానికి, దాని అధికారాలకు

ఎంతో భంగం కలుగుతుంది. కాబట్టి, వాటికి సంబంధించి ప్రతిపాదించవలసిన అంశాలు యీ క్రింద తెలియజేయబడినవి. ఒకటి-ప్రజా శాంతిభద్రతలు అనే విషయం రాజ్యాంగంలో రాష్ట్ర పట్టికలో వున్నది, అందుకు సంబంధించిన నేరాలు, అదే మోస్తరుగా యితర నేరాలను స్థానిక పోలీసులే మామూలుగా దర్యాప్తు చేస్తారు. స్థానిక న్యాయస్థానాలు వాటిని విచారణ చేస్తాయి. ఐనప్పుడు, శిక్షాస్మృతిక్రింద, సాధారణ నేరాలు, కేంద్ర ప్రభుత్వ వివేచనానుసారం విచారణ, పరిష్కార నిమిత్తం ప్రత్యేక న్యాయస్థానానికి పంపించడానికి దీనివలన వీలు కలుగుతుంది సాధారణ న్యాయస్థానాలలో పెండింగులో వున్న కేసులు కేంద్ర ప్రభుత్వ వివేచనానుసారం ప్రత్యేక న్యాయస్థానానికి బదిలీ చేసేందుకు వీలు కలుగుతుంది. ఆ విధంగా రాజ్యాంగంలో పొందుపరచబడిన రాష్ట్ర అధికారాలను కేంద్ర ప్రభుత్వం అతిక్రమించే అతిముఖ్యమైన విషయాన్ని గురించి సుప్రీం కోర్టులో చర్చించవన్ను. ఒకే విధమైన పరిస్థితులలో వున్న ఒక వ్యక్తికి, మరొక వ్యక్తి మధ్య విచక్షణ చూపించడం రాజ్యాంగములోని విభిన్నమైన నిబంధనలను అతిక్రమిస్తూ శాసనం చేసేందుకు పార్లమెంటుకుగల అధికారం మున్నగు యితర అంశాలు కూడా చర్చించవచ్చు. ఈ అంశాల ప్రజా ప్రయోజనాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ప్రొసీడింగ్సులో పాల్గొని తన వాదనను తెలియజేయవలసిన అవసరం ఎంతయినా వుంది. ప్రతిపాదిత శాసనం జాతీయ ప్రాముఖ్యత కలిగివున్నది. అత్యవసర పరిస్థితి కాలములో రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలకు కూడా వర్తిస్తుంది. కాబట్టి యీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం కలగజేసుకుని న్యాయసలహా దారు ద్వారా సుప్రీంకోర్టులో హాజరై తన వాదనను తెలియజేయడం వాంఛనీయం మని భావించడం జరిగింది. ఎడ్వొకేట్ జనరల్ కు యివ్వబడిన నోటీసు మూలంగా ఆయన సుప్రీంకోర్టుకు స్వయంగా హాజరై, యీ ప్రొసీడింగ్సులో తప్పనిసరిగా పాల్గొనవలసిన న్యాయపరమైన బాధ్యత ఆయనకు వున్నదని కూడా ప్రభుత్వానికి సలహా యివ్వబడింది. ఎడ్వొకేట్ జనరల్ కు కార్యభారం ఎక్కువగా వున్నందున ప్రత్యేక నిర్దేశనం వ్యవహారానికి సంబంధించి సుప్రీంకోర్టులో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరఫున హాజరుకావడానికి హైదరాబాద్‌లోని. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఎడ్వొకేట్ శ్రీ శివశంకర్ ను ప్రత్యేక న్యాయవాదిగా నియమించాలని కూడా నిర్ణయించడం జరిగింది. ఎడ్వొకేట్ జనరల్ సుప్రీంకోర్టులో హాజరు కావలసినప్పుడు పైకం ఖర్చు అవుతుంది కాబట్టి, యిది వ్యర్థమైన ఖర్చుగా భావించడానికి వీలులేదు, కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాల ఎడ్వొకేట్ జనరల్స్‌కు. యిందుకు సంబంధించిన వాదనలు, వివరణలు, విన్నపాలను 4వ సెప్టెంబరు 1978 వ తేదీగాని, లేదా అంతకు ముందుగానీ సమర్పించవలసిందిగా నోటీసుల ద్వారా వారిని ఆదేశించడం జరిగిందనే విషయం యీ సందర్భంలో తెలియజేయవలసి వున్నది. తదుపరి ఆదేశాలకోసం ఆగస్టు 21వ తేదీన హాజరు కావలసిన వారికి ఉత్తర్వులు చేయడమైనది. సుప్రీంకోర్టు నియమావళి లోని 87 వ ఉత్తర్వు యొక్క 2వ నియమాన్ని పురస్కరించుకుని, యీ ఆదేశం చేయ

బడింది. ఆ తరువాత, నష్టపడిన కొందరు వ్యక్తులు సుప్రీంకోర్టులో హాజరైనారు. వారిలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాల ప్రతినిధులుకూడా వున్నారు. ఒరిస్సా రాష్ట్రం విషయంలో, నోటీసులు పురస్కరించుకుని ఎడ్వొకేట్ జనరల్ హాజరైనారు అందుచేత ఆయన దరఖాస్తు దాఖలు చేయడానికి యిష్టపడలేదు. కర్ణాటక రాష్ట్రం తరఫున సీనియర్ ఎడ్వొకేట్ శ్రీ యస్. యన్. రే హాజరైనారు. మన రాష్ట్రం తరఫున సుప్రీంకోర్టు సీనియర్ ఎడ్వొకేట్ శ్రీ పి. శివశంకర్ హాజరైనారు. నష్టపడిన వ్యక్తులు- ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు దరఖాస్తు పెట్టుకున్న మీదట, సుప్రీంకోర్టు సదరు విషయంలో జోక్యం చేసుకుని, నివేదించవలసిందిగా వారిని అనుమతిస్తూ ఉత్తర్వులు చేసినది, 11 వ సెప్టెంబరు తేదీనగాని, అంతకుముందుగాని, లిఖితపూర్వకమైన విన్నపాలు దాఖలు చేయవలసిందిగా కూడా వారిని ఆదేశించింది. పైన తెలిపిన నిర్దేశాల విషయంలో, సుప్రీం కోర్టులో హాజరు కావడం యిది మొదటిసారి ఏమీకాదు. లోగడ సుప్రీం కోర్టుకు నిర్దేశించబడిన రెండు సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో హాజరైనది. ఆ రెండు సందర్భాలు ఏవంటే- 1963 లో కస్టమ్స్ ఉప్పు విషయాల చట్టానికి సంబంధించి రాష్ట్రపతి చేసిన నిర్దేశం; రెండవది కేశవ సింగ్ కేసు విషయంలో 1964 లో రాష్ట్రపతి చేసిన నిర్దేశం, ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలో తప్పు ఏమీలేదు.

Sri S Jaipal Reddy:—The statement of the Chief Minister contains more objectionable features than the appearance of the advocate itself. ముఖ్యమంత్రిగారు ఏమిటి చెప్పారంటే — దీనిలో రాష్ట్రాల హక్కులు కూడా వున్నవి అన్నారు. లా అండ్ ఆర్డర్ స్టేట్ సబ్జెక్టు. ఆ సబ్జెక్టు గురించి కూడా స్పెషల్ కోర్ట్సు డీల్ చేస్తున్నవి కాబట్టి, ప్రజల అవసరాలతో సంబంధం వున్నదని చెబుతున్నారు. మీకు తెలుసు. ఎమర్జెన్సీలో—లా అండ్ ఆర్డర్ బికేమ్ ది సబ్జెక్టు ఆఫ్ ది సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్ గవర్నమెంట్ హక్కులన్నిటినీ కూడా ఎమర్జెన్సీలో సెంట్రల్ గవర్నమెంట్ హరించింది. కాబట్టి, ఎమర్జెన్సీ కాలంలో స్టేట్ హక్కును హరింపచేయబడిన సందర్భములో సెంట్రల్ గవర్నమెంట్ ఏ విధంగా మిస్‌యూజ్ చేసిందీ అన్న విషయములో విచారించేదుకు స్పెషల్ కోర్టు పెడుతున్నారు కాబట్టి ఇది స్టేట్ హక్కులను పరిరక్షించడానికి వుద్దేశించింది, హరింపచేసేందుకు కాదు. తరువాత, యిది ఏ విధంగా స్టేట్ హక్కులకు భిన్నకరంగా వున్నదో వారు వుదాహరణపూర్వకంగా చెప్పలేదు. స్వీపింగ్‌గా చెప్పారు. ఇట్ కన్‌సర్న్ రైట్స్ ఆఫ్ ది స్టేట్స్. కాబట్టి, యిది చాలా వేగ్‌గా వున్నది. వారు విపులీకరించవలసిన అవసరము వున్నది.

తరువాత, ఎడ్వొకేట్ జనరల్‌కు కార్యభారం వున్నది అన్నారు. ఇంతకు ముందు ఎప్పుడూ కూడా—వారి స్టేట్‌మెంట్‌లో వారే ఒప్పుకున్నారు—ఎడ్వొకేట్ జనరల్ ఎపియర్ అయ్యారని. అప్పుడులేని కార్యభారం యిప్పుడు ఏమి,

వచ్చిందో మాకు అర్థం కావడం లేదు. ఆ విషయం కూడా స్పష్టీకరించవలసిందిగా నేను కోరుతున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ఈ అధికారాల గురించి చాలా వివరంగా ఉన్నది. ఎడ్వొకేట్ జనరల్ కార్యభారం గురించి—ఉదాహరణకు భార్గవకమీషన్ ఇక్కడ వున్నప్పుడు, భార్గవకమీషన్ ముందు ఎడ్వొకేట్ జనరల్ ఎప్పియర్ కావడము, ఆయనకువుండే పనులవలన అడిషనల్ పని అవుతుందేమో కాబట్టి వేరే ఎడ్వొకేట్- ఆ ఎడ్వొకేట్ కూడా శివశంకర్ గారే, అందువలన ప్రత్యేకమైన ప్రాక్టైజ్ చేసిందేమీ లేదు ఇందులో. ఆచారం వుంది, ఆ ఆచారం ప్రకారమే చేయడము జరిగింది.

శ్రీ గౌతు లచ్చన్న:—అధ్యక్షా, నేను కూడా ఇందులో సంతకం దారుడినే. ముఖ్యమంత్రిగారు చెప్పిన సమాధానం చాలా వేగ్ గా వున్నదని మా డెప్యూటీ లీడర్ జైపాల్ రెడ్డిగారు యిప్పుడే చెప్పారు. మొత్తం భారతదేశంలో సుప్రీం కోర్టులో ఎప్పియర్ కావడానికి ఒక్క ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలే జోక్యం చేసుకున్నవి. అందువలన, యిది రాజకీయ ప్రయోజనానికి చేసిన చర్యగా రుజువు అవుతుంది ముఖ్యమంత్రిగారి సమాధానం తృప్తికరంగా లేదు కాబట్టి దానిని మా అసమ్మతి తెలియజేయడానికి సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(జనతా పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

డాక్టర్ ఎం చెన్నారెడ్డి:—ఒక మాట నేను స్పష్టీకరించవలసి వున్నది. ఇది సుప్రీంకోర్టు ప్రొసీడింగ్స్ ప్రకారం, స్వయంగా స్టేట్స్ కు రిఫర్ చేసిన విషయమిది. ఇది మేము కలగజేసుకున్నది కాదు, సుప్రీంకోర్టు రిఫర్ చేసింది. మమ్మల్ని అభిప్రాయం అడిగింది. ఇది చాలా స్పష్టమైన విషయం.......

శ్రీ పి. సుందరయ్య:—రాష్ట్ర మంత్రివర్గం సుప్రీం కోర్టు ఎదుట ఏదైనా లా పాయింటు వచ్చినప్పుడు తన ప్రతినిధిని పంపడం అనేది వేరు విషయం, ఈ రోజు సమస్య అది కాదు. ఎమెర్జెన్సీలో రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తి విషయమై ఆమెకు మరొక వ్యక్తి తేడా చూపిస్తున్నారు, ఎమెర్జెన్సీలో ఎన్ని అక్రమాలు చేసినప్పటికి షా కమిషను విచారించి ఏమి చెప్పినప్పటికి, ఆమెను ప్రత్యేక న్యాయ స్థానంలో విచారించాలని బిల్లు తెస్తే ఆమెకు అన్యాయం చేస్తున్నారు అని ఆమెను డిఫెండ్ చేయడానికి తయారు కావడం మేము ఇందిరా గాంధీ పార్టీకి చెందిన వారం కనుక డిఫెండ్ చేస్తాం అనడం తప్ప మరేమీ కాదు. ఈ విధంగా ఎమెర్జెన్సీలో జరిగిన అన్యాయాలను సమర్థించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది కనుక మేము ముఖ్యమంత్రిగారి స్టేటుమెంటును వ్యతిరేకించి మా అసంతృప్తిని తెలియచేస్తూ మా పార్టీ సభ్యులం కూడా సభ నుండి వాకౌట్ చేస్తున్నాం. 11-00 a. m.

(కమ్యూనిస్టు పార్టీ-మార్కిస్టు శాసన సభ్యులు సభ నుండి నిష్క్రమించిరి.)

డా. యం. చెన్నారెడ్డి:-ఆనాడు జరిగిన అక్రమ చర్యలను మేము డిఫెండ్ చేయడం లేదు. ఒక కాన్‌స్టిట్యూషనల్ పాయింటు రైజ్ ఐనది. దానిపై చర్చ చేస్తున్నారు. తరువాత స్పెషల్ కోర్టు పెడితే తరువాత మన ఎడ్వకేటు పోతు.

This is a fundamental right of the State Government. It is an obligation and a duty of the State Government and if we fail, we will be failing the people and not merely a party.

re: (2) Law and order problem prevailing due to clash of two rival trade unions and the closure of I.D.L. Chemical Factory, Kukatpally, Hyderabad.

శ్రీ జనార్దనరెడ్డి (ఖైరతాబాద్) :—అధ్యక్షా, ఐడిఎల్ ఫాక్టరీలో 2500 మంది కార్మికులు పని చేస్తున్నారు. రెండు నెలల క్రితం అక్కడ ఎలక్షన్స్ ఐనవి. ఒక యూనియను వారు ఎలక్షన్ ఐన తరువాత అక్కడ మేనేజిమెంటుతో కలిసి ప్రమోషన్లు మొదలైన వాటిలో వారి ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. అమాయకులైన కార్మికులు యూనియను ప్రెశిడెంటును జనరల్ సెక్రటరీని సీనియారిటీ లేకుండా ప్రమోషన్లు చేస్తున్నారు, ఇది అన్యాయమని అడిగితే మా ఇష్టం వచ్చినట్లు చేస్తాము. దానికి మీరేమి చేసేది లేదు. కావాలంటే మేనేజిమెంటును అడగండి అని అన్నారు. దానిపై కార్మికులు మేనేజిమెంటు వద్దకు వెళ్ళి చెప్పుకున్నారు. తరువాత 20వ తారీఖున యూనియన్ జనరల్ సెక్రటరీ ఈశ్వర్ మరొక కార్మికుడు కలిసి రఘునాథ్ అనే అతనిని కొట్టారు. నాలుగు గంటలకు సెక్యూరిటీ ఆఫీసరుకు కంప్లెయింట్ చేసాడు. మేనేజిమెంటు చర్య తీసుకోలేదు. వారిని ఎంకరేజి చేసినట్లు చేపారు. అదే రోజున 8-35 గంటలకు అదే ఈశ్వర్, మరొక రౌడిగా ఉండే కార్మికుడు కలిసి సత్యనారాయణ అనే కార్మికుని చాకులతో పొడిచారు. అతనిని ఇఎస్ఐ హాస్పిటలులో చేర్చారు. వర్కర్లలో భయాందోళనలు పెరిగిన తరువాత వర్కర్లకు నోటీసు ఇవ్వకుండా నాలుగు రోజులు పని బంద్ చేపారు. అదే రోజున రాత్రి ఒక గ్రూపుతో సంబంధం ఉన్న వారిని సికిందరాబాదు మనోహర్ టాకీస్ వద్ద కొట్టారు. పోలీసు లకు కంప్లెయింట్ చేసారు. పని బంద్ చేసిన నాలుగు రోజులకు వర్కర్లకు మేనేజిమెంటుచేత వేజెస్ ఇప్పిస్తారా? వర్కర్లకు తెలియకుండా నోటీసు ఇవ్వకుండా వర్కర్లను సస్పెండ్ చేయడం అన్యాయం. అది డైనమైట్స్ తయారు చేసే ఫ్యాక్టరీ. ఏమైనా జరిగితే చాలా ప్రమాదం. ఈ విషయమై ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నదని అడుగుతున్నాను,

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి) :—అధ్యక్షా, ఈ కెమికల్స్ ఫాక్టరీలో చాలా ఎక్స్‌ప్లోజివ్స్ ఉండే పరిస్థితి ఉంది. ఇంటర్-యూనియన్ రైవల్రీ వచ్చింది. రెండు యూనియన్ల మధ్య తగాదా వచ్చి కొట్టుకోడం జరుగుతోంది.

రఘునాథ్ అనే వానిని చితకకొట్టారు. హెచ్ హెమ్ ఎస్ వారిది రికగ్నైజ్డు యూనియన్ కావచ్చును. కాని మైనార్టి యూనియన్ వారికి దెబ్బలు తగిలి నప్పుడు ప్రభుత్వం వారే రక్షణకు రాకపోతే ఇబ్బందులు వస్తాయి. అక్కడ చాలా మంది స్త్రీలు కూడా పని చేస్తున్నారు. కనుక ప్రభుత్వం చర్య తీసుకో వాలని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి :— అధ్యక్షా, బొగ్గు గనులు మొదలగు వాటికి కావలసిన ప్రేలుడు పదార్థాలు, ఫ్యూజ్ లు మొదలైన పరికరములు కూకట్ పల్లిలో ఐ డి ఎల్ వారు తయారు చేస్తారు. ఈ పరిశ్రమ పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద పబ్లిక్ యుటిలిటీ సర్వీస్ గా ప్రకటించారు. ఐ డి ఎల్ కార్యదర్శి తన 22-8-1978 ఉత్తరంలో కొద్ది మాసాల నుంచి కార్మిక సంఘాలలో అంత:కలహాలు ఏర్పడినవి అని దాని వలన సాధ్యమైనంత వరకు శాంతిని నెలకొల్పవలెనని ప్రయత్నాలు చేయుచున్నామని కాని దురదృష్ట వశాత్తు 19 వ తేది అగస్టు 1978 మధ్యాహ్నం కొన్ని అవాంఛ నీయమైన సంఘటనలు జరిగినవని తెలిపారు. ఈ సంఘటన వలన కార్మికులలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడి రెండు వర్గాల మధ్య కొట్లాటలు జరుగకుండా ఆస్థి, ప్రాణ నష్టం జరుగకుండా యాజమాన్యం వారు 22-8-1979 తేది మొదట షిఫ్టునుండి పని నిలిపివేసారు. కార్మికులలో రెండు వర్గాలున్నారు. శ్రీ సత్యనారాయణ మరొక కార్మికుడు కత్తి పోటులకు గురై హాస్పటలులో చేర్చబడ్డారు. వారి పరిస్థితి బాగానే ఉంది. కార్మిక సంఘాలలోను కార్మికుల లోను కలిగిన వివాదమే కాని వారి యొక్క కోరికలకు సంబంధించినది కాదు. లాకౌట్ కు నోటీసు అందిన వెంటనే లేబరు కమిషనరు 22-8-78 వరకు ఈ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించాలని ఇరు ప్రక్కల వారిని పిలిచి ప్రయత్నం చేస్తారు. యాజమాన్యం వారు 28-8-78 వ తేది ఉదయం 6 గంటలకు మొదలైన మొదటి షిఫ్ట్ నుంచి లాకౌట్ ఎత్తి వేస్తారు. ఇప్పుడు పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

శ్రీ జనార్ధన రెడ్డి :— సస్పెన్షన్ పీరిడ్ లో ఉన్న కార్మికుల వేజెస్ ఇప్పిస్తారా?

శ్రీ జి. వెంకటస్వామి :— 10 మంది వర్కర్లను సస్పెండు చేసినట్లు ఇన్ ఫర్మేషను ఉంది. తరువాత దానిని సంబంధించిన చర్య లేబర్ కమీషనరు తీసుకుంటారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— 5 రోజులు ఫ్యాక్టరీ పూర్తిగా బందు వుంది. మేనేజిమెంటు నోటీసు ఇవ్వకుండా బందుచేశారు. ఇల్లీగల్ బందు. ఆ కాలనికి కూడ వేజెస్ ఇప్పిస్తారా?

శ్రీ జి. వెంకటస్వామి :— లేబరు కమీషనరు ఇంతకుముందు మాట్లాడినారు వేజెస్ వారికి యివ్వాలని మనవిచేశారు. కాని నిన్న వారు కాలరిస్ తీసుకొన్న

దానిలో ఈ నేకెన్ ఇవ్వలేదు. మెంబరుకు విశ్వాసము యిప్పిస్తున్నాను. మరల లేబరు కమీషనరును, యజమానులను పిలిచి దీని విషయంలో చర్చిస్తాము.

శ్రీ పి.జనార్దన రెడ్డి :— మేనేజిమెంటు యివ్వకపోతే ప్రభుత్వము ఏమి చర్య తీసుకొంటుంది?

శ్రీ జి.వెంకటస్వామి :—లా కౌట్ జరిగినట్లయితే ప్రభుత్వం చట్టప్రకారం తప్పకుండా చర్య తీసుకొంటుంది.

re : 3. Creating obstacles by Land Lords and Officials for thd tenants who have obtained patta rights in Pedadevapalli, Nalgonda.

శ్రీ యన్.రాఘవరెడ్డి :— ఇది కంచె చేను మేసిన చందంగా వుంది. ఈ కౌలుదారులు రక్షిత కౌలుదారులు. పట్టా దొరికినది. భూమి స్వాధీనము చేసుకుని 4 సంవత్సరాల నుంచి అనుభవిస్తున్నారు. వీరిని భూస్వామి వెళ్ళగొట్ట దలచుకొన్నాడు. ఏ విధంగా వెళ్ళగొట్టే అవకాశం లేక ఒక చక్కటి పథకము అల్లారు. అధికారులను కూడగట్టుకొని, కాంగ్రెసువారు, కమ్యూనిస్టులు ఈ భూమి మీద కలబడతారు. కొట్లాడుకుంటారు, బ్రీచ్ ఆఫ్ పీస్ అవుతుంది అని సెక్షను 145 పెట్టి భూమిని ఎవ్వరు దున్నుకోకుండా చేశారు. చెప్పడానికి చాలా విచిత్రంగా వుంది. నారు ముదిరిపోతున్నది, నారు ముదిపోతుంది నాట్లు పెట్టుకొనే అవకాశమును వెంటనే కల్పించాలి. కౌలుదార్ల పోలీసు రక్షణ యిచ్చి నాట్లు పెట్టుకొనే అవకాశమును వెంటనే కల్పించాలని కోరుతూ మంత్రిగారిని స్టేటుమెంటు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ యన్. జనార్థనరెడ్డి :— అధ్యక్షా, మిర్యాల గూడా ఆర్. డి. ఓ. 1950 ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంతం, కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టంలోని 38, ఇ, విభాగం క్రింద మిర్యాలగూడా తాలూకా పెద్దదేవపల్లి గ్రామంలోని 366, 382, 390 సర్వే నెంబర్లలో గల 5-12 ఎకరాల మాగాణి భూమిపై సర్వశ్రీ కుంచం వెంకయ్య, కుంచం రామయ్య, గుండికోట వెంకయ్య గార్ల పేరిట 19-1-1976 తేదీన యాజమాన్యపు ధ్రువపత్రాన్ని జారీ చేశారు. దీనిపై శ్రీ ఆర్. ప్రతాపరెడ్డి మరి 8 మంది ఇతరులు కలిసి నల్లగొండ డి.ఆర్.ఓ.కు అప్పీలు చేశారు. ఆయన 11-9-76 తేదిన స్టే ఉత్తరువులు జారీ చేశారు. రక్షిత కౌలుదార్లు అయిన కుంచం వెంకయ్య తదితరులకు 30-6-76 తేదిన ఆర్. ఐ. సదరు భూములను స్వాధీనం చేసినందున నల్లగొండ డి. ఆర్. ఓ. ఇచ్చిన స్టే ఉత్తరములు నిరుపయోగమై పోయినాయి. శ్రీ ఆల్. ప్రతాప రెడ్డి మరో 8 మంది ఇతర పట్టాదార్లు, ఆంధ్రప్రదేశ హైకోర్టులో అప్పీలు దాఖలు చేయగా దానిని హైకోర్టు 20-7-77 తేదీన కొట్టివేసింది.

శ్రీ ఆర్.డి. ఓ. చేసిన 38-ఇ ధ్రువపత్రం ఆధారంగాను, 1976,77 పహాణీలోని నమోదుల ననుసరించి కూడాను శ్రీ కుంచం వెంకయ్య, తదితరులు భూములపై స్వాధీనపు హక్కును కోరుతుండగా, శ్రీ ప్రతాపరెడ్డి నుండి

సదరు భూములను కొనుగోలు చేసినప్పటి నుండి ఆ భూములు స్థిరముగా తమ అధీనంలోనే ఉన్నట్లును, శ్రీ బిక్కంసింగుమరియు తదితరులు వాదిస్తున్నారు. ఆ భూములను తాము అనుభవించుతున్నట్లు పైన తెలియజేసిన సర్వే నెంబర్లలో భూమిని ఎన్నడూవదులుకోలేదని వారు తెలియజేశారు. పెదదేవలపల్లి గ్రామంలో 365,388, 390 సర్వే నెంబర్లలో గల భూమి ముదట్లో మిర్యాలగూడా తాలూకా, బాబుశాయిపేట గ్రామంలోని స్వర్గీయ శ్రీ ఎస్. ఎన్ రెడ్డిగారికి చెందినట్టిదని తెలియజేయబడింది పెదదేవలపల్లి గ్రామంలోని రక్షిత కౌలుదార్లు అయిన కుంచం రాములు, కుంచం సోమయ్య, గండికోట పాపయ్యగారలు ఆ భూములను 1950 లో సాగు చేశారు. తరువాత ఆ భూములను వారు విడిచిపెట్టగా స్వర్గీయ ఎస్. ఎన్. రెడ్డిగారి చిన్న కుమార్డు అయిన శ్రీ ఆర్. ప్రతాపరెడ్డి వాటిని రు. 7,000 ల చొప్పున బిక్కంసింగు, జిలా జీదయ్య, రాకూరు అహ్మద్ తదితరులకు అమ్మివేశారు. భూమిని కొన్న శ్రీ బిక్కంసింగు తదితరులు సివిలు కోర్టుకు వెళ్ళి రక్షిత కౌలుదార్లు అయిన కుంచం వెంకయ్య తదితరులపై మిర్యాలగూడా మునసబు మేజిస్ట్రేటు కోర్టునుండి 16-7-76 తేదిన ఇంజక్షను ఉత్తరువులు పొందారు. ఈ కేసు కోర్టులో ఇంకా పెండింగులో వున్నది.

ఆ పొలాలలో నాట్లు వేయడానికి ఆ రెండు పార్టీలవారు శాంతిభద్రతలను విస్మరించడానికి దీనికోసం ఆ ఇరుపక్షాలవారు కాంగ్రెసు, సి. పి. యం పార్టీల సానుభూతిపరుల సహాయాన్ని పొందుతున్నారని మిర్యాలగూడా పోలీసు సర్కిలు ఇనస్పెక్టరు తెలియజేశారు. పై పరిస్థితుల దృష్ట్యా పోలీసు సర్కిలు ఇనస్పెక్టరు సి.ఆర్.పి.సి.లోని 145 వ విభాగం క్రింద నేరం సంఖ్య 64, 78లో ఒక కేసు రిజిస్టరుచేసి, సి.ఆర్.పి.సి.లోని 145 విభాగం క్రింద సదరు భూములను జప్తు చేయవలసిందని మిర్యాలగూడా ఆర్.డి.ఓ. ను కోరారు. ఈ వివాదం శాంతికి భగం కలిగించగలదని సర్కిలు ఇనస్పెక్టరు యిచ్చిన నివేదికదృష్ట్యా పెద్దదేవలపల్లి గ్రామంలోని 365,382,390 సర్వే నెంబర్లలో గల భూమిని జప్తు చేయడానికి మిర్యాలగూడా తాసిల్దారుకు అధికారమిసూ మిర్యాలగూడా ఆర్. డి. ఓ. సి. ఆర్.పి సి.లోని 145వ విభాగం క్రింద జప్తువారంటు జారీ చేశారు. దానిని బట్టి మిర్యాలగూడా తాసిల్దారు, కుంచం వెంకయ్య, తదితరులనుండి పంచనా తీసుకుని 22-7-78 తేదీన సదరు వివాదంలోని భూములను స్వాధీనపరుచుకున్నారు.

7-8-1978 తేదిన శ్రీ బిక్కంసింగు తదితరులు మిర్యాలగూడా ఆర్.డి ఓ. కార్యాలయంలో వ్రాతపూర్వకమైన స్టేటుమెంటు దాఖలు చేశారు. సి ఆర్.సి.లోని 145వ విభాగం క్రింద ఈ కేసు ప్రస్తుతం విచారణలో ఉన్నది. దీకిని సంబంధించిన పత్రాలలో కూడిన సాక్ష్యానికి, వాద ప్రతివాదాలకోసం 11-9-1978 తేదికి ఇది పోస్టు చేయడం జరిగింది. పోలీసు, రెవెన్యూ అధికార్లు సదరుభూములలో నాట్లు కొనసాగించేందుకు కౌలుదార్లను నిరోధిస్తున్నారని. ఇతరులను ప్రోత్సహిస్తున్నారనడం వాస్తవం కాదని మిర్యాలగూడా ఆర్.డి.ఓ. తెలియచేశారు. ఆ భూమి ప్రస్తుతం ప్రభుత్వ అధీనంలో ఉన్నది. సి.ఆర్.పి.పి. లోని 145వ విభాగం క్రింద ఉత్తరువులు ఉపసంహరించబడేంతవరకు ఎవ్వరూ ఆ భూములలో ప్రవేసించలేరు. సి.ఆర్.పి.సి.లోని 145వ విభాగం క్రింద

ఈ కేసును సముచితమైన కాలపరిమితి లోపల పరిష్కరించగలరని, వాస్తవ యజమానుల అభిమతాలను కాపాడగలనని మిర్యాలగూడా ఆర్ డి.ఓ. వాగ్దానం చేశారు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—నా దగ్గర వున్నది గవర్నమెంటు రికార్డే. ఎక్కడ నుంచి తీసుకురాలేదు. 16 వ కాలములో వారు సేద్యము చేస్తున్నట్లు భూమి వారి స్వాధీనమువున్నట్లు వుంది. పట్టా వుండివారు చేయడం లేదు. ప్రతాప రెడ్డి అని వుంది అధికారులు వ్రాసినంతమాత్రాన ఎట్లాన్యాయం అవుతుంది. కొంగు పట్టిన వారు బలవంతుడు. యన్. యన్. రెడ్డిగారు నిజాం కాలంలో పెద్ద ఉద్యోగముచేసినవారు. కౌలుదారులు చాలా పేదవారు. ఎవరినీ ఇన్ఫ్లుయన్స్ చేయలేరు. ప్రభుత్వము బలహీనవర్గాలకు తోడ్పడుతుందని చెప్పి బలవంతుల పక్షాన నిలబడి వీరిపొట్ట కొట్టడం చాల ఆశ్చర్యంగా వుంది. 1976 లో మున్సిఫ్ కోర్టు ఇంటేరియమ్ స్టే యిచ్చిందన్నారు. తరువాతనే ఆర్. డి. ఓ. తహశీల్దారు అప్పటికే పొజిషన్ యివ్వబడింది అందువల్లనే స్టే అమలు జరుపబడదు ఇదివరకే అనుభవిస్తున్నారని వ్రాశారు. ఇప్పటికి 3 సంవత్సరాలనుంచి అనుభవిస్తున్నారుఅని దాఖాలా వుంది. ఈ విధంగా చెప్పి 14వ తేదిన వాయిదా వుంది అంటే 3 వాయిదాలు గడిచిపోయాయి. వాయిదా మీదా వాయిదా వేశారు. నారు ముదిరేవరకు చేసి నాట్లు పెట్టుకోకుండా చేయడమే వారి ఉద్దేశ్యము. కలెక్టరు స్వయంగా సెప్పెల్ ఎంక్వయిరీ చేయాలని చెప్పండి. ఈ భూమి ఎవరి స్వాధీనములో వుంది కలెక్టరు చెబితే నాకు అభ్యంతరము లేదు.

శ్రీ యన్ జనార్ధనరెడ్డి :—వారు చెప్పిన రక్షిత కౌలుదార్ల మీదా వేరే వారు కోర్టుకు పోయి ఇంజంక్షన్ ఆర్డరు తెచ్చారు. వారు, వీరు ప్రవేశిస్తే లా అండ్ ఆర్డరు ప్రాబ్లమ్ వస్తుందని వెళ్లకుండా చేశారు. 11వ తేదీన పోస్టు చేశామని అన్నారు. 145 సెక్షను ఇస్యూ అయి వుంది. 11వ తేదీ తరువాత వారము రోజులలో కలెక్టరు స్వయముగా వెళ్లి పరిష్కారము చేయాలని చెబుతాను.

శ్రీ పి: గోవర్ధనరెడ్డి :—ఇది ఇనామ్ లాండ్. 38/ఇ/క్రింద యివ్వడానికి వీలులేదు ఇదంతా ఇల్లీగల్‌గా వుంది. రెవెన్యూ అధికారులు కుక్ అప్‌చేశారు. This land cannot be given to anybody... How can it be given under Sec. 38 (n)? There is no case at all, therefore, rgquest the Hon'ble Minister to instruct the Collector to cause a detailed enquiry. Then only action can be taken.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :—ఈ రెండు పార్టీలమధ్య గొడవ అని యిప్పుడు స్పష్టముగా తెలుస్తున్నది.

Calling Attention To Matters of Urgent Public Imoortanee

reg: the fire accident in Marlagunta of Venkatagiri taluk in Nellore District.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, మార్లగుంట ఫైర్ యాక్సిడెంట్ పైన స్టేటుమెంటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—14-8-1978 రాత్రి 11.00 గంటలకు నెల్లూరు జిల్లా, వెంకటగిరి తాలూకా మర్లగుంట గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 64 ఇండ్లు పూర్తిగా కాలిపోయాయి. రెండు ఇళ్లు కొంతవరకు నష్టపోయాయి. మనుష్యులెవరు చనిపోలేదు. 6 పశువులు చనిపోయాయి. ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. 10 మందికి స్వల్పంగా గాయాలు తగిలాయి. మొత్తంమీద ఆస్తినష్టం రూ. 2,13,450 ల వరకు ఉంటుందని అంచనా వేయబడింది. ఈ అగ్ని ప్రమాదంలో 105 చేతిమగ్గాలు కాలిపోయాయి. 16-8-1978 తేదీన జిల్లా కలెక్టరు బాధితులకు రూ. 9,750 ల మొత్తాన్ని మంజూరు చేశారు.

ఈ అగ్ని ప్రమాదంలో నష్టపడినవారు 200 తాడిచెట్లు కొట్టుకుని, తీసుకొని వెళ్ళడానికి అనుమతించబడింది. ఈ సహాయానికి అదనంగా 2 1/2 బస్తాల బియ్యం, 1 బస్తా పప్పు, 1 బస్తా మిరపకాయలు, 12 బస్తాల పాతబట్టలు, 66 ధోవతులు, 65 చీరలు బాధితులకు పంచిపెట్టారు. 16-8-1978 తేదీన నెల్లూరు జిల్లా కలెక్టరు ఈ గ్రామాన్ని సందర్శించి పైన తెలియజేసిన సహాయ కార్యక్రమాలు అన్నిటిని ఏర్పాటు చేశారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—తాడిచెట్లు, తాటి ఆకులు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఫైర్ విక్టమ్స్ అక్కడకు వెడితే వారిని కొట్టారు. వీరికి చూపిన చోట ప్రొటెక్షన్ ఇవ్వలేదు. శృంగవరం అనే గ్రామంలో ఇండ్లు తగులబడిపోయిన వారిని వెళ్ళి కొట్టుకోమంటే వారు వెళ్ళి తన్నులు తిన్నారు. తాటాకు లేదు, తాడిచెట్లు లేవు గాని ఇక్కడ ఇచ్చినట్లు చెబుతున్నారు. టెలిఫోను చేసి సరైన సమాచారం తెలుసుకొని తెల్పుతారా ? సత్యదూరమైన ప్రకటనలు ఎసంబ్లీలో చేయడం మంచిదికాదు. అక్కడ 100 పైచిల్లర మగ్గాలు కాలిపోయాయి. వారికి లోన్ కాని సబ్సిడి కాని ఇవ్వలేదు. వారికి సహాయం వెంటనే చేస్తామని ఇప్పటికైనా హామీ ఇస్తారా ?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—తాడిచెట్లు కొట్టుకపోయారని నేను చెప్పలేదు. అనుమతి ఇచ్చారని చెప్పాను. అక్కడ ఎవరైనా అడ్డగించారని సభ్యులు అక్కడ కలెక్టరు దృష్టికి తీసుకువస్తే వారు చర్య తీసుకొనేవారు, ఇక్కడ ఇప్పుడు చెబుతున్నారు. నేను వెంటనే కలెక్టరును కనుక్కొంటాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వచ్చాను. డివిజనల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చాను. ఇప్పటికీ తాటాకుల్లా లేదు. తాడిచెట్లూలేవు. మగ్గాలు పోయిన వారికి లోన్స్ కాని, సబ్సిడి కాని ఇవ్వలేదు. వారు నిరుద్యోగులుగా వున్నారు. వారి వృత్తి వారికి కల్పించటానికి ఏమి చర్యలు తీసుకుంటారు ?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—తాటాకు విషయంలో కలెక్టరుతో ఫోన్లో మాట్లాడతాను. న్యాయం కలుగచేసి ప్రొటెక్షన్ ఇప్పిస్తాను. మగ్గాల గురించి

అయితే ఫయిర్ యాక్సిడెంట్స్‌కు సంబంధించి కోడ్ వుంది. దానిలో ఏముందో. కలెక్టరుకు స్వయంగా చెప్పి బ్యాంకుల ద్వారా కాని, ఇతరత్రా కాని సహాయం చేయటానికి ప్రయత్నిస్తాను.

2. Reg · The acute famine conditions in Anantapur District.

శ్రీ బి.టి.ఎల్.ఎన్.చౌదరి (అనంతపూర్ :—అధ్యక్షా, ప్రభుత్వ నివేదికను బట్టి అనంతపూర్ జిల్లా మినహా మిగిలిన అన్ని జిల్లాలలో వర్షపాతం ఎక్కువగా పడిందని తెలిసిందే అదే విషయం రెవెన్యూ మంత్రి గారు రేడియోలో కూడా చెప్పారు. ఒకప్రక్క వరదలు అయితే మరోప్రక్క వర్షాలు లేక కరువు కాటకాలు ఏర్పడినాయి. యుద్ధ ప్రాతిపదికపై నిధులు కేటాయించి అనంతపురం జిల్లాను కరువు రాక్షసి కరాళదంష్ట్రిల నుండి రక్షించకపోతే అక్కడి రైతులు, కూలీలు, శ్రామికులు, అందరు అన్నమో రామచంద్రా అంటూ పొరుగు ప్రాంతాలకు వెళ్ళే ప్రమాదం వుంది ఇప్పటికే చాలా మంది వెడుతున్నారు. కనుక వెంటనే ప్రభుత్వం అక్కడ రక్షణ చర్యలు తీసుకోవాలి. శాశ్వత పరిధిలో పథకాలు వేసి వెంటనే చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ కె.వెంకటరామయ్య (గుత్తి):- ధ్యక్షా, ఈమధ్యనే ఎసంబ్లీలో రెయిన్ ఫాల్ డేటా సప్లయి చేయబడింది. 13వ తేది సున్న అని, 14వ తేది ఒక అంగుళం అని, 15వ తేది సున్న అని ఇలా ఇచ్చారు. అనంతపురం జిల్లాలో వర్షాలు లేవు. సర్కారు ప్రాంతంలో అతివృష్టి అయితే ఇక్కడ అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయి. కేంద్రంలో జనతా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రకృతి వికృతిగా మారిపోయిందేమో. అక్కడ త్రాగటానికి నీరు లేదు. పంటలు ఎండిపోయాయి. గుత్తి, తాడిపత్రి, కదిరి, అనంతపురం ప్రాంతాలను మంత్రి బాగారెడ్డిగారు వచ్చి చూశారు. ఒక్కచోట కూడా పంటలేదు. తుంగభద్ర నీరు వదలటానికి పదిహేనవ తేదీని నిర్ణయించారు. 15వ తేదీ లోపు అనర్థం రాబోతుంది కనుక వెంటనే చెరువులకు నీళ్ళు వదిలి, కరువు నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె బి. చెన్నమల్లప్ప (రాయదుర్గం) :—అధ్యక్షా, అనంతపురం జిల్లాలో 75 మిల్లిమీటర్ల వర్షపాతం వుందని మనకు తెలుస్తున్నది. నేను సూపర్‌వైజర్ రాజా హుసేన్‌గారిని అయిదవ తేదీనాడు విచారిస్తే అక్కడ వర్షపాతం లేదన్నారు. నేను కూడా నాలుగైదు గ్రామాలు తిరిగాను అక్కడ చెరువులలో నీరు లేక పంటలు దెబ్బతిన్నాయి. భైరవాన్ని తిప్పలో కొత్త నీరు రాకపోవడంవల్ల పాత నీరు పులుసు అయి నాట్లు పూర్తిగా పాడైనాయి. 6 వేల ఎకరాలలో వేసిన నాట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మెట్ట భూములలో కూడా 25 పర్సెంటు భూములలో విత్తనాలు వేయలేదు. వర్షాలు లేక గ్రౌండ్ వాటర్ కూడా పూర్తిగా ఇంకిపోయి బావులలోకి నీరు రావడం లేదు. ఎక్కడో కొద్దిగా వున్నా ఆ నీటిని తెచ్చుకుందామంటే విద్యుచ్ఛక్తి కొరతగా వుంది.

రాయదుర్గం పట్టణంలో ఒక కుటుంబంలో నలుగురు వుంటే ఒకరిని ప్రత్యేకంగా నీరు తీసుకురావడానికే వినియోగించుకొనే పరిస్థితి వుంది. కొన్నిచోట్ల బోర్స్ వేసినా వాటికి హ్యాండ్స్ లేవు. మిగిలిన చోట్ల బోర్స్ వేయవలసివుంది. రాయదుర్గం ఏరియాలో సుమారు 36 వేల మంది చేనేత కార్మికులు వున్నారు, సిల్కు ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు వున్నారు. వారంతా చాలా బాధ పడుతున్నారు. కనుక అనంతపురం జిల్లాను వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి ప్రత్యేక చర్యలు తక్షణమే తీసుకోవాలని కోరుతున్నాను.

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి): — అనంతపురం జిల్లాలో ఏప్రిల్ నుండి ఆగష్టు వరకు వర్షపాతం 1977లో 395.6 మిల్లీ మీటర్లు ఉండగా ఈ సంవత్సరం అవి 235.1 మిల్లీ మీటర్లు మాత్రమే ఉంది. సామాన్య వర్షపాతం 252.6 మిల్లీ మీటర్లకన్న ఇది తక్కువ. జులై నెలలో సామాన్యంగా పడే వర్షము 53.2 మిల్లీ మీటర్లు కాగా, ఈ సంవత్సరం 71.9 మిల్లీ మీటర్ల వర్షం పడింది. అంటే ఇది సామాన్య వర్షపాతం కన్నా అధికం, దీనివల్ల రైతులు నాట్లు వేసుకొనేటందుకు ఎంతో సహాయం చేకూరింది. అయితే ఆగష్టులో మాత్రం వర్షపాతం తగ్గింది. సామాన్య వర్షపాతం 28.8 మిల్లిమీటర్లు గాక 26-8-1978 వరకు వర్షపాతం మాత్రమే. చిన్నతరహా 45 3 మిల్లీ మీటర్లు నీటి పారుదల, పబ్లిక్ వర్క్సుశాఖ చెరువులలో నీరు లేదు. నీటి పారుదల బావులలో నీటిమట్టం తగ్గుతూవుంది. తుంగభద్ర ఎగువ కాల్వ, భైరవానితిప్ప ప్రాజెక్టుల క్రింద వరి నాట్లు పని చురుకుగా సాగుతున్న రాయదుర్గ తాలూకాలో ఏ చెరువు క్రింద సేద్యం జరగడం లేదని తెలియజేయబడింది. మెట్టపైర్లు ఎండిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయని, పెరగడం లేదని కూడా నివేదించబడింది. వ్యవసాయ కూలీలకు తగినంత పని లేకుండా పోయింది. త్రాగడానికి నీరు దొరకనందున రాయదుర్గం నుండి ప్రజలు వలసపోతున్నారనే సంగతి ఏదీ ఇంతవరకు తెలియలేదు. ఋతు పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నమాట వాస్తవమే. ఈ జిల్లాలో ఉన్న ఒకే ఒక పెద్దతరహా నీటిపారుదల పద్ధతి అయిన తుంగభద్రా ప్రాజెక్టు ఎగువ కాల్వలో తగినంత నీరు కూడ ఉంది.

తుంగభద్ర ప్రాజెక్టు నుండి నీరు 1977 జూలై లగాయతు వదలిపెట్టబడుతుంది: 1978 డిసెంబరు వరకు మాగాణి పంటలకు 15-2-1979 వరకు నీటి పారుదల జరిగే మెట్ట పంటలకు నీరు లభ్యమౌతుంది. వరిమళ్లు వేయబడి' నాట్ల పని చురుకుగా సాగుతున్నది 49,646 ఎకరాల భూమి బాగుచేయబడగా, 33,655 ఎకరాలలో వరి సాగు జరుగుతున్నది.

భైరవనితిప్ప మధ్యతరహా ప్రాజెక్టులలో తగినంత నీరు ఉంది. నీటి పారుదల క్రింద ఉన్న 11,918 ఎకరాలలోను నీరు 9,309 ఎకరాలకు వదల బడుతున్నది.

ప్రస్తుతం, ఆహారధాన్యాల విషయంలోగాని త్రాగేనీటి విషయంలోగాని ఇప్పటివరకు పెద్ద కొరత లేదు.

పట్టణ ప్రాంతాలలోను గ్రామీణ ప్రాంతాలలోను త్రాగే నీటి సరఫరా మెరుగుపరచడానికి అనంతపురం రిగ్గుల సబ్ డివిజన్ అసిస్టెంటు ఇంజనీరు

ఆర్.డబ్ల్యు.ఎస్, వద్ద ఉన్న శాఖాపరమైన 4 రిగ్గులుకాక కాంట్రాక్టు పద్ధతిపై గొట్టపుబావుల త్రవ్వకానికి మరో 14 ప్రయివేటు రిగ్గులను ఉపయోగిస్తున్నారు. పరిస్థితి మెరుగుపడకపోతే, అనావృష్టి పరిస్థితులను ఎదుర్కోవడానికి సహాయక కార్యక్రమాలలో సిద్ధంగా ఉండవలసిందిగా కలెక్టరను ఆదేశించడం జరిగింది. పౌర సరఫరాలు, సహాయక విషయాల కమీషనరుకు 7-9-78 తేదిగల నెం. 1705/యస్/78 ప్రభుత్వ మెమోలో అవసరమైన ఆదేశాలు జారిచేయబడ్డాయి, అని మనవి చేస్తున్నాను. సభ్యుల ఆందోళన నాకు అర్థం అయింది ప్రభుత్వము ద్వారా కలక్టరుకు ఆదేశాలివ్వడం జరుగుతుంది. ఇంకా వర్షం పడుంది అన్నా ఆశ వున్నా పడినా ప్రయోజనం లేదు కొన్ని ప్రాంతాలలో. కాలవలకు నీరు యివ్వాలని వెంకట్రామయ్యగారు అడిగారు, వెంటనే మాట్లాడి ఏమి చేయాలో తప్పకుండా చేసి అవసరమైతే సహాయ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లాకలక్టరుకు ఆదేశాలు యివ్వబడుతాయి. త్రాగేనీటి కొరకు ప్రైవేటు రిగ్స్ పని చేస్తున్నాయి. ఇంకా అవసరమైతే యితర జిల్లాల నుండి డైవర్టు చేస్తాం.

శ్రీ కె. బి. చెన్న మల్లప్ప:— వారి రిపోర్టుతో మేము ఏకీభవించడం లేదు.

శ్రీ ఎస్. నారాయణ రెడ్డి (పెనుకొండ):—అధ్యక్షా, ఇంతవరకు మంత్రి గారు భైరవానితిప్ప, తుంగభద్ర ఎగువ కాలవ వున్న తాలూకాల గురించి చెప్పారు. పెనుకొండ, మడకశిర, కదిరి, ధర్మవరం ప్రాంతాల గురించి చెప్పలేదు. బొత్తిగా ఆ తాలూకాలలో నీరు లేదు. చెరువులు ఎండిపోయాయి. వర్షాలు లేవు. మెట్ట పైరులు నాశనం అయిపోయినవి. సెప్టెంబరులోనే మంచి నీరు లేదు. స్టేటులో ఎక్కువగా వర్షాలు వచ్చిన చోటనే రిగ్స్ పెట్టారు. వాటిని డైవర్టు చేసి మంచి నీరు లేని చోట మంచినీటిని యిప్పించాలి. కరువు అప్పులు కల్పించాలి. భైరవానితిప్ప, తుంగభద్ర కాలవ క్రింద మెట్ట పైరులు యిచ్చినప్పుడు, మిగతా దక్షిణ తాలూకాల గతి ఏమిటి, నీరు లేదు, వర్షం లేదు, ఇవి అన్నీ ఆలోచించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి:—మంత్రిగారి సమాధానం సాధారణంగా నిలువ వున్న సమాధానాలలో చేరినట్లు కనబడుతున్నది. ఎందుకంటే, రిగ్స్ సప్లయి చేశామన్నారు, మా అనంతపురం దౌర్భాగ్యం ఏమిటో గాని చుట్టూ వున్న మూడు జిల్లాలను అనావృష్టి ప్రాంతాలుగా పరిగణించి—మా జిల్లా ఇంకా తీవ్ర స్థాయిలో వుందని కేంద్ర ప్రభుత్వం గుర్తించినప్పటికి—ఆ మూడు జిల్లాలకు 180 మీటర్సు లోతు పోగలిగితే రిగ్స్ మంజూరు చేసి మాకు 50 మీటర్సు వరకు పోయేవి యిచ్చారు. ఇది మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఏ విధముగా నిర్ణయం చేశారు? ప్రైవేటు రిగ్స్ పరిశీలన చేస్తామన్నారు. వేసిన రిగ్స్‌కు ఇంతవరకు గొట్టాలు అమర్చారా? వాటి ద్వారా ఒక చుక్క నీరు అయినా వస్తుందా? ఏ చెరువులో అయినా నీటి చుక్క వుందా? అధికారరీత్యా వచ్చిన నివేదిక చాల శోచనీయంగా వుంది. మెట్ట ప్రాంతాలకు నీరు వదులు తున్నారని చెప్పారు. ఆరు తడి పైరులకు మాత్రం తుంగభద్ర కాలవ క్రింద

అందుబాటులో వుంది వరిసాగుకు ఏ మాత్రం లేదు. మొన్న పంచాయతిరాజ్ మినిస్టరుగారు బాగారెడ్డిగారు మా జిల్లా సందర్శించినప్పుడు, తొమ్మిది తాలూకాలలో పైర్లు మలమల మాడి ఎండిపోయినవి చూచి కంటనీటితో తిరిగిరావడము జరిగింది ఇటువంటి శోచనీయ పరిస్థితి గురించి నివేదికలో ఎందుకు కప్పిపుచ్చారో తెలియడం లేదు. మా నియోజకవర్గములో యీతగడ్డలు చేతపట్టుకొని రైతులు, కూలీ జనం ఎదురై కంటనీరు పెట్టినప్పుడు మేము కంటతడి పెట్టి నిస్సహాయ స్థితిలో వుండినాము. ప్రకృతి వ్యతిరేకంగా పరిణమించినప్పుడు జనాన్ని కాపాడవలసిన కనీస బాధ్యత ప్రభుత్వం మీద వుంది. యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకొని నిధులు కేటాయించాలి. వట్టి వుత్తర్వులు ఏమీ చేయలేవు.

శ్రీ కె. బి. చెన్నమల్లప్ప:— వర్షాలు లేక వేసిన పైరులు అన్ని నాశనం అయిపోయినవి. రిగ్స్‌కు హ్యాండిల్స్ వేయలేదు. దాని పరిస్థితి గురించి చెప్ప లేదు. హెచ్.ఎల్.సి. భైరవానితిప్ప క్రింద నాట్లు పడ్డాయంటున్నారు. రిపోర్ట్సు వారికి ఎలా వచ్చాయో తెలియడం లేదు. నా వెంట ర డి, మీకు అర్థం అవుతుంది. అక్కడి నుండి రిపోర్ట్సు తెప్పించడం యిక్కడ చర డం తప్పు. నేను ఛాంలెజి చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:—మంత్రిగా రు దయచేసి పోవచ్చుకదా.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—వారు వ్యక్తపరచినటువంటి అందోళన తప్పు 11-40a.m అయినది నేను చెప్పడం లేదు కొన్ని రాంగ్ స్టేట్‌మెంట్సు ఉన్నాయని వారు చెబుతున్నారు. ఇంజనీర్లు వర్షం పడలేదని అంటున్నారు. కలెక్టరుగారు ఇంజనీర్లు ఇచ్చిన నివేదికను బట్టి నేను చెబుతున్నాను. మీరు శాటిన్‌ఫై కాలేదంటే తప్ప కుండా నేనుపోతాను.

మిస్టరు స్పీకర్ :— తమరు పోయి చూసి వస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—తప్పకుండా పోతాను. సహాయక చర్యలు తీసుకొంటున్నాము. అప్పుడే కలెక్టరుకు అదేశాలు ఇచ్చాము. రిగ్గులు వస్తై రా కావాలంటే ఇతర జిల్లాలనుంచి డైవర్టు చేస్తామని మనవిచేస్తున్నాను.

re : (3) The need to increase seats in Industrial Training Institute at Chittoor and change of criterion for selection.

శ్రీ ఎస్. వి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు) :—చిత్తూరు ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇనిస్టిట్యూట్‌లో రెండు ప్రోబ్లమ్సు ఉన్నాయి. 1. సీట్లకు సంబంధించి, 2. వారిని సెలక్టు చేసుకునే విధానం గురించి. చిత్తూరు ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇనిస్టిట్యూట్‌లో 132 సీట్సు ఉండగా దాదాపు 4,500 అప్లికేషనులు వచ్చాయి. వారిలో సరిగా సెలక్షను జరగలేదని ఆరోపణ ఉంది. 8వ తరగతిలో వచ్చిన మార్కులను ఆధారంగా తీసుకొని కొన్ని కేటగిరీలకు సెలక్షను చేస్తున్నారు. రేడియో మెకానిజం, ఎలక్ట్రీషియన్ ట్రేడులకు 10వ తరగతిలో వచ్చిన మార్కులను బట్టి తీసుకొంటున్నారు. వాటి పరిస్థితి బాగానే ఉంది. కొన్ని కేటగిరీలకు 8వ తరగతి మార్కులను ఆధారంగా తీసుకొనడ వల్ల ఎక్కువ మార్కులు వేసుకొని రావడం, వచ్చిన మార్కులను దిద్దుకొని రావడం, ఫోర్జరీ చేయడం జరుగుతున్నది. ఒక్కొక్కరు 400, 500 మార్కులు వేసుకొని వస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఆ 8వ తరగతి మార్కులను క్రయిటేరియాగా తీసుకుంటే నిజంగా చదువుకొని, మార్కులు తెచ్చుకొన్నవారికి ఏమాత్రమూ అవకాశం లేకుండా తప్పుడు మార్కులు తెచ్చుకున్నవారు సెలక్టు అయ్యే అవకాశం కల్పిస్తున్నాము. ఇప్పుడు 7వ తరగతికి, 10వ తరగతికి పబ్లిక్ ఎగ్జామినేషన్సు ఉన్నాయి. అందుచేత 7వ తరగతిలో వచ్చిన మార్కులు తీసుకోవాలి లేకపోతే 10వ తరగతిలో ఫెయిల్ అయిన మార్కులు తీసుకున్నా బాగుంటుంది. అలాగ కాకుండా 8వ తరగతి పాసై ఉంటే చాలునని మన ప్రభుత్వం నిర్ణయించింది. 8వ తరగతి పాస్ అయిన తరువాత 10వ తరగతిలో ఫెయిల్ అయిన మార్కులను తీసుకుంటే ఎవరికి ఎక్కువ మార్కులు వస్తాయో తెలిసే అవకాశం ఉంటుంది.

(మిస్టర్ డిప్యూటీ స్పీకరు అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ముఖ్యంగా సీట్ల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావాలి. కొన్ని ట్రేడ్సులో ఒక షిఫ్టు మాత్రమే జరుగుతున్నది. ఆ ట్రేడ్సులో ఇంకొక ఇన్‌స్ట్రక్టరును నియమిస్తే ఇంకొక సెక్షను పెట్టుకునే అవకాశాలు ఉన్నాయి. డ్రాఫ్ట్సు మాన్/సివిల్/యూనిట్, డీజెల్ మెకానిజం, వెల్డర్-ఇటువంటి యూనిట్సుకు అదనంగా ఇంకొక ఇనస్ట్రక్టరును వేస్తే ఇంకొక 100 మందికి అదనంగా అవకాశం కల్పించిన వారం అవుతాము.

రేడియో మెకానిజంలో ఆడవారికి తగిన ప్రాతినిధ్యం లభిస్తున్నది. కాంపోజిట్ మ్యాథ్సు తీసుకున్నవారికి ప్రవేశం ఇవ్వాలనే ఆంక్ష మన ప్రభుత్వంవారు పెట్టారు. అందుచేత ఎక్కువగా ఆడవారు చేరడానికి అవకాశం లేకుండా పోతున్నది. కాబట్టి జనరల్ మాత్స్ వారికి కూడా అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

డ్రాఫ్ట్స్ మాన్ సివిల్ ట్రేడ్ షెడ్యూల్ కాస్ట్ వారికి మాత్రమే ఈ సంవత్సరం కొత్తగా ఓపెన్ చేసారు. అందులో 16 సీట్స్ ఉన్నాయి. దానికి కాంపోజిట్ మార్క్స్ కావాలని పెట్టడంవల్ల ఇద్దరు మాత్రమే వచ్చారు ఇంకొక ఆరుగురు జనరల్ మార్క్సువారు అప్లయి చేసారు. అందుచేత షెడ్యూల్ కాస్ట్ వారికి జనరల్ మార్క్స్ అయినా సరే అవకాశం కల్పించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి: —చిత్తూరు పారిశ్రామిక శిక్షణ సంస్థలోగల 136 సీట్లకు గాను 1978లో సుమారు 5000 అందిన మాట వాస్తవమే. ఉన్నత విద్యార్హతలు గల దరఖాస్తు దారులకు మొదటిగాని ప్రాధాన్యతగని చూపడం ఆచరణీయం కాదు. ఎందువల్లనంటే, ఆ వృత్తి విద్యలకు మాత్రమే అర్హతగలిగి ప్రవేశం కోరే అభ్యర్థులకు అది ఎంతో హానికరంగా ఉంటుంది. ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్న అభ్యర్థులు ఇటు తక్కువ విద్యార్హతలుగల వృత్తి విద్యలకు, అటు ఎక్కువ విద్యార్హతలుగల వృత్తి విద్యలకు రెండింటికి కూడా దరఖాస్తు చేయడానికి అవకాశం ఉంది. ప్రస్తుతం మంజూరు చేయబడిన మొత్తం అభ్యర్థులకు షిఫ్టుల వారీగా శిక్షణ ఇస్తున్నందువల్ల చిత్తూరు పారిశ్రామిక శిక్షణ సంస్థలోని సీట్ల సంఖ్యను తక్షణం పెంచేటందుకు వీలుపడదు. అయితే స్టెనోగ్రాఫర్, డ్రాఫ్ట్స్ మన్/సివిలు/, ఫిట్టర్లులాంటి వృత్తి విద్యలలోను, రేడియో టెలివిజన్ మొదలుగాగల మెకానిక్కు కోర్సులలో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు చెందిన విద్యార్థులు తక్కువగా ఉన్నారు. వారి విషయంలో ప్రత్యేక ఉపాధికల్పన పథకాల కింద ప్రత్యేక పథకాలు రూపొందించబడ తున్నాయి.

ప్రభుత్వం ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకొనేంతవరకు పారిశ్రామిక శిక్షణ సంస్థలలో అడ్మిషన్లను గురించి తుదినిర్ణయం చేయకుండా ఆపి ఉంచాలని ఆదేశించడం జరిగింది.

శ్రీ ఎన్.పి. వెంకటేశ్వర చౌదరి :—ఎక్కువగా చదువుకున్నవారు కూడా ఇందులో అప్లయి చేస్తారు అని మంత్రిగారు చెప్పారు. ఎక్కువగా చదువుకున్న వారికి ఇవ్వకుండా తక్కువ చదువుకున్న వారికి ఇమ్మని అంటే ఉద్యోగాలు లేకుండా బాధపడేవారు ఉన్నారు. 8వ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్ లేదు. ఫోర్జరీచేసి తప్పుడు మార్కులతో అప్లయి చేసిన వారున్నారు. 10వ తరగతి పాసైనవారు నిజమైన సర్టిఫికేటు తెచ్చియిస్తే, వారిని ఎందుకు కన్సిడర్ చేయకూడదు? 10వ తరగతి ఫెయిల్ అయినవారు ఉంటారు. ఇప్పుడు 8వ తరగతిలో 450, 500 మార్కులు వచ్చినట్లు తెచ్చియిస్తున్నారు. వారిని కన్సిడర్ చేయకూడదని మనవి చేస్తున్నాను. ఇంకొక ఇనస్ట్రక్టరును వేసి షిఫ్టు సిస్టం పెడితే బాగుంటుంది. దీనివల్ల ప్రభుత్వానికి ఎక్కువ ఖర్చు కాదు. ఎక్కువ మంది చదువుకొనడానికి అవకాశము వుంటుంది కనుక దీనిని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి:—8వ తరగతి చదువుకున్నవారు తప్పుడు మార్కులు వేసి సీట్లు సంపాదిస్తున్నారని గౌరవ సభ్యులు మనవిచేసారు. అందుకే ప్రభుత్వం

ఒక నిర్ణయం చేసింది. 8వ తరగతి వరకు చదివి ఉండాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఉత్తర్వు ఉంది. 8వ తరగతి వరకు చదవి ఉండాలనే డైరక్షను వల్ల 8వ క్లాసువారిని తీసుకోవాలి. 8వ తరగతికి పబ్లిక్ ఎగ్జామినేషను లేక పోవడంవల్ల నూటికి 90, 95 మార్కులకన్నా తక్కువ రావడం లేదు. అందుకు ప్రభుత్వం ఒక నిర్ణయం చేసింది. 7వ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషను మార్కులు ప్రొడ్యూస్ చేయాలి. 8వ తరగతి మార్కులు ప్రొడ్యూస్ చేయాలి అని నిర్ణయం చేశాము. 7వ తరగతిలో వచ్చిన మార్కుల మీద ఆధారపడి 8వ తరగతి మార్కులు కూడా చూసి దానిమీద నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకు వచ్చిన అప్లికేషనులను రద్దుచేసి కొత్త అప్లికేషనులు కాల్ ఫర్ చేయాలని నిర్ణయం తీసుకుంటున్నాము. అది మీకు పొందరలో తెలుస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్.పి.వెంకటేశ్వర చౌదరి :—ఒక ఇనస్ట్రక్టరును వేస్తే షిఫ్టు సిస్టం పెట్టవచ్చు. ఇద్దరు, ముగ్గురు ఇనస్ట్రక్టర్సును వేస్తే 90, 100 మంది అదనంగా చదువుకునే అవకాశం ఉంటుంది. దీనివల్ల ప్రభుత్వానికి ఎక్కువ డబ్బు ఖర్చు కాదు. కాబట్టి డ్రాఫ్ట్స్‌మన్ మొదలగు కోర్సులకు సెకండు షిఫ్టు పెట్టండి.

శ్రీ జి.వెంకటస్వామి :—సెకండు షిఫ్టు విషయంలో ప్రస్తుతం మంజూరు చేయబడిన మొత్తం అభ్యర్థులకు షిఫ్టులవారీగా శిక్షణ ఇస్తున్నందువల్ల చిత్తూరు పారిశ్రామిక శిక్షణ సంస్థలోని సీట్ల సంఖ్యను తక్షణం పెంచేటందుకు వీలువడదు.

శ్రీ ఎస్.పి.వెంకటేశ్వర చౌదరి :—షిఫ్టు సిస్టం గురించి ఆలోచించండి.

శ్రీ జి.వెంకటస్వామి :—తప్పకుండా ఆలోచన చేస్తాము.

re : (4) Misappropriation and loss of funds in Andhra Pradesh Khadi Board during 1976-78.

11-50 a.m. శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు వ్యవహారాలు అస్తవ్యస్తంగా నడుస్తున్నాయి; ఖాదీబోర్డుకి విపరీతంగా నష్టాలు వచ్చాయని నిధులు దుర్వినియోగం జరిగిందని చెప్పి ఇంతకుముందు అనేక సార్లు పత్రికలలోనూ, శాసన సభలోనూ రావడం జరిగింది. తులసిరామ్ అనే పార్లమెంటు సభ్యులు కూడా దీనిపైన తీవ్రమైన ఆరోపణలు చేస్తూ కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. గత శాసన సభ సమావేశాలలో కూడా ఖాదీబోర్డు నిధులు దుర్వినియోగం అయినట్టు అప్పుడు చెప్పినప్పుడు గౌరవనీయులైన మంత్రిగారు రాష్ట్రంలో ఖాదీబోర్డు అంత చక్కగా పనిచేసే సంస్థ ఇంకొకటి లేదు అని చెప్పారు. మరి ఇటీవల ముఖ్యమంత్రిగారు ఖాదీబోర్డు మీటింగుకు వెళ్ళినప్పుడు 3 1/2 కోట రూపాయలు ఖాదీబోర్డుకి నష్టము వచ్చిందని, కొంత

నిధుల దుర్వినియోగం జరిగిందని కూడా పత్రికలలో వచ్చింది. మరి అది ఎంతవరకు యదార్థమో నాకు తెలియదుగాని పేర్కొనడం జరిగింది. దీని మీద విచారణ సంఘం పెట్టినట్లు కూడా పత్రికలలో వచ్చింది. ఈ నాడు రాష్ట్రంలో ఉన్న ఖాదీ బోర్డు హెడ్ క్వార్టర్స్, ఇటీజ్ ది హెడ్ క్వార్టర్స్ ఆఫ్ కరప్షన్. ఖాదీబోర్డులో సామాన్య మానవుడు ఎవరూ కూడా, చిన్న పరిశ్రమ పెడదామని, విలేజీ ఇండస్ట్రీస్ పెడదామని అప్లికేషన్ పెడదామని వెళ్ళిన వాడు సంతృప్తికరంగా తిరిగి బయటకు వచ్చే ప్రసక్తి లేదు. వారికి డబ్బు ఇవ్వండే, వారికి పెర్సంటేజి ఇవ్వండే అప్లికేషన్ రిలీజ్ చేయడం లేదు. అలా కాకుండా మన సెంట్రల్ గవర్నమెంటు యొక్క ఖాదీ విలేజి ఇండస్ట్రీస్ కమిషన్ దగ్గర వాళ్ళు నో అబ్జక్షన్ సర్టిఫికేట్టు ఇవ్వరు. దానికి కూడా డిలే చేస్తారు. అక్కడ కూడా మళ్ళీ ఆమ్యామ్యాలు తీసుకునే పరిస్థితి ఏర్పాటు అయింది. ఈ పరిస్థితిలో ఈ నాడు ఖాదీబోర్డు చైర్మన్‌గా ఉన్న వ్యక్తి ఇంతకుముందు అప్‌కో చైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా అయన మీద తీవ్రమైన ఆరోపణలు ఉన్నదానిమీద ప్రభుత్వం విచారణ చేయడం కూడా జరిగింది. అలాంటప్పుడు 3 1/2 కోట్ల రూపాయలు నష్టము వచ్చిన తరువాత దానికి ఇంకా అటువంటి వ్యక్తినే బాధ్యుడుగా పెట్టి అతని చేతిలోనే ఈ సంస్థను పెట్టడం సమంజసం కాదు. అందువల్ల ఈ రూ. 3 1/2 కోట్ల నష్టం ఏవిధంగా వచ్చింది దానికి బాధ్యులు ఎవరు, దీంట్లో దుర్వినియోగం ఎంత జరిగింది అసలు నష్టము ఎంత జరిగింది. ఈ వ్యక్తుల వివరాలతో కూడా స్పష్టంగా మంత్రిగారిని ప్రకటన చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ పి. శేషావతారం (గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి):— అధ్యక్షా, వీరు ఇచ్చినటువంటి తీర్మానం మిస్ ఎప్రాప్రియేషన్ లాస్ ఆఫ్ ఫండ్సు ఇన్ ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు ఇది ఖాదీబోర్డు చైర్మన్ మీద ఉండే టటువంటి అభియోగము గురించిగాని, దాని విచారణ సందర్భాలలో గాని దీనిలో ప్రస్తావన లేదు. వారు అడిగింది. —

1976-78 కాలంలో హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ ఖాదీ, గ్రామ పరిశ్రమల మండలిలో రూ. 3.5 కోట్లు దుర్వినియోగ పరచబడి, భారీ నష్టం వాటిల్లిన మాట వాస్తవం కాదు.

1976-78 కాలంలో మంజూరైన సహాయం వివరాలు :

| సంవత్సరం | రుణం (రూపాయలు | గ్రాంటు లక్షలలో) | మొత్తం |
|---|---|---|---|
| 1976-77 | 38.85 | 6.87 | 45.72 |
| 1977-78 | 120.89 | 37.16 | 158.05 |
| మొత్తం | 159.74 | 44.03 | 203.77 |

| మంజూరు చేసిన ఆర్థిక సహాయం ఆరంభం (1957) నుండి 31-3-1976 వరకు | | | తిరిగి వసూలు చేసిన మొత్తం ఆరంభం నుండి 31-3-1976 వరకు | 31-3-1976 నాటికి బకాయి వున్న మొత్తం (రూ. లక్షలలో) (1-4 గడులు) |
|---|---|---|---|---|
| రుణం | గ్రాంటు | మొత్తం (రూ. లక్షలలో) | (రూ. లక్షలలో) | |
| (1) | (2) | (3) | (4) | (5) |
| 350 24 | 89.53 | 439.77 | 125.16 | 350.24-125.16 = 225.08 |

1976-78 కాలంలో వసూలైన మొత్తం రూ. 26.86 లక్షలు.

ఖాదీ మండలి ఇచ్చిన రుణాలు ప్రధానంగా రెండు రకాలు— (1) పెట్టుబడి వ్యయం రుణము (2) నిర్వహణ మూలధనం రుణము. పెట్టుబడి వ్యయం రుణము తాలూకు మొదటి వాయిదా రెండవ సంవత్సరం ఆఖరున చెల్లించాల్సి వుండగా నిర్వహణ మూలధనం రుణము తాలూకు మొదటివాయిదా మూడవ సంవత్సరం ఆఖరున చెల్లించాల్సి వుంటుంది. ఈ పరిస్థితులలో, పెట్టుబడి వ్యయం రుణము క్రింద 1977 మరియు 1978 సంవత్సరాలలో మంజూరైన రుణం మొదటి వాయిదా తిరిగి చెల్లింపు వరుసగా 1979 మరియు 1980 నుండి ప్రారంభమవుతుంది. అదే విధంగా నిర్వహణ మూలధనం రుణము మొదటి వాయిదాను వరుసగా 1980 మరియు 1981 నుండి తిరిగి చెల్లించాల్సి వుంటుంది. అందువల్ల 1976-78 కాలంలో మంజూరు చేసిన లేదా విడుదల చేసిన రుణాల విషయంలో నష్టం వచ్చిందని చెప్పటానికి వీలులేదు. అయినప్పటికి 31-3-1976 నాటికి బకాయి వున్నట్లుగా చూపబడిన రూ. 225.08 లక్షల మొత్తానికి సంబంధించి, తదుపరి వాయిదాలు చెల్లించాల్సిన గడువు వచ్చింది తదుపరి రెండు సంవత్సరాలలో అంటే 1976-77 మరియు 1977-78 సంవత్సరాలలో రూ. 26.86 లక్షలు వసూలైంది

| | |
|---|---|
| 31-3-1976 నాటికి వసూలు కావలసి వున్న వాయిదాలు | ...రూ 144 96 |
| వసూలు చేయాల్సిన గడువు వచ్చిన తదుపరి వాయిదాలు | ... రూ. 31,84 |
| మొత్తం | రూ. 176.80 |
| 1976-78 సంవత్సరాలలో వసూలైన మొత్తం (–) | రూ. 26.86 |
| 31-3-1978 తేదీనాటికి వసూలు కావలసి వున్న వాయిదాలు | రూ. 150.44 |

## PAPERS LAID ON THE TABLE

**Sri V. Nageswara Rao:**—Sir, on behalf of the Minister for Excise, I beg to lay on the Table a copy in each of the followin notifications containing

amendments to the Andhra Pradesh Distillery Rules, 1970 as required under Section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1969:-

1. Memo No. 1047/E1/77-10/Rev /dt. 13-7-1978 published in Rules Supplement to part II of the Andhra Pradesh Gazettee dated 20-7-1978.

2. G O.Ms. No. 1197/Rev. (E)/ dt. 22-9-1977 published at page 557 of the Rules Supplement to Part II of the Andhra Pradesh Gazettee dated 13-10-1977.

Mr. Deputy Speaker:—Papers laid on the Table.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1978-79.

Voting of Demands for grants; Social Welfare: Tribal Welfare; Women and Child Welfare and Tourism.

Sri K V.R S. Padmanabha Raju:—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 36,80,51,000 under Demand No XXVII Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 14,59,54,000 under Demand No. XXVIII Tribal Welfare."

Mr. Deputy Speaker:—Motions moved.

Smt. Roda Maistry;—Sir, I beg to move:

"That the Government be granted a sum of exceeding Rs. 3,09,68,000 under Demand No. XXIX Women and Child Welfare

"That the Government be granted a sum not exceeding Rs, 31,60,000 under Demand No. XLIX Tourism."

Mr. Deputy Speaker:—Motions moved.

Now. the Members may move their Cut motions.

DEMAND XXVII . SOCIAL WELFARE Rs 36,80,51,000

Sri Ch. Rajeswara Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 36,80,51,000/- for Social Welfare by Rs. 100/-

for failure of the department to provide funds for completing the unfinished harijan colonies in the villages of Gantavanipalem, Perantalapalem Kasimkota and Kunchangi villages of Kasimkota Samithi, Anakapalli taluk, Visakhapatnam.

To reduce the allotment of Rs. 36,80,51,000/- for Social Welfare by Rs. 100/-

for not acquiring sites for harijans in the villages of Nagulapalli Meduruparthy villages of Anakapalli taluk, Visakhapatnam district for the past 10 years.

Sri P. Janarahana Reddy :—Sir, I beg to move:

To ruduce the allotment of Rs.36,80,51,100/—for Social Welfare by Rs.100/—

To stress the need to provide intensive training programme to the harijans appearing for competitive examinations.

To reduce the allotment of Rs.36,80,51,000/-for Social Welfare by Rs.100/—

failure of the Government to provide drinking water facilities in the harijanwadas of the state.

To reduce the allotment of Rs.36,80,51.000/-for Social Welfare by Rs.100/—

to stress the need to provide financial assistance to the harijans to build houses on the sitesassigned to them.

To reduce the allotment of Rs.36,80,51,000/- for Social Welfare by Rs.100/—

failure of the Government to provide financial assistance to the village artisans to improve their traditional occupations.

To reduce the allotment of Rs.36,80,51,000/- for Social Welfare by Rs,100/—

mismanagement and malpractices in Goverument Hostels to the deteriment of the inmates.

Sri M. Omkar. ;—Sir, I beg to move

To reduce the allotment of Rs 36,80,51,000/—for Social Welfare by Rs.100/—

:

Since the Government have miserably failed in the matter of land acquition case for harijans at Reballa village of Narsampet taluk, Warangal district where the land was taken and the harijan colony was constructed in 1972—73 but no compensation to the land has been paid so far.

To reduce the allotment of Rs 36,80,51,000/—for Social Welfare by Rs.100/—

Since theGovernment have failed to provide hostel facilities of Boarding and lodging to all poor and needy students of schools and colleges, and for not enhancing the amounts of scholarships and for not providing house-sites and money for house construction to all S. C., S T., B C. and homeless poor persons.

Sri C. Janga Reddy :—Sir, I beg to move:

To reduce the allotment of Rs.36,80,51,000/—for Social Welfare by Rs.100/-

వరంగల్ జిల్లాలో తాడిచెట్లపై ప్రమాద వశాత్తు పడి మరణించిన, వికలాంగులైన వారి కుటుంబాల వారు 30 మందికి ఇంతవరకు ప్రభుత్వం నిర్ణయించిన నష్టం ఇవ్వనందుకు నిరసనగా—

Sri A. Vasudeva Rao :—Sir, I beg to move:

To reduce the allotment of Rs 36,80,51,000/—for Social Welfare by Rs.100/—

ఇండ్ల కొరకు ప్రభుత్వ భూములున్నప్పటికి, ప్రైవేటు భూములు సేకరించటం, మెరక భూములు లభ్యమవుతుండగా పల్లం భూములు సేకరింపబూను హరిజనులను సన్నాకారు రైతుల భూములు సేకరింపబూనుటలో ప్రభుత్వ సూచనలను కూడ అధికారులు ఉల్లంఘించటంలోను నివారించుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి.

To ruduce the allotment of Rs 36,80,51,000/—for SocialWelfare by Rs 100/—

ప్రతి హైస్కూలు వుండిన ప్రాంతంలో ఒక హాస్టలునైనా ఏర్పాటు చేయకపోవుటలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా—

To reduce the allotment of Rs 36,80,51,000/—for Social Welfare by Rs.100/—

అర్హత కలిగిన విద్యార్థుల-దరకు అమలులోవున్న నిబంధనకు లోబడి హాస్టల్సులో ప్రవేశము కల్పించక పోవుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి—

To ruduce the alotment of Rs.36,80,,51,000/—for Social Welfare by Rs.100/—

హరిజనులకు, గిరిజనులకు ఇతర పేద వర్గాలకు ఇండ్ల స్థలములు ఇచ్చిన పిదప కనీసం ఇళ్లు కట్టుకొనుటకు ఇంటికి 500 లైనా ఇవ్వక పోవుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి—

Sri C. Janga Reddy, I beg to moue:

To reduce the allotment of Rs. 36,80,51,000 for Social Welfare Rs. 100/-

వరంగల్ జిల్లా నాగారం, కొత్తగట్టు సింగారం గట్టకానిపర్తి మరియు నీరుకుళ్ల (పర్కాల తాలూకా) ఇండ్ల స్థలము పేర నిరుపేదల భూములను స్వాధీన పరచుకొనుటకు నిరసనగా—

To reduce the allotment of Rs. 36,80,51,000/-for Social Welfare by Rs. 100/-

వరంగల్లు తాలూకా వరంగల్లు జిల్లా ఇల్లందులో బి.సి.లకు ఇండ్ల స్థలములు యివ్వనందుకు నిరసనగా —

To reduce the allotment of Rs. 36,80,51,000/- for Social Welfare by Rs 100/-

వరంగల్లు జిల్లా నాగారం మాదిగ వారిని ఎస్.సి. పర్కాల బి.సి లకు పర్కాల తాలూకాలో 5 సం.ల నుండి కోరినప్పటికి యివ్వనందుకు నిరసనగా —

To reduce the allotment of Rs. 36,80,51,000/- for Social Welfare by Rs. 100/-

వరంగల్లు జిల్లాలోని బి సి. మరియు ఎస్.సి. అర్మకూరు, దామెర మరియు ఊటల హానేరిలో నేటివరకు మరియు వరంగల్లు పట్టణము ఎస్.సీ. బాలికల వసతి గృహమును నెలకొల్పనందునకు నిరసనగా—

To reduce the allotment of Rs. 36,80,51,000/- for Social Welfare by Rs. 100/-

వరంగల్లు జిల్లా మరియు ఆంధ్ర ప్రదేశ్‌లో దరఖాస్తులు పెట్టిన అందరికి వసతి కల్పించనందులకు నిరసనగా—

Sri V Sobhanadreeswara Rao:-Sir, I beg to move.

To reduce the allotment of Rs. 36,80,51,000/- for Social Welfare by Rs. 100/-

because of the failure of the Government in providing only small amount to the welfare or other backward classes.

To reduce the allotment of Rs. 36,80,51,000/- for Social Welfare by Rs. 100/-

for the failure of the Government in setting up of home for the aged and blind in every district head quarters.

To reduce the allotment of Rs. 36,80.51 000/- for Social Welfare by Rs. 100/-

for the failure of the Government to provide necessary amount under' legal aid to poor' programme.

To reduce the allotment of Rs. 36,80,51,000/- for Social Welfare by Rs. 100/-

because of the failure of the Government in providing old age pensions to all the eligible applicants.

Sri A. Venkateswarlu :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 36,80,51,000/- for Social Welfare by Rs. 100/-

for providing inadequate funds for allotment of house sites and construction of houses for scheduled castes, scheduled tribes and back ward classes.

Dr. V. Sivaramakrishna Rao, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 36,80,51,000/- for Social Welfare by Rs. 100/-

for not providing house sites to harijans of Gunlapalli (v) of Badwel taluk, Cuddapah district.

Demand—XXVIII Tribal Welfare Rs. 14,59,54,000/—

Sri P Janardhana Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs 14,59,54,000/— for Tribal Welfare by Rs. 100/—

To criticise the Government for its inaction and inability to check misappropriation of funds of the Girijan Co-operative Corporation.

To reduce the allotment of Rs. 14,59,54,000/— for Tribal Welfare by Rs. 100/—

To impress upon the Government to develop the roads in tribal area.

To reduce the allotment of Rs. 14,59,54,000/— for Tribal Welfare by Rs. 100—

To point out the need to start small industries for the benefit of the tribal people.

To reduce the allotment of Rs. 14,59,54,000/— for Tribal Welfare by Rs. 100/—

To criticise the failure of the Government in provide irrigation facilties in tribal areas,

To reduce the allotment of Rs. 14,59,54,000/— for Tribal Welfare by Rs. 100/—

Failure of the Government to implement the recommendations of the House Committee on Girijan Co-operative Corporation.

Sri M. Omkar:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 14,59,54,000/— for Tribal Welfare by Rs. 100/—

As the Government have not allotted adequate funds for the uplift of the tribals and no protection is given from the exploitation of the land-lords, traders and the corrupt officials.

To reduce the allotment of Rs. 14,59,44,000/— for Tribal Welfaro by Rs. 100/—

As the Government have miserably failed in providing 5 acres of wet or 10 acres of dry land for each tribal family by getting all the former beroon lands excluded from proposed reserved forest and by distributing the surplus land.

Sri Ch. Vittal Reddy, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 14,59,54,000/— for Tribal Welfare by Rs- 100/—

రాష్ట్రములోని నల్లమల ప్రాజెక్టులో వుండే చెంచులకు, సుగాములకు వారు చేసుకునే భూములకు పట్టాలివ్వక, వారు చేసుకునేందుకు పరపతినివ్వక వున్నందున గిరిజనులు బాధలు పడ తూవున్నందుకు నిరసనగా—

To reduce the allotment of Rs, 14,59.54,000/— for Tribal Welfare by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపుర్ తాలూకా కొన్యాలలో హరిజనులకు మరియు వెనుకబడిన వారలకు యిండ్ల స్థలములను గురించి సుమారు 2 సంవత్సరముల క్రిందట అర్జీలు పెట్టుకుంటే ఇంతవరకు యిండ్ల స్థలములు కేటాయించనందుకుగాను నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59,54,000/— for Tribal Welfare by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపూర్ లోని గ్రామం గుమ్మడదలలో హరిజన సంక్షేమ హాస్టల్ నిర్మాణము చేసి సుమారు 2 సంవత్సరములు అయినప్పటికి విద్యార్థులకు యింతవరకు నివాస సౌకర్యము కల్గించనందుకు గాను నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59,54,000/— for Tribal Welfare by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలోని గ్రామం చిలపుచెడ్ లో హరిజనుల యిండ్ల స్థలములను గురించి కోరిన భూమిని కాకుండా వేరే భూమి లంచాలు తీసుకొని (ప్రభుత్వపు ఉద్యోగులు) కేటాయించినందుకు నిరసనగా—

To reduce the allotment of Rs, 14,59,54,000/- for Tribal Welfare by Rs. 100/-

మెదక్ జిల్లా, నర్సాపూర్ లోని గ్రామం కొంతాన్ పల్లిలో హరిజనులకు యిండ్ల స్థలములు కేటాయించనందుకుగాను నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59,54,000/- for Tribal Welfare by Rs, 100/

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలోని గ్రామం దొంతిలో యిండ్ల స్థలములేని హరిజనులు అత్యవసర పరిస్థితిలో 20 అంశాల క్రిందట యిండ్ల స్థలములను గురించి అర్జీలు పెట్టుకుంటె ఇంతవరకు కేటాయించనందుకుగాను నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59,54,000/- for Tribal Welfare by Rs 100/-

మెదక్ జిల్లా, నర్సాపూర్ తాలూకాలోని గ్రామం దొమర్గు హరిజనులు యిండ్ల స్థలములను కోరితే ఇంతవరకు యిండ్ల స్థలములు కేటాయించుటలో విఫలమైనందుకుగాను నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59,54,000/- for Tribal Welfare by Rs. 100/-

మెదక్ జిల్లాలో గిరిజన హాస్టల్ మరియు సాధన హరిజన సంక్షేమశాఖ హాస్టలులో వున్న విద్యార్థులకు భోజన సౌకర్యములు క్రమంగా కల్పించుటంలేదు. కేటాయించిన డబ్బులు కూడ దుర్వినియోగము జరుగుతున్నవి. అధికారులపై చర్యలు తీసుకోనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59,54,000/- for Tribal Welfare by Rs. 100/-

సోషల్ వెల్‌ఫేర్ మరియు ట్రైబల్ వెలిఫేర్ అభివృద్ధి కార్యక్రమం అనగా హాస్టల్ ప్రారంభించుటకు యిండ్ల స్థలము ఉచితముగా ఇవ్వటానికి, హాస్టల్ విద్యార్థులకు అదనపు సౌకర్యములకు అవసంగ డబ్బులు కేటాయించనందుకుగాను నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59,54,000/- for Tribal Welfare by Rs. 100/-

మెదకుజిల్లా నర్సాపూర్ తాలూకాలోని గ్రామం కోడిపల్లి వెనుకబడిన హాస్టల్ మంజూరు ఇవ్వడానికి పలుసార్లు పుత్తరాలు వ్రాసినప్పటికిన్ని హాస్టల్ ప్రారంభించుటకు ఆదేశాలు ఇవ్వని పర్యవసానంగావిద్యార్థులు ఆందోళన చెందుతున్నందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59,54,000/- for Tribal Welfare by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలోని గ్రామం గిరిజన హాస్టల్‌ను గురించి పలుసార్లు లెటరులు వ్రాసినప్పటికిన్ని ఇంతవరకు హాస్టల్ యిస్తున్నట్లుగా ప్రకటించని పర్యవసానం గిరిజన విద్యార్థులు; ఆందోళన చెందుతున్నందుకుగాను, నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59,54,000/- for Tribal Welfare by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలో దౌల్తాబాదులో హరిజన సంక్షేమ హాస్టల్ ప్రారంభించి సుమారు 2-3 సంవత్సరములు అయినది. కాని విద్యార్థులకు

నివసించటానికి స్థలము సరిపడటం లేదు. సౌకర్యము లేదు. కావున హాస్టల్ యొక్క భవన నిర్మాణము ప్రారంభించుటకు అవసరమైన డబ్బులు కేటాయించనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59.54,000/- for Tribal Welfare by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూక హెడ్ క్వార్టర్సులో వున్న గిరిజనుల మరియు సంక్షేమశాఖ హాస్టలులో సీట్లు పెంచుటకు వుత్తరములు వ్రాసినా చర్యలు తీసుకొనటానికి నిరాకరించి నందుకుగాను నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59,54.000 for Tribal Welfare by Rs. 100/-

మెదక్ జిల్లా, నర్సాపూర్ తాలూకాలోని రెడ్డిఖాన్పూర్ చీకుమదుర లింగాపూర్, ఫైజాబాదు కుక్కట్లవల్లి, వెంకటాపూర్ మొదలగు గ్రామాదులలో హరిజనులు యిండ్ల స్థలములను గురించి 20 అంశాల క్రింద అర్జీలు, పెట్టుకుంటే ఇంత వరకు యిండ్ల స్థలములను చూపించనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59.54,000/—for Tribal Welfare by Rs. 100/—

రాష్ట్రంలో ఇంతవరకు జరిగిన అవకతవకలు దుర్వినియోగం అవినీతి అపహరణల గురించి జరిగిన కేసులను పరిశీలించి చర్యలు తీసుకొనుటకు ప్రజా ప్రతినిధులలో కమిటి వేయటానికి చర్యలు తీసుకోనందుకుగాను నిరసనగా—

To reduce the allotment of Rs. 14,59,54,000/—for Tribal Welfare by Rs. 100/—

రాష్ట్రములో జిల్లా వెల్ఫేర్ అధికారుల యొక్క కార్యక్రమములో అవకతవకలు మరియు దుర్వినియోగము దుబారా జరుగుతున్నందున ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడానికి ప్రత్యేక ప్రజాప్రతినిధులతో కమిటి వేయటానికి చర్యలు తీసుకోనందుకు నిరసనగా—

## DEMAND-XXIX WOMEN AND CHILD WELFARE Rs.3,09,68,000/-

Sri M. Omkar.—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,09.68,000/— for Women and Child Welfare by Rs. 100/—

For not making suitable enactments enabling the women to have equal rights in property, equal wage rates, equal opportunities in the employment and adequate maternity facilities in the rural and urban areas.

## DEMAND—XLIX TORISM Rs.31,60,000/—

Sri C. Janga Reddy.—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 31,60,000/— for Tourism by Rs. 100/-

నాగార్జున సాగర్‌లో వున్న రెండు టూరిస్టు వాహనములు పనిచేయడము లేనందుకు నిరసనముగా—

Mr. Deputy Speaker.—Cut motions moved

## NON-OFFICIAL RESOLUTIONS

re:—Printing and publishing of Bus Time Table for each bus Depot 12-00Noon

శ్రీ బి.మళ్ళీశ్వర్ రావు :— నేను ప్రతిపాదించిన తీర్మానం మీద ఇదివరకే చర్చించడం జరిగింది. ఇది చాలా అవసరమైంది. బడి పిల్లలకు గాని, ప్రజలకు కాని సరైన పద్ధతిలో బస్సులు నడపడంలేదు. డిపోలలో బస్సులు బ్రేక్ డౌన్ అయినందువల్ల, కండక్టర్లు డ్రయివర్లు సరైన టైముకు రానందువల్ల, టైమ్ టేబుల్ లేనందువల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. అందువల్ల ఈ తీర్మానమును ఆమోదించమని మంత్రిగారిని కోరుతున్నాను.

రవాణాశాఖ మంత్రి (శ్రీ ఎ. వెంగళరెడ్డి ):—అది ఎప్పుడో ఆమోదించబడింది. వారు అడిగినట్లు టైమ్ టేబిల్సు పబ్లిష్ చేస్తునే ఉన్నారు. డిపోవైజ్ కాకుండా డిస్ట్రిక్ట్‌వైజ్ టైమ్ టేబుల్సు ఉన్నాయి. 3 కేటగిరీల టైమ్‌టేబుల్స్ ఉన్నాయి. లాంగ్ డిస్టెన్స్ టైమ్‌టేబుల్స్ క్రింద డిస్ట్రిక్టు టు డిస్ట్రిక్టు, డిస్ట్రిక్టు టు కేపిటల్, డిస్ట్రిక్టు అండ్ కేపిటల్ నుండి ఇంపార్టెంట్ పిలిగ్రిమ్ సెంటర్సుకు ఒకటి, ట్విన్ సిటీస్‌కు సిటీ సర్వీసుకు ఒకటి, అదర్ సర్వీసెస్‌కు డిస్ట్రిక్టువైజ్ ఒకటి ఉన్నాయి. ఆల్‌రడీ దే ఆర్ ఇన్ వోగ్.

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ :— టైమ్‌టేబిల్స్ పెట్టారు మంచిదే. రైల్వేలలో లాగా ఎడ్వాన్సు రిజర్వేషన్ కూడా పెడితే చాలా సౌకర్యంగా ఉంటుంది. లేకపోతే,బస్సు రాగానే పరుగెత్తడం, కాస్త డీసెంట్ పీపుల్‌కు ఎవరికి దొరకడం లేదు. అసలు ఆ బస్సులో వెళతామో లేదో కూడా తెలియడం లేదు. అందుచేత ఎడ్వాన్సు రిజర్వేషన్ పెడితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

శ్రీ బి. నిరంజన రావు :—మంత్రిగారు టైమ్‌టేబిల్స్ అమలులో ఉన్నాయన్నారు. నేను ఒక టైమ్‌టేబిల్ 6 సంవత్సరాల క్రిందట చూసాను. ఈ 6 సంవత్సరాల తరువాత టైమ్‌టేబిల్ అడిగితే వేయడం లేదని చెప్పారు. బహుశః వారు ఇచ్చిన సమాచారం ఏదో క్రిందివారు చేసిన పొరపాటును బట్టి వేస్తున్నారని చెప్పి ఉండవచ్చు. అది వేయడం లేదు. టైమ్‌టేబిల్ అంటూ ఉంటే కనీసం ఏ బస్సు ఎప్పుడు బయలుదేరేది ఎప్పుడు వచ్చేది తెలుస్తుంది. టైమ్‌టేబిల్ ఉన్నా జరిగే ఆలస్యం జరుగుతూనే ఉంటుందనుకోండి. టైమ్‌టేబిల్ ఉందని మంత్రిగారు చెబుతున్నారు. అది వారికి సప్లయి చేసి ఉంటారు. నేను ఒక సూచన చేస్తున్నాను, రైల్వేలలో ఏప్రిల్ 1 నుంచి అక్టోబరు వరకు ఒక టైమ్‌టేబిల్ ఉంటుంది. నవంబరులో మళ్ళీ మారుస్తూ ఉంటారు. బస్సు టైమ్‌టేబిల్ కనీసం సంవత్సరానికి

ఒకసారైన వేస్తే బాగుంటుంది. వాటిని చార్జీ తీసుకొని శాసన సభ్యులకు సప్లయి చేస్తే ప్రతిసారి బస్సు టైమ్‌టేబిల్ చేస్తున్నట్లు తెలుస్తుంది.

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—అళ్వార్ దాస్‌గారు అన్నట్లు ఎడ్వాన్సు రిజర్వేషన్ ఇప్పుడు ఉన్నది. కానీ అన్ని బస్సులకు ఉందా లేదా అనే వివరాలు నా దగ్గర ఇప్పుడు లేవు. ఇంపార్టెంటు సెంటర్సుకు మాత్రం ఉంది ఫేమ్ ఇంపార్టెంటు సెంటర్సు టు ఇంపార్టెంట్ సెంటర్సు, సూపర్ డీలక్సులకు, సూపర్ ఎక్స్‌ప్రెస్‌లకు ఉంది నిరంజనరావుగారు చెప్పినట్లు 1978లో ఇది పబ్లిష్ అయింది. వారు అడిగినట్లు కాపీస్ సప్లయి చేస్తాము. డబ్బులు ముందే పంపిస్తే బాగుంటుందనుకుంటున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య .—ఇప్పుడు వారి దగ్గర కాపీ ఉందికదా, శాసనసభ్యులందరికి కాపీలు యివ్వవచ్చు. ఆ తరువాత అమ్మకానికి షాపులలో పెట్టాలి. టైమ్ టేబిల్ చూసుకుంటే ఏమి లాభం, అసలు టైమ్ ప్రకారం బస్సులు నడుస్తున్నాయా అన్నది ముఖ్యం. అదీ అసలు ప్రధానమైన విషయం.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—కొన్ని బస్సు స్టేషనులలో కొంతమంది గ్రుడ్డివారిని పెట్టి వారు ఈ బస్సు టైములు చెబుతూ ఉండడం జరుగుతున్నది. ఇది చాలా మంచి పద్ధతే కాని కొన్నిచోట్ల ఆ ఏర్పాటు తీసివేస్తున్నారు. మంత్రిగారు ఈ విషయం ఆలోచించి అలా అంధులకు ఈ అవకాశం కల్పించి ఈ సౌకర్యం కొనసాగేట్లు చూస్తారా? దీనివల్ల వారికి ఉపాధి కలిగించినట్లు అవుతుంది, ప్రయాణికులకు కావలసిన సమాచారం తెలుసుకొని సౌకర్యంగా ఉంటుంది

శ్రీ ఎ. వెంగళరెడ్డి — ఇంపార్టెంటు సెంటర్సులో ఎక్కడైతే ఎనౌన్సర్సు ఉన్నారో చాలాచోట్ల గ్రుడ్డివారు వచ్చినవారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఎనౌన్స్‌మెంట్స్ చేసే అన్ని స్టేషన్సులో ఉన్నవారిని తీసివేయకుండా చూస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య :— 3 శాతం రిజర్వేషన్ వారికి ఉంది. దాని ప్రకారం గ్రుడ్డివారిని ఎప్పాయింట్ చేయండి.

శ్రీ ఎ. వెంగళరెడ్డి .— అది లేకుండా కూడా ఆలాంటివారు ఎవరైన ఉంటే అప్పాయింట్ చేస్తున్నాము.

Mr. Deputy Speaker.—Since the Minister has already promised to look into the matter, are you going to withdraw your Resolution?

Sri B. Machendra Rao.—Yes Sir. I am not pressing my Resolution.

Mr Deputy Speaker -The Resolution is not pressed.

The question is:

"That leave be granted to withdraw the Non-Official Resolution which reads as follows;

"That this House recommends to the Government to print and publish Bus Time Table for each Bus Depot covering all Buses plying within its jurisdiction, for each district for the buses from the district headquarter to Hyderabad, other district headquarters, and all Taluk headquarters, pilgrim and other im ortant centres and for the State for the buses from Hyderabad to all district headquarters, pilgrim and other important places in the State."

The Motion was adopted, and the Resolution was withdrawn.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—రిజల్యూషన్స్ మూవ్ చేయవలసిన సభ్యులు లేనందున 4వ రిజల్యూషన్ తీసుకుందాము.

re: (2) Empowering the State Government to control the Central University at Hyderabad.

Sri Paladugu Venkata Rao:-Sir, I beg to move: "This House recommends to the State Govt. to take up with the Central Govt. the question of empowering the State Govt. to exercise effective control over the academic and administrative affairs of the Central University established at Hyderabad under the Six "Point Formula."

Mr. Dy. Speaker: Resolution moved.

శ్రీ పి. వెంకటరావు :—మన రాష్ట్రంలో బాగా ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉన్నాకూడా మనకు ఉన్న యూనివర్శిటీలు చాలవని ఎంప్లాయిమెంట్ వసతులు చాలవని, కొత్త కొత్త కోర్సులు పెట్టడం జరగలేదని ఉద్యమం జరిగిన తరువాత వచ్చిన 6 సూత్రాల పథకం క్రింద ఆనాడు సెంట్రల్ గవర్నమెంట్ ఒక ఎగ్రిమెంట్‌కు వచ్చి అన్ని పక్షాలకు అనుకూలంగా ఒక ఎగ్రిమెంట్‌కు రావడం జరిగింది దాని ప్రకారంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అసమానతలను తగ్గించడం కోసం ఉపాధి, విద్యావంతులు పెంపొందించడం కోసం, ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న యూనివర్శిటీలు కాకుండా సెంట్రల్ గవర్నమెంట్ యూనివర్శిటీ ఒకటి ఇక్కడ హైదరాబాదులో మూడు ప్రాంతాలకు కలిపిపెట్టి విద్యా సౌకర్యం పెంపొందించడానికి నిర్ణయించబడింది. ఏ ఇబ్బందులు లేకుండా మన రాష్ట్రానికి ఉపయోగపడుతుందని హైదరాబాదులో ఉన్నవారు, బయటనుంచి హైదరాబాదు వచ్చి చదువుకొనే వారికి కూడా ఇబ్బంది పడవలసిన అవసరం లేదనే హామీతో డబ్బు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం ఇక్కడ సెంట్రల్ యూనివర్శిటీని స్థాపించడం జరిగింది. మన రాష్ట్రంలో సెంట్రల్ యూనివర్శిటీ ఏ భావముతో వచ్చిందో అన్నప్పుడు అది రాష్ట్రంలోని మూడు ప్రాంతాలకు ఉన్నటువంటి అభిప్రాయాలను సమీకరించుకొనడానికి మనము పూనుకున్నామో, ఏదయితే మనము కోరుకున్నామో అన్నది చూస్తే అది ఈరోజున అసలు వచ్చిన పద్ధతిలోనే తప్పుగా వచ్చిందని మనము ఆలోచించవలసిన అవసరం ఆసన్నమయిందని నేను మనవి చేస్తున్నాను. అనేకసార్లు ఈ యూనివర్శిటీ గురించి ఇది మన రాష్ట్ర అభిప్రాయాలకు, అవసరాలకు అనుగుణ్యంగా

నడుస్తున్నదా లేదా, దీనికి ఎంత డబ్బు అవుతోంది అని ఈసభలోను, కౌన్సిలులోను ప్రశ్నలు వేస్తే సమాధానం రాబట్టడానికి వీలులేదనే మాట చెప్పడం జరిగింది. ఇది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యములో ఉంది, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రాలేదు కాబట్టి ఈ సెంట్రల్ యూనివర్శిటీ గురించి మనకు మాట్లాడడానికి ఏరకమైన నిర్ణయాలు లేవు, మనకు అధికారం లేదని ఆ రోజున విద్యామంత్రిగారు, ముఖ్య మంత్రిగారు చెప్పడం జరిగింది. దీనివల్ల జరిగింది ఏమిటంటే అక్కడ ఉన్నటు వంటి వైస్-ఛాన్సలర్ గారు ఆయన రాజ్యాన్ని స్థాపించుకోవడం జరిగింది. మన రాష్ట్రానికి సంబంధించిన యూనివర్శిటీ, అనేక త్యాగాలు చేసిన తరువాత వచ్చిన యూనివర్శిటీ అసలు పర్పస్ సెర్వ్ కాకుండా ఇది వృథా అయిపోతోందని నేను ముఖ్యముగా మనవి చేస్తున్నాను. ఈ యూనివర్శిటీ స్థాపనతో మనకు సంబంధము లేదు అంటే కరెంటు దగ్గరనుంచి, ఇక్కడ ఉన్న సరోజినీ దేవి తాలూకు బిల్డింగు ఇవ్వడం, ఇక్కడ అన్ని విషయాలలోను వారితో సహకరించి, అన్ని సదుపా యాలు మనము వారికి ఇవ్వడము జరిగింది. మనము ఆ సదుపాయాలు కలుగచేసినది ఈరోజున పంజాబు, తమిళనాడు, బెంగాల్ రాష్ట్రాల నుంచి వచ్చిన మనుష్యులకు ఈ యూనివర్శిటీలో ప్రాతినిధ్యం, సౌకర్యాలు కల్పించ డానికి మనము ఆరోజున దీనిని కోరుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఆ రోజున సెంట్రల్ యూనివర్శిటీ ఇస్తామని అన్నప్పటికి అందరిని ఇక్కడ తృప్తి పరచడం జరగలేదు. ఇక్కడ తృప్తి పరచినది వీరియొక్క అవసరాలకు అనుగుణ్యంగా నడుస్తుందని సెంట్రల్ యూనివర్శిటీ ఇచ్చి, ఎడ్మినిస్ట్రేటివ్‌గా అకెడమిక్‌గా, ఏ రకమైనటువంటి కంట్రోలు రాష్ట్రానికి లేకుండా చేసి బొమ్మ చూపించి నాట్యం చేయించాలనే వ్యవహారం కేంద్ర ప్రభుత్వం చేస్తూ ఉందని మీకు నేను మనవి చేస్తున్నాను. ఇది సాగడానికి వీలులేదు. రాష్ట్రానికి ఇది కావాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చి మరల చేతిలో పెట్టినట్లు పెట్టి తాళాలు మాత్రము తన చేతిలో పెట్టుకొని ఈ రాష్ట్ర పరిపాలనలో గాని, ఎకడమిక్ వాల్యూస్‌లో గాని రాష్ట్రా నికి స్టే లేకుండా చేయడం సమంజసమైన విషయం కాదు. ఆ రకంగా ఇక్కడ ఉన్న ప్రజల యొక్క అవసరాలను కాదన్నట్లు అవుతుందని మీకు నేను మనవి చేస్తున్నాను. ఈ సెంట్రల్ యూనవర్శిటీ ఉన్న తరువాత మీకు నేను కొన్ని విషయాలు మనవి చేయకతప్పదు. ఇక్కడ యూనివర్శిటీలో ఉండే పోస్టులకు ఈ రాష్ట్రములో క్వాలిఫైడు ప్రొఫెసర్సు లభ్యము కాక హయ్యస్టు క్వాలిఫి కేషన్సు ఉన్న వారు కావాలంటే బయటనుంచి తెచ్చుకుంటే దానికి అర్థము ఉంది. ఇక్కడ ఈ యూనివర్శిటీలో ఒక తెలుగు డిపార్టుమెంట్‌లో ఒక్కరే ఈ రాష్ట్రా నికి చెందిన వారు తప్ప మిగతా అన్ని సబ్జక్టులలోను పరాయి రాష్ట్రముల నుండి తీసుకువచ్చిన వారే ఉన్నారు. ఈ సెంట్రల్ యూనివర్శిటీ మూలంగా ఇక్కడ స్పిరిట్‌ని స్టూడెంట్సులో రెయిజ్ చేసి ఈ రాష్ట్రానికి ఉపయోగపడేటట్లు చేయ వలసిన అవసరం వచ్చిందని ఈ యూనివర్శిటీవల్ల మన రాష్ట్రంలోని మూడు యూనివర్శిటీలలో న్యూ ఎకడమిక్ లైను డెవలప్ చేసి తీసుకురావలసిన అవ సరాన్ని ఇక్కడ ఉన్నటువంటి వైస్‌ఛాన్సలర్ ఏదో చేస్తారని అనుకుంటే ఆయన ఈ రాష్ట్ర అవసరాలకు కాకుండా పరాయి రాష్ట్రాల యొక్క అవసరాలను

తీర్చడం కోసం మన ఉద్యమాన్ని ఆసరా చేసుకొని ఈ యూనివర్సిటీని ఉపయోగించుకోవడం జరుగుతోంది. ఇది కొనసాగడానికి వీలులేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు సెంట్రల్ యూనివర్శిటీలో ఎకడమిక్ సబ్జక్ట్సులో బాగా అనుభవం సంపాదించినటువంటి యమ్. ఫిల్ ప్రొఫెసర్స్‌ను తెస్తున్నారు. ఈ వేళ ఆంధ్ర యూనివర్శిటీలో, ఉస్మానియా యూనివర్శిటీలో, అన్ని సబ్జక్టులలోను క్వాలిఫికేషన్స్ ఉన్న వారిని అప్పాయింటు చేసుకోడానికి వీలులేకపోతోంది. ఆఖరుకు లోయస్టు కేడర్ పోస్టులకు మామూలుగా లోకల్ వారికి ఇవ్వాలన్న విషయం ఉంది. ప్యూను పోస్టులకు కూడా పంజాబు మొదలైన ఒయట రాష్ట్రాలనుంచి తీసుకొని అప్పాయింటు చేయడం జరుగుతోంది. ఇక్కడ ఉన్నటువంటి ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజితో సంబంధము లేకుండా చివరకు డెయిలీ వేజెస్ పోస్టులకు కూడా పంజాబు నుంచి రప్పించి ఇక్కడ అప్పాయింటు చేస్తూ ఉంటే మనము కళ్లప్పగించి చూస్తున్నాము. ఈ రకంగా జరుగుతోందని మనవి చేస్తున్నాను.

ఇందులో జరుగుతున్న కరప్షను విషయము చూస్తే. ఇది పెట్టి ఇంకా మూడు సంవత్సరాలు కాలేదు, దీనియొక్క ఫలితాలు రాష్ట్రానికి రాలేదు, చాలా ఉంది. మన రాష్ట్రానికి ఏ విషయంలో, ఏ సబ్జక్టులోను కంట్రోలు లేదు. లైబ్రరీ బుక్స్ విషయంలో తీసుకుంటె అమెరికా నుండి లైబ్రరీకి బుక్స్ తీసుకు వస్తున్నారు. అమెరికాలోని సెకండ్ హేండు బుక్‌షాపు నుంచి తెప్పిస్తున్నారు. ఇక్కడ లోకల్‌గా ఉండే బుక్ షాప్స్ వారిని కన్‌సల్టు చేశారా అంటే లేదు. లోకల్‌గా ఉన్న వారు టెండర్స్ పెడితే ఈయన ఇంకా వేరే విషయాలు మాట్లాడడం జరుగుతోంది, ఆయన ఈ రకంగా ఒక సామ్రాజ్యాన్ని సృష్టించుకొని ఇక్కడి వారి అవసరాలకు అనుగుణ్యంగా కాకుండా ఆయన స్వార్థము కూడా ఉపయోగించుకుంటూ ఒక ఏజన్సీ తయారు చేసుకుంటున్నారు. ఇది కొనసాగడానికి వీలులేదు. ఆంధ్ర ఉద్యమం తరువాత వచ్చిన ఈ యూనివర్శిటీని ప్రభుత్వం ఈ రకంగా ఉదాసీనతతో వ్యవహరించడానికి వీలులేదు. కేంద్రప్రభుత్వంతో మాట్లాడి ఎకడమిక్ వాల్యూస్, ఎడ్మినిస్ట్రేటివ్ ఏస్పెక్టు ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పు చేతల్లో ఉండి ఈ రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుగుణ్యంగా ఉపయోగపడేటట్లు ఈ సెంట్రల్ యూనివర్శిటీని మన పరిధిలోకి తీసుకు రావాలని నేను కోరుతున్నాను. దీనిని మన శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం కోరేలా సహాయం చేయవలసినదిగా నేను కోరుతున్నాను.

శ్రీ బి. నిరంజనరావు: అధ్యక్షా, నేను మిత్రుడు వెంకటరావుగారు పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను ఎందుకంటే మనకు తెలుసు. మన దౌర్భాగ్య పరిస్థితుల వల్ల రెండు ఉద్యమాలు వచ్చి, ఈ విద్యకు సంబంధించినంత వరకు ప్రధానంగా ఈ హైదరాబాదులో ఉంటున్న వారికి విద్యా సౌకర్యాలు కల్గించాలనే దృక్పథముతోనే ఆరుసూత్రాల పథకం క్రింద ప్రధానంగా అప్పుడు ప్రధానిగా ఉన్న శ్రీమతి ఇందిరా గాంధీగారి హయాములో ఈ సెంట్రల్ యూనివర్శిటీ ఏర్పడింది. అయితే దీనికి కావలసిన యావత్తు సొమ్ము కూడా

కేంద్రం భరిస్తుంది. మరి ఆ సందర్భములో వారి ఎడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు ఉండే దానికి ఎవరికి అభ్యంతరము ఉండకపోవచ్చు కాని మరి అసలు ఆంధ్ర, తెలంగాణా రాయలసీమ ప్రాంతాలకని ఉద్దేశింపబడిన ఈ యూనివర్సిటీలో ఒక్కొక్క బ్రాంచిలో, డిపార్టుమెంటులో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారో వారు ఏ ప్రాంతానికి చెందిన వారో అనేటటువంటి విషయంలో మన రాష్ట్రంలో హయ్యస్టు ఫోరమ్ అయిన మన శాసనసభకు తెలియకుండా అది ఏదో మనకు సంబంధము లేని సంస్థగా ఉండడం చాలా శోచనీయం. హైదరాబాదులో పోలీసు అకాడమీ కూడా ఉంది. అది కూడా కేంద్రం ఆధ్వర్యములోనే వుంది. కాని దాని విషయాలు తెలుసుకోవాలని మనము కోరేది ఇక్కడి విద్యార్థులకు, ఇక్కడి ప్రజలకు. వారి అభివృద్ధికి తోడ్పడేటువంటి ఈ సంస్థ యొక్క పరిపాలన, అక్కడ ఉన్నటువంటి విద్యా ప్రమాణాల గురించి, అక్కడ ఉన్నటువంటి ఉద్యోగాలలో స్థానికులు ఎంతమంది ఉన్నారు, స్థానికులకు ఉద్యోగావకాశాలు గురించి మాత్రమే. అందుచేత కేంద్రము డబ్బు ఇస్తున్నా, అంత మాత్రాన కేంద్రానికి మాత్రమే అన్ని విషయాలు తెలియాలని కాకుండా దీనిని సమన్వయ పరచి ఇటు రాష్ట్రానికి, అటు కేంద్రానికి దీని పరిపాలనలోను, ఎడ్మిషన్సు విషయంలోను, మిగతా అన్ని విషయాలలోనుకూడా ఈ శాసనసభకు తెలియ చేయడం చాలా అవసరం. నేనుకూడా దీనిని బలపరుస్తున్నానని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

12.20.p.m. శ్రీ శ్రీనివాసరావు :—అధ్యక్షా, 6 పాయింట్ ఫార్ములాలో కేంద్ర యూనివర్శిటి ఎందుకు ఏర్పడిందనే అంశం చూస్తే—మన దగ్గర మూడు యూనివర్శిటీలు ఉన్నాయి. ఉస్మానియా యూనివర్శిటిలో ఆంధ్ర ప్రాంతం నుండి చదువుకొన్న విద్యార్థులకు అవకాశం లేకుండె. అలాగే వెంకటేశ్వర యూనివర్శిటిలో తెలంగాణ ప్రాంతంలో చదువుకొన్న వారికి అవకాశం లేకుండెను. మూడు ప్రాంతాలకు మూడు యూనివర్శిటీలు పనిచేస్తూ ఉన్నప్పుడు హైదరాబాద్ కాపిటల్‌గా ఉన్నప్పుడు ఆంధ్రులందరకు సమాన అవకాశాలు ఉన్నటువంటి యూనివర్శిటి లేదు కాబట్టి ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించిన అందరు విద్యార్థులకు ఏ యూనివర్శిటిలో చదువుకొన్నా అందరికి అవకాశం కల్పించే నిమిత్తం ఈ కేంద్ర యూనివర్శిటి ఏర్పడడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఏదో తన స్కీముల క్రింద తనయొక్క సిలబస్ పెట్టుకొని చేసేటందుకు కాదు. పూర్తిగా ఆంధ్ర ప్రజలకు ఉపయోగపడే నిమిత్తమై చేసినటువంటి యూనివర్శిటి. ఇందులో ఉన్నటువంటి లెక్చరర్స్, పరిపాలన కేంద్ర యూనివర్శిటి చట్టం ద్వారా, కేంద్రం డబ్బు ద్వారా ఏర్పడినా అది రాష్ట్ర ప్రభుత్వానికి దత్తత చేసి చివరకు రాష్ట్ర ప్రభుత్వము నడిపించే అవకాశం కల్పించాలి. ఇంకో యూనివర్శిటి తెరవడానికి మన రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బులు లేవు అనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం హృదయ పూర్వకంగా డబ్బులు యిచ్చి యూనివర్శిటి స్థాపించి బిల్డింగ్ కట్టించడానికి బాధ్యత వహించింది. కేంద్ర ప్రభుత్వం స్థాపించిన యూనివర్శిటిని రాష్ట్ర ప్రభుత్వానికి దత్తత చేయడమో, లేక కనీసం పరిపాలన వ్యవహారం, రిక్రూట్‌మెంట్

వీటన్నిటిలో కూడ రాష్ట్ర ప్రభుత్వానికి కంట్రోల్ ఉండేటట్లు చేయడానికి అవకాశం వున్నది. కాబట్టి ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా బలపరచాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సి. ఎన్. రెడ్డి (మంథని) :—అధ్యక్షా, నేను యిదివరకు ఎడ్యుకేషన్ డిమాండ్ సందర్భంలో దీనిపైన చర్చ తీసుకువచ్చాను. అప్పుడు మంత్రిగారు యిది హౌస్ యొక్క తీర్మానం, కేంద్ర ప్రభుత్వం యొక్క దృష్టికి తీసుకువస్తాము అన్నారు. దాని తరువాత ఏమి చర్య తీసుకొన్నారో మాకు తెలియదు. గౌరవ సభ్యులు పెట్టిన ఈతీర్మానంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అతి శోచనీయమైన విషయం ఏమంటే-ఎడ్మినిస్ట్రేటివ్ సైడ్‌లో 8 మందిలో ఒక్కరు తెలుగువారు అదికూడ తెలుగు కనుక తెలుగువారు ఒకరు ఉండవలసి వచ్చింది అని మంత్రిగారు అన్నారు. లేకపోతే వారిని కూడ ఉత్తర హిందూస్థానం నుంచి తీసుకువచ్చి పెట్టి ఉండవచ్చు. 6 పాయింట్ ఫార్ములా క్రింద కేంద్ర యూనివర్శిటి ఏర్పడిందని తెలుసు. ముఖ్యమంత్రిగారు వారు కూడ ఒక ఆర్కిటెక్. ఇంతకుముందు శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పినట్లు ఆంధ్ర యూనివర్శిటి వారికి, యిక్కడి వాళ్లకు అడ్మిషన్ దొరకనందుకు, ఉస్మానియా యూనివర్శిటిలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన విద్యార్థులకు అడ్మిషన్స్ దొరకనందుకు కేంద్ర యూనివర్శిటి ఏర్పాటు చేసి పెడితే యిక్కడ వారికి అడ్మిషన్స్ లేవు. మంచిమంచి ఎకడమిషియన్స్ ఎంతో ఉత్సాహంగా వేరే వేరే యూనివర్శిటీలలో వారు యిక్కడకు వచ్చి యిక్కడి వాతావరణంలో ఉండి విసుగు చెంది కొంతమంది యిక్కడ నుంచి విరమించుకొని వెళ్లిపోవలసి వచ్చింది. మామూలు క్లాస్ 4 ఉద్యోగాలకు యిక్కడ వాళ్ళకు అర్హతలు లేవా? అక్కడ ఉండే అసిస్టెంట్ రిజిష్ట్రార్ తెలుగువాళ్లు అంటే ఎగతాళి చేస్తూ తెలుగు వాళ్ళకు అవకాశం యివ్వడం జరుగుటలేదు. ఇది హౌస్ యొక్క తీర్మానం. అడ్మినిస్ట్రేటివ్ వ్యవహారాలలో స్టేట్ గవర్నమెంట్ కూడ తప్పనిసరిగా జోక్యం ఉంచుకోవాలనే తీర్మానాన్ని బలపరుస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి :—అధ్యక్షా, విద్యాశాఖ మంత్రిగారు వచ్చారు కాబట్టి ఈ విషయం వారికి సవినయంగా మనవిచేయాలి. గౌరవనీయులైన వెంకటరావుగారు ప్రతిపాదించిన ఈ సెంట్రల్ యూనివర్శిటి గురించిన ప్రతిపాదన చాల బాగా వున్నది. దానిని బలపరుస్తూ నేను కూడ వారు చెప్పిన మాటలతో ఏకీభవిస్తున్నాను ఈ సెంట్రల్ యూనివర్శిటి ఆరు సూత్రాల ప్రణాళిక ననుసరించి మనకు వచ్చినది అక్కడ ఏమైనా డిపార్ట్ మెంట్స్‌ను అభివృద్ధిచేసి డూప్లికేషన్ ఆఫ్ సబ్జక్ట్సు లేకుండా ఏమైనా చేస్తున్నారా అంటే అదిమాత్రం సున్న అని మనవిచేయాలి. ఒక ప్రొఫెసర్ వెంకటేశ్వర యూనివర్శిటినుంచి అక్కడకు వచ్చారు బాటని డిపార్ట్ మెంట్‌కు, ఇక్కడ ఏమి పని జరగడంలేదు. ఒక స్టూడెంట్ కూడ ఆయనక్రింద పి. హెచ్. డి. చేయడానికి యిష్టపడడం లేదని ఆయన తిరిగి వచ్చిన విషయం మంత్రిగారికి తెలియజేస్తున్నాను. సెంట్రల్ యూనివర్శిటి అని ఒకటి వున్నది. హైదరాబాద్‌లో నెలకొల్పి వున్నారు.

ఇక్కడ వున్నదని వారవాళ్ళకు తెలియదు. చెప్పాలంటే పరిస్థితి ఏర్పడింది. ఇది శోచనీయమైన విషయం. ఒక యూనివర్శిటీ ఉంటే ఏళ్ళలో ఎంత విజృంభించి ఎన్ని బిల్డింగ్స్ వచ్చి ఎంత ప్రాతిపదికమీద ఉండాలనో ఎంత పని అక్కడ ఏమి జరగడంలేదు. కేసు స్టడీ నిపుణుడు, యు. పి. నుంచి ఒక ప్రొఫెసర్ వచ్చారు. సుల్తాన్ సింగ్ అని ఒక ఇండియన్ రెప్యూటేషన్ ఉన్న ఆయన వచ్చారు అక్కడ ఏమి పని జరుగుతున్నది? రెండు విషయాలు ఉన్నాయి. ఎక్జిక్యూటివ్ కౌన్సిల్. కోర్ట్ అంటారు. కోర్ట్ అంటే సెనేట్. సెనేట్ ఆరు నెలల కొకసారి, సంవత్సరానికొకసారి మీట్ అవుతున్నది. నాంపల్లిలో హెడ్ ఆఫీస్ చూస్తున్నాము. ఇది తప్ప యింకేమి జరగడంలేదు అని మనవిచేస్తున్నాను. దీని మీద అజమాయిషి మనకు ఉండాలి. మన స్టేట్ గవర్న్మెంట్ చెప్పే మాటలు విని నడిచే పరిస్థితి రాకపోతే సరిగా నడవదు. అంతా కేంద్రం అని చెప్పుతున్నారు. నూకరావుగారు చెప్పారు. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత ఒక్క రైల్వే లైన్ వేయడంలేదని వారు నిస్సహాయత చూపిస్తున్నారు. అలా కాకుండా విద్యాశాఖ మంత్రిగారు దర్యాప్తు చేయించి పకడ్బందీగా యిది నడిచేటట్లు చూడాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రంగారావు (బందరు) :—అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రంలో మొట్టమొదట తెలంగాణ ప్రాంతంలో ఉద్యమం వచ్చినది. తరువాత ఆంధ్రప్రాంతంలో కూడ ఉద్యమం వచ్చినది. వచ్చినప్పుడు ఎంత ఉవ్వెత్తున ప్రజానీకం దానిలో పాల్గొన్నారో, ఎంత నష్టపడిపోయినారో ఏ విధంగా ఉద్యమం నడిచిందో తమకు తెలుసు. అప్పుడు యిక్కడున్న ఆంధ్రప్రాంతం వారికి విద్యావిధానంలో అనేక నష్టాలు జరుగుతున్నాయి అనే ప్రాతిపదికమీద మనం ఈ విశ్వవిద్యాలయాన్ని తెచ్చుకున్నాము. కాని మనం తెచ్చుకొన్నామని చెప్పడానికి కూడ వీలులేని స్థితిలో యిప్పుడు ఆ విశ్వవిద్యాలయం వున్నది అంటే ప్రభుత్వంలో ఉండే వారికి అప్రతిష్ట. ఆంధ్రప్రదేశ్‌కే అప్రతిష్ట అని మనవిచేస్తున్నాను. దానిలో ముఖమాటాలకు గాని, రాజీలకు గాని వీలులేదు. ఏ ప్రాతిపదిక మీద అయితే ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించారో ఆ ప్రాతిపదిక మీదనే యిక్కడ నడవాలి. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు ఉదాసీనతగా ఉన్నదో అర్థం కావడంలేదు. మామూలుగా ఎక్కడైనా ఏదైనా జరిగినప్పుడు మనం ఒక విధానాన్ని అనుసరిస్తాము. ఆ విధానాన్ని కూడ అనుసరించినట్లు యిక్కడ కనబడడంలేదు. ఈ ప్రాంతంలో ఆ విశ్వవిద్యాలయంలో యింతమందికి ఉద్యోగాలను కల్పించినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఎంతమందికి దానిలో స్థానం ఏర్పడింది అనుకొన్నప్పుడు సున్న అని తెలుస్తుంది. అటువంటి విధానం ముందు కొనసాగడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంటువారు యిచ్చేది గ్రాంట్ రూపకంగానో, అప్పు రూపకంగానో సహాయ రూపకంగానో ఉండాలితప్ప ఆ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రింద నడపాలని మనవిచేస్తున్నాను. వెంకటరావుగారు తెచ్చిన తీర్మానాన్ని బలపరుస్తూ మార్పు చేయవలసివస్తే పదజాలాన్ని యింకా తీవ్రరూపకంగా మార్పు చేయాలని మనవిచేస్తున్నాను.

పూర్తిగా హక్కు మన ఆంధ్రప్రదేశ్ కే వుండాలితప్ప ఇంకొకరకంగా ఉండడానికి వీల్లేదు. వారు ఇచ్చేది పారితోషికంగాగాని, అప్పుపూర్వకంగాగాని వుండాలి-ఆవిధముగానే కేంద్రప్రభుత్వం అందజేయాలి తప్ప వారు పరిపాలనాయంత్రాంగాన్నంతా తమ చేతిలో పెట్టుకోవడానికి వీల్లేదు.అలా పెట్టుకోవడంవల్లనే పరిస్థితి ఈ విధముగావున్నది. మనం పూర్తిగా నష్టపడుతున్నాం. ఈ విధమైన సవరణలతో ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాము. ఈ విశ్వవిద్యాలయం మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతుల్లోకి మారాలి అని నేను గట్టిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

విద్యాశాఖమంత్రి (శ్రీ బి. వెంకటరామ్ రెడ్డి) :— అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు చాలావరకు నిజమే. ఈ సెంట్రల్ యూనివర్శిసిటీ ఇక్కడ పెట్టారన్నమాట నిజమే గాని, రాష్ట్రంలోవుండే ప్రజలకుగాని, రాష్ట్రంలో ఉండేవారికెవరికి సంబంధంలేని రకంగా నడుస్తున్న విషయం అందరినీ బాధపెడుతున్న మాట నిజం. నేను బడ్జెట్ పద్దుపై రిప్లయ్ యిచ్చేటప్పుడు కూడా తమకు చెప్పివున్నాను. అక్కడ ఒక తెలుగు లెక్చరర్ తప్ప, యీ రాష్ట్రానికి చెందిన వారినెవరిని అప్పాయింట్ చేయలేదు, వారక్కడ ఎప్పాయింట్స్ ఏవిధంగా చేస్తున్నారో, ఏ విధంగా నిర్వహింపబడుతున్నదో, ఆ సమాచారం తెలిసేపరిస్థితి కూడా లేదు. ఈ పరిస్థితిలో సెంట్రల్ యూనివర్శిటీ నడుపబడుతున్నదంటే ఇది చాలా దారుణమైన విషయం. కాబట్టి, యీ తీర్మానం పాస్ చేసిన తరువాత, స్టేట్ గవర్నమెంట్ తరవున సెంట్రల్ గవర్నమెంట్ ను ఎడ్రస్ చేసి, రాష్ట్రప్రభుత్వానికి యీ విషయంలో ఎఫెక్టివ్ కంట్రోల్ వున్నా లేకపోయినా, మనకు సంబంధించిన రిప్రజెంటేషన్ అయినా వుండాలని మన రాష్ట్రప్రభుత్వం యొక్క ప్రమేయం వుండాలనే విషయాన్ని గట్టిగా తెలియజేయాలని, దానిపై వత్తిడి చేయడం మంచిదని నా అభిప్రాయం.

ఈ తీర్మానం అమోదింపబడడం సమంజసంగానే వుంటుదని నేను మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker :—The question is :

"Thts House recommends to the State Government to take up with the Central Government the question of empowering the State Government to exercise effective control over the academic and administrative affairs of the Central University established at Hyderabad under the Six Point Formula."

The resolution was adopted.

Mr. Deputy Speaker :—Since Mr. A. Vasudeva Rao is not present, we will go to the next item on the Agenda.

re: Recommending to Central Government to Take Measures to Punish the Guilty Persons Identified by Shah Commission

Sri C. Janga Reddy :—I beg to moe :

"This House recommends to the Central Government to take strong and immediate measures to punish the guilty persons identified by the Shah Commission appointed by Government of India."

Mr, Deputy Speaker :—Resolution moved.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, 1975 జూన్ 25 నాడు, ఆ నాటి ప్రధాన మంత్రి అయిన శ్రీమతి ఇందిరాగాంధిగారు అత్యవసర పరిస్థితిని పెట్టి, దేశంలో వున్నటువంటి నాయకులను, కార్యకర్తలను నోరు మెదపనివ్వకుండా, ఒకే నాటి రాత్రి...

శ్రీ సి. నారాయణరెడ్డి :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. ఈ హౌస్‌లో లేని వ్యక్తి పేరు తీసుకొచ్చి వారు చర్చించడం సరికాదు.

Mr. Deputy Speaker :—This is not against any individual. This is in general.

Sri C. Narayana Reedy :—He is levelling charges against a person who is not present in the House.

Mr. Deputy Speaker :—He is not levelling charges against any body. As the Resolution has been admitted, he may be allowed to speak.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, పాపం, ఆమె గారి పేరు మీద వచ్చిన వారందరికీ బాధగానే వుంటుంది వాస్తవమే, కాని, పునాది లేని వారు, పునాది రాయి అంటే ఏమిటో తెలియనివారు, అసెంబ్లీ అంటే ఏమిటో తెలియని వారందరూ ఇందిరాగాంధీగారి ఆశీర్వచనంచేత, ఇందిరాగాంధి గారిచ్చేత మసిబూసి మారేడు కాయచేసి, ఓట్లు ఎక్కించుకుని యిక్కడకు వచ్చిన వారు బాధపడడం సహజమే, ఆమె పోయి జైల్లో కూర్చున్నప్పుడు తెల్లారి వారంతా వచ్చి యిట్లు కూర్చుంటారు లేదా రాజీనామా యిచ్చిపోతారు. వచ్చే ఎలక్షన్సులో వారికి డిపాజిట్సు కూడా రావు. కాబట్టి, ఆమె ప్రస్తావన తీసుకువచ్చినప్పుడల్లా గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు తేపకొకసారి లేచి అడ్డుకున్నారు. తప్పులు చేసిన వారిని శిక్షించాలని యీ హౌస్ రికమెండ్ చేస్తున్న దేతప్ప యింకేమీ కాదు. తప్పులు చేసిన వారిని శిక్షించాలి అని అంటే వారికెందుకండీ బాధ. నేను స్పష్టంగా మాట్లాడుతున్నాను. నా తీర్మానం షా కమిషన్ ఎవరినయితే తప్పిదాలు చేశారని, దేశానికి ద్రోహం చేశారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేశారని, బీదల ఆస్తులు దోచినారని, టర్కమన్ గేట్ వద్ద బీదల ఇళ్ళు కూలగొట్టారని అంటారో వారందరికీ శిక్ష యివ్వాలని నేను అంటే, శిక్ష యివ్వవద్దు అని వీరుఅంటే యింక ఏమి చెప్పాలి? ఏ దేశంలో నయినా, ఎవరయినా తప్పు చేస్తే, న్యాయస్థానాలముందుకు వెళ్ళాలి. పొద్దున్న మనం చర్చించాము స్పెషల్ కోర్టుల ద్వారా 1975 జూన్ 26 ఉదయం మంచి 22 మార్చి 77 వరకు జరిగిన సంఘటన

సందర్భంలో షా కమిషన్ ఎవరెవరినయితే తప్పు చేశారని గుర్తించినదో వారందరినీ శిక్షించాలని తీర్మానంతీసుకువస్తే, ఆమె గారి పేరు ఎందుకు, ఆయన గారి పేరు ఎందుకు ? అని తేపతేపకూ అడ్డు తగులుతున్నారు, ఆమె పేరు, ఆయన పేరు లేకపోతే యింక షా కమిషన్ ఎక్కడిదండీ, ఆమె పేరు చెప్పుకుని మీరు బతుకుతున్నారు, మేము బతకడం లేదు. కాబట్టి, ఎవరు తప్పు చేశారో, ఎవరు షా కమిషన్ ఎదుట సాక్ష్యం యివ్వడానికి నిరాకరించారో, తప్పులు చేసి దేశాన్ని మభ్యపెట్టి, ప్రజాస్వామ్యాన్ని కాలరాచి, రాజ్యాంగాన్ని కాలరాచి అగ్గిపుల్లను త్రుంచివేసినట్లుగా, చేసిన నేరస్థులను ఏ ప్రజాస్వామ్యంలోగాని, ఏ దేశంలోగాని, ఏ దేశ పౌరుడుగాని, ఏరాజ్యాంగంగాని, ఏచట్టంగాని తప్పించలేదు. మీరు కూడా తప్పించలేరు అని నేను వారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఆమె పేరుపై మీకు మమకారం ఉంటుంది. ఎందుకంటే, ఆమె పేరుతో, ఆమె దయతో వచ్చిన వారు, ఆమె ఎమర్జెన్సీ పెట్టి సంపాదించిన పైసలతో వచ్చిన వారు కాబట్టి ఆమెపై ప్రేమ వుండడంలో తప్పు లేదు. కాని, ఆమె చేసిన నేరం-షా కమిషన్‌లో ఏదయితే చెప్పారో, దాని గురించి శిక్షించమని అడుగుతున్నాంగాని, వున్న చట్టాల కింద ఆమెను శిక్షించమని అడుగుతున్నాంగాని, అదనంగా చట్టాలు పెట్టి ఆమెను శిక్షించమనిగాని, మీ సంజయ్ గాంధీని శిక్షించమనిగాని మేము అనడం లేదు. ఇవాళ షా కమిషన్ నివేదిక అందరికి పంచారు. ఒక్కసారి దానిలోపలకు వెళ్ళి చూస్తే మీకు అర్థం అవుతుంది. ఎమర్జెన్సీ ప్రకటించిన నాటి రాత్రి 11 గంటలకు ఇందిరా గాంధీగారు కాబినెట్‌ను సంప్రదించకుండా, కాబినెట్ యొక్క అభిప్రాయం తెలుసుకోకుండా, తన నివేదిక పంపించింది రాష్ట్రపతికి, షా కమిషన్ నివేదికలో స్పష్టంగా వ్రాశారు. కేవలం తమ పదవి పోతుందనే ఉద్దేశంతో, రాజ్యాంగ సూత్రాలను కూడా పాటించకుండా కాబినెట్‌ను సంప్రదించకుండా, పార్లమెంటును సుప్రీం అంటారు, పార్లమెంటులో ఆలోచించకుండా ఎమర్జెన్సీని ప్రకటించి, జాతీయ నాయకులను లోపల వెయ్యడం తప్పు అని స్పష్టంగా షా కమిషన్ చెప్పింది. దానిపై ఆమెకు తప్పక శిక్ష యివ్వాలి, మీకు తెలుసు-పౌరుడికి ఒక చట్టం, ప్రధాన మంత్రులకు మరొక చట్టం కాదని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో నాకొక కథ జ్ఞాపకం వస్తున్నది, అదేమంటే- ఒక ఊళ్ళో, ఒక ముసలమ్మకు ఒక కుక్క వున్నది. ఆ ముసలమ్మ కుక్క ఒక దొరను కరిచింది, దొరపోయి పోలీస్ పటేల్ వద్ద ఫిర్యాదు అయినాడు, ఫిర్యాదు అయితే, ఆ పోలీస్ పటేల్ ఏమన్నాడూ ? ముసలమ్మా నీకేం అధికారం వుంది కుక్కను సాకడానికి ? నీ కుక్క దొరను కరుసదా. కాబట్టి 50 రూపాయలు ఫైన్ కట్టు అన్నాడు ఆ విధంగా పోలీస్ పటేల్ ముసలమ్మపై 50 రూపాయల ఫైను వేశాడు. అదేవూళ్ళోని ఆదొర గారికి కూడా ఒక కుక్క వుంది. నా వంటివాడు ఒక రోజున దొర ఇంటిముందు నుంచిపోతుండే ఆ దొర కుక్క వాడిని కరిచింది. వాడు పోలీస్ పటేల్ వద్ద ఫిర్యాదు అయినాడు, వెనకటికి కుక్క కరిస్తే పోలీసు పటేల్ ఫైన్ వేశాడు గదా అని. పటేలేమన్నాడు ? నీకు ఎరికతే, దొర ఇంటికాడ కుక్క వుందని నీకు ఎరికలే, దొర గడీ ముందునుంచి ఎందుకు పోయినావు, అని వాడివద్దనుంచి

50 రు. లు వసూలు చేశాడు, అట్లాగే ఇందిరాగాంధీగారి కొకచట్టం, ఆ ఊళ్ళో ముసలమ్మకొక చట్టమా అని నేను అడుగుతున్నాను. ప్రధాన మంత్రికి ఒక చట్టం సామాన్య పౌరునికి మరొక చట్టమా అని అడుగు

12.40 p.m. తున్నాను. రాజులు పరిపాలించే రోజులలో కూడా వారి రథ చక్రాల క్రింద సామాన్య పౌరులు పడిపోతే తమ కొడుకులకు శిక్షలు విధించిన ఉదాహరణలు మన దేశంలో, ప్రపంచంలో ఉన్నాయి. ఇందిరా గాంధీ ఎమెర్జెన్సీ ప్రకటించారు. నన్నూ లోపల పెట్టారు, నేను ఎప్పుడో స్లోగన్ ఇచ్చినానట ఈ రాజ్యాన్ని పడగొట్టాలని అన్నానని పోలీసులు తప్పుడు రికార్డులు తయారు చేసి జైలులో పెట్టారు. జైలులో తిండి పెట్టక అనేక హింసలు పెట్టారు. మొరార్జీ దేశాయి వంటి వారిని ఇతరులతో ఇంటర్‌వ్యూ లేకుండా చేసారు. దేశ ప్రజల కోసం ఎల్లకాలం పోరాడుతున్న జయప్రకాశ్ నారాయణ్ వంటి వారిని జైలులో పెట్టారు. ఇటువంటి పనులు చేసిన వారికి శిక్ష ఇవ్వవద్దనడం తప్పు. ఢిల్లీ వెళ్ళినప్పుడు తుర్కమాన్ గేటు చూసాను. పదివేల మంది పేదలు, స్కావేంజర్లు, ఎల్‌డిసి లు, ఎటెండర్లు వంటి వారు ఉంటున్న చోటు. రామలీలా మైదాన్ దగ్గర ఉంది. ఎప్పుడైనా ఇందిరా గాంధీ పిలిస్తే ఢిల్లీ వెళ్ళినప్పుడు చూసి రండి. అక్కడ ఒకరాత్రి వచ్చి సంజయ గాంధీ ఆదేశం ప్రకారం ఇండ్లు అన్నీ సఫా చేసారు. 15 ఎకరాల భూమి. తాత నెహ్రూ గారి పేర పార్కు కట్టించాలని సంజయ గాంధీ ఉద్దేశం. ఢిల్లీకి చెందిన లెఫ్టినెంట్ గవర్నరు కాని కమిషనరు కాని ఆదేశం ఇవ్వలేదు. సంజయ గాంధీ ఆదేశం మేరకు అడ్డం వచ్చిన వారిని చంపారు. 400 మందిని చంపారు. షా కమిషను ముందు ఒకామె సాక్ష్యం చెప్పింది. ఆమె పెద్ద స్కాలరు. షా కమిషను ముందు చెప్పింది. ఇప్పటికి 6 నుండి చచ్చినట్లు పోలీసు లెక్క. అది ప్రవేటు ప్రాపర్టీ. భూస్వాములు గుంజుకుంటుంటే ఎవరో అడ్డం వచ్చింది కూడా కాదు. అసలు సంజయ గాంధీ హోదా ఏమిటి? సింగరేణి కాలరీస్ మేనేజింగ్ డైరెక్టరు చేసిన వాటిపై విమద్‌లాల్ కమిషను ముందు సాక్ష్యాలు వస్తున్నాయి. సంజయ గాంధీకి రిసెప్షన్ ఇవ్వాలని ప్రధాని మంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ ఎన్ని సార్లో ఫోను చేస్తే వెంగళరావు గారు పిలిపించినందుకు ఈ రోజున విమద్‌లాల్ ముందు నిలబడ వలసి వచ్చింది. చట్టానికి అతీతంగా వ్యతిరేకంగా ఎవరు పోయినా అనుభవించక తప్పదు. ఈ రోజున రామన్ గారు భయపడుతున్నారు ఏమి అవుతుందో అని. పోలీసు అధికారులు భార్గవా కమిషను, ముందు వచ్చిన సాక్ష్యాలు చూసి భయ పడుతున్నారు. మావద్ద డి.ఐ.జీ. ప్రభాకరరావు గారు అని ఉండేవాడు. రాష్ట్ర స్థాయిలో నక్సలైటు లీడరైన రామనరసయ్య గారిని చంపిన వ్యక్తికి ప్రభాకర రావు గారికి సంబంధం ఉంది. అందుకే ఆయన వద్దకు ఎప్పుడు పోయినప్పటికి భార్గవా కమిషను కలలోనికి వస్తుంది నరసంపేటలో ఒక డి.ఎస్.పి. ఉన్నాడు, ఎప్పుడు పోయినప్పటికి భార్గవ కమిషనే పోలీసు వారికి భార్గవా కమిషను అంటే భయం. చట్ట ప్రకారం అధికారం చేయాలి కాని భార్గవా కమిషను ముందు వచ్చినవి కాని షా కమిషను ముందు వచ్చినవి కాని చట్ట ప్రకారం

జరిగినవని అనడానికి లేదు. అటు వైపు మిత్రులుకూడా బయటకు పోయి గేటు దాటిన తరువాత మీరు చెప్పింది నిజమే. ఏమి చెయ్యడం, ఆమె దయ వల్ల వచ్చిన వారం అంటారు. రాజ్యాంగాన్ని ప్రజా స్వామ్యాన్ని కాలిరాచి తమ అధికారాన్ని దుర్వినియోగం చేసి చట్టానికి అతీతంగా చేసిన పనులకు అధికారులైనా అనధికారులైనా శిక్ష అనుభవించక తప్పదు. అటువంటి వారిని శిక్షించాలని మన సభ వారు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవాలని కోరుతున్నాను. ఈ తీర్మానం అందుకే సభ ముందు ప్రవేశపెడుతున్నాను అటువంటి శిక్ష విధించని నాడు జనతా ప్రభుత్వంలో కూడా అధికారులు హద్దు మీరి ప్రవర్తించవచ్చును. అధికారంలో ఉన్నప్పుడు హద్దు మీరి తప్పులు చేస్తే శిక్ష పడుతుందనే భయం ఉంటేనే చట్టబద్ధంగా ప్రభుత్వం నడుస్తుంది. షా కమిషను చెప్పిన ప్రకారం దోషులను శిక్షించకపోతే రేపు ఈ ప్రభుత్వం కూడా మిమ్ములను లోపల వేసే అవకాశం లేకపోలేదు. మంచి సాంప్రదాయం సృష్టించడానికి తప్పులు చేసిన వారిని, ఎవరైనా ఎంత పెద్ద వారైనా, శిక్షించవలసి ఉంటుంది. షా కమిషను ఎవరినైతే నిర్దేశించి చెప్పలేదో వారిని శిక్షించాలని మేము కూడా కోరడం లేదు. ఈ తీర్మానాన్ని బలపరచాలని అందరిని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్ శ్యామలరావు :— అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడదలచుకున్నాను. షా కమిషను విచారణ జరిపింది కదా, దోషులను శిక్షించాలి అంటున్నారు. ఇందులో ఇందిరా గాంధి గారు మొట్ట మొదటివారని వారి అభిప్రాయం. నేను ఒక ప్రశ్న వేస్తున్నాను. ఎవరు ఈ షా? కమిషను ఇచ్చిన తీర్పేనా, మిగతావి ఏమి చూడనక్కర లేదా అని అడుగుతున్నాను. ఇందిరా గాంధీ గారు దేశ శ్రేయస్సు కోరి బలహీన వర్గాల శ్రేయస్సు కోరి బ్యాంకులను జాతీయం చేస్తే రాజ భరణాలు రద్దు చేస్తే అవి చెల్లనేరవు అని అభివృద్ధి నిరోధకమైన తీర్పు ఇచ్చినవారు ఈ షా. ఈ రోజున విప్లవాత్మకంగా దేశాన్ని ముందుకు తీసుకొనిపోయి అభివృద్ధి కరమైన మార్గంలో దేశాన్ని ముందుకు తెచ్చి అసంఖ్యాకులైన బడుగు వర్గాల అభివృద్ధికి ఆదిశక్తి అవతారమే అని ప్రఖ్యాతి దేశ వ్యాప్తంగా పొందగలిగిన ఇందిరా గాంధీ గారిని విచారించే హక్కు, స్తోమతు, శక్తి, దక్షత ఈ అభివృద్ధి నిరోధకమైన తీర్పు చెప్పిన షా గారికి అసలు ఉందా అని ప్రశ్నిస్తున్నాను. ఎమెర్జెన్సీ తెచ్చి రాజ్యాంగాన్ని ముక్కలు చేసి ప్రజాస్వామ్యాన్ని కాలరాచి—ఇంకా ఏవేవో పెద్ద పదాలు వాడుతున్నారు. ఆమె ఏమి చేసినప్పటికి ఆమె ఒక్కరుగా చేయిలేదు. ఆమెతో కేబినెటు సహచరులుగా ఉంటూ ఎమెర్జెన్సీని బలపరచి పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమెను బలపరచిన వారు ఈరోజున జనతా పార్టీలో చేరి మంత్రులుగా వచ్చి షా కమిషను ఎదుట సాక్ష్యాలు ఇచ్చారు. ఆమెను ఎందుకు బలపరిచారు అంటే జైలులో పెడుతుందేమో అని భయం అన్నారు. మా ఇంటి చుట్టూ సిఐడి లను పెట్టారు. అందుచేత భయపడ్డాం అని బాధ్యత తలిగినవారు షా కమిషను ముందుకు వచ్చి సాక్ష్యం ఇచ్చారు. దేశానికి అన్యాయం జరుగుతోంది, రాజ్యాంగం కత్తిరిస్తున్నారని అనుకున్నప్పుడు బాహాటంగా వచ్చే ధైర్యం లేక, ఆ రోజున

ఎదిరించలేక, ఆమెను బలపరిచి, ఈ రోజున షా కమిషను ముందు ఈ మాటలు చెప్పారంటే ఆనాడు నోరు మూసుకున్న వీరు దేశ నాయకులా? జైలులో పెడితే వెళ్లు. ఆ మాత్రము త్యాగము చేయడానికి ముందుకు

12.50 p.m. రానివారు ఈ రోజు పార్టీలు మార్చుకుని షా కమిషన్ ముందు సాక్ష్యము ఇస్తాను అంటే ఏమి అర్థము వుంది? నిన్నటి వరకు ఆమె వెనుక వుండి, సంజయ్ గాంధీని నాయనా సంజయా, రాజకీయధనుంజయా అని పొగిడారు. మీటింగులలో నేను మీతాతకు భృత్యుడను, మీ తల్లికి భృత్యుడను, నీకు సేవకుడను, నన్ను ఒక కంట కనిపెట్టు అని చేయరాని తప్పులు చేసి సంజయ్ గాంధీ చెప్పులు మోసిన రఘురామయ్యగారు ఈ రోజున జనతాపార్టీలో చేరారు. ఈ సాక్ష్యాలను ఆధారము చేసుకుని ఇందిరాగాంధీని శిక్షించాలని వారు అడగడము అర్థరహితము, బాధ్యతారహితము, ప్రజాస్వామ్యానికి, అభివృద్ధికి గొడ్డలిపెట్టు కాగలదు అని హృదయపూర్వకముగా మనవిచేస్తున్నాను. ఆమె చేసిన తప్పులు ఏమిటని అడుగుతున్నాను. దేశంలో కోట్లాది ప్రజానీకము చిరకాలముగా చీకటిలో మ్రగ్గిపోతూ వున్న అసంఖ్యాక బడుగువర్గాలను పైకి తీసుకురావడానికి కంకణము కట్టుకున్నది. నాయనా హరిజనుడా ఎక్కడ వున్నావు? గొడ్లు కాచినావు, దొడ్లు తుడిచినావు, నీవు లే అని నిద్రాణమై వున్న జాతులను ఉద్ధరించడానికి ఆమె అనేకమైన బృహత్తర కార్యక్రమాలను చేయడం తప్పా? కోటీశ్వరుల చేతులలో వున్న బ్యాంకులను జాతీయం చేసి అసంఖ్యాక బడుగువర్గాలకు, సన్నకారు, చిన్నకారు, రైతులకు, వృత్తులవారికి, బలహీనవర్గాలవారికి, వెనుకబడిన వర్గాలవారికి అభివృద్ధి కార్యక్రమాలకోసము డబ్బు కేటాయించడం తప్పా? ప్రజలు యిచ్చిన పన్నులను అనుభవించారు ఇక రాజభరణాలు చెల్లనేరవు, ప్రజలు యిచ్చిన పన్నులను ప్రజా అభివృద్ధికోసం, దేశాభివృద్ధికోసము ఖర్చు పెడతాను అని వాటిని రద్దు చేయడము ఆమె చేసిన తప్పా? ఎందుకు ఆమెను శిక్షించాలని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని జనతావారు తీసుకువస్తున్నారో అర్థము కవడంలేదు. అసంఖ్యాక బడుగువర్గాల ప్రజలు ఈ రాష్ట్రీ ఎన్నికలలో యిచ్చిన తీర్పు కంటె తుది తీర్పు ఏమి వుంది? షా కమిషను తీర్పు ఏమి తీర్పు? ప్రజలు కలిపికట్టుగా ఆంధ్రప్రదేశ్‌లోను, కర్నాటకలోను ఉత్తర భారతములో బై ఎలక్షన్సులోను అమ్మా ఇందిరమ్మా నీవే రావాలి, నీవు లేకపోతే ఏమి లేదు. వారు మమ్ములను ఉద్ధరిస్తారని అనుకున్నాము. మెరుగు జీవనము రావడానికి అవకాశము లేదు. 11 సంవత్సరాల నీ పాలన తరువాత 11 మాసాల జనతాప్రభుత్వ పాలన చూశాము మళ్లి నువ్వే రావాలని ప్రజానీకము నీరాంజనము పడుతూ వుంటే ప్రజలు యిచ్చినది తీర్పు కాదని, వ్యక్తిగత ద్వేషముతో షా కమీషన్ యిచ్చిన తీర్పు ప్రకారం ఆమెను శిక్షించాలనడం దురుద్దేశ్యముతో కూడిన చర్యా తప్ప ఇంకేమీ కాదు. ఇందిరా గాంధి తప్పు చేసినదికనుక విచారించడానికి కమీషన్ వేశారు అంటున్నారు. కాని ఈనాడు మంత్రివర్గములో ముఖ్యమైన పదవిని హోమ్ మంత్రిగా పనిచేసిన వారు నీ కొడుకు అవినీతిని పాల్పడ్డాడు, దీనిమీద విచారణ కమీషనును వేయాలని అడిగితే వేయడానికి ముందుకు రాని ప్రధానమంత్రిగాని, జనతా ప్రభుత్వం కాని, చరణసింగ్ కుటుంబసభ్యుల మీద కమీషన్

వేసి విచారించాలని వారి పార్టీలోనే ఎన్నో ఆరోపణలు వస్తున్నప్పుడు కమీషన్స్ వేయకుండా దాటవేస్తూ ఉన్నారు. వారు అధికారంలో ఉన్నారు కనుక వారు చేసిన అవినీతి, అక్రమ పనులను కప్పిపుచ్చుకోడానికి కమీషన్ వేయాలంటే వేయరట కాని షా కమీషన్ ఇచ్చిన తీర్పు ప్రకారం దేశానికే కాదు, ప్రపంచానికే ఆశా జ్యోతి అయిన ఇంధిరాగాంధీగారిని శిక్షించాలని చెప్పడం దేశద్రోహచర్యకాక ఇంకొకటి వుంటుందా? ప్రజాసామ్య వ్యవస్థలో ప్రజలు యిచ్చిన తీర్పే తుది తీర్పు. ప్రజలు ఏమి తీర్పు యిస్తున్నారు? ఆమె ఎక్కడకు వెళ్ళినా లక్షలాది జనము ఆ రోజున బస్సులలో తీసుకువచ్చారని అన్నారు. ట్రాక్టర్సు మీద తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అంతా ఉపయోగించారని అన్నారు. కాని ఈనాడు ఒక్క కాన్‌స్టేబుల్ సహాయము కూడ లేకుండా వెళుతున్న ఇందిరా గాంధికి నీరాజనాలు యివ్వడానికి, స్వాగతము యివ్వడానికి లక్షలాది ప్రజానీకం తండోపతండాలుగా వచ్చి జయ్, దేశ్ కీ నేతా ఇందిరాగాంధి, జిందాబాద్ అని స్వాగతము యిస్తూ వుంటే ఇటువంటి దేశనాయకురాలిని షా కమీషన్ యిచ్చిన తీర్పు ప్రకారము శిక్షించడము ధర్మమా? ఏ పరిస్థితులలోను ఇటువంటి నిర్ణయం చాల ప్రమాదకరమైనది దేశములో సివిల్ వార్ తీసుకువచ్చే పరిస్థితులను తీసుకురావద్దని జనతా ప్రభుత్వాన్ని ఈ సభద్వారా హెచ్చరిస్తూ ఈ అనధికార తీర్మానమును ఉపసంహరించుకోవాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటరావు:—అధ్యక్షా, దురుద్దేశ్యముతో పెట్టిన తీర్మానము తప్ప దీనిలో ఏమీ లేదు. షా కమీషన్ రిపోర్టుకు ప్రజాస్వామ్యములో విలువ లేదనే మాట ప్రపంచ దేశాలలోని ప్రజాస్వామిక వాదులు అనుకొనే మాట. కాక పోతే కాంగ్రెసుపార్టీని ఎట్లాగూ ఓడించాము, దానిని ఆధారంగా చేసుకుని ఇందిరా గాంధిని 4 గదులమధ్య బంధించాలనుకొనడము చాల ప్రమాదకరమైన విషయము. ఆంధ్రప్రదేశ్‌లోను, కర్నాటకలోను ఆమె పేరు చెప్పుకుని మీరు ఎన్నికయినారు అని అంటున్నారు కాని ఆ ప్రజలే ఆమె పేరుతో ఇప్పుడు జనతా ప్రభుత్వానికి తుది వాక్యం పలికే రోజు దగ్గరకు రాబోతున్నది. ఈ ప్రమాదము అనుభవించవలసి వస్తుందనే భయంతో ముందే ఆమెను సంకెళ్ళతో బంధించాలనే తాపత్రయంతో షా కమీషన్ రిపోర్టు ఆధారముగా ఆమెపైన చర్య తీసుకోవాలని ఇక్కడ తీర్మానము పెట్టడానికి ప్రయత్నము చేస్తున్నారు. ఆమె మాకు ఎట్లాగూ నాయకురాలు. నాయకురాలే కాదు. మమ్ములను ఎవరైతే బలపరిచారో ఆ కోటానుకోట్ల ప్రజానీకానికి ఆశాజ్యోతి. మీకు కూర్చుంటే ఆమె కళ్ళలో కన్పిస్తోంది. నిద్రపోతున్నా ఆమె కన్పిస్తోంది. ఎక్కడ ఆమె మరల అధికారానికి వస్తుందా అని భయముతో విలవిలలాడి పోతున్నారు. ప్రజాస్వామ్యాన్ని హతమార్చినది ఆమె కాదు. నాశనము చేసినది ఆమె కాదు. 1971 లో బ్రహ్మాండముగా ఆమెకు అధికారాన్ని అప్పగించారు మరల ఆమె గద్దె దిగపోవాలని కొంతమంది మోనోపలిస్టులు, కొద్దిమంది నాయకులు ఆందోళన చేయడము వల్ల ఎమర్జెన్సీ వచ్చింది. ఈ ప్రజలు తీసుకువచ్చింది కాదు. రాజకీయ పక్షాల కార్యకర్తలు తీసుకువచ్చింది కాదు. ఏ రాజకీయ పక్షాలు ప్రజాస్వామ్యములో

కీలుబొమ్మలుగా వున్నారో వారు కేంద్రాన్ని ఆకట్టుకోనడానికి తయారైనారు. వారికిఉన్నపలుకుబడి ఉపయోగించుకుని జై అని బజారువెంటబయలుదేరుతున్నారు. ప్రజలకు ఏమి చెప్పాలనే ఆలోచన లేనే లేదు. మీరు ఇందిరాగాంధిని శిక్షించాలని కోరారు అంటే దేశములో అంతర్యుద్ధాన్ని ఎదుర్కొనడము తప్ప, ప్రజాస్వామ్యాన్ని హతమార్చడానికి ప్రయత్నము చేయడం తప్ప యింకేమీ కాదు. ఆఫీసులో వున్నప్పుడు చేసినవాటిని తప్పులుగా ఎంచి బయటకు పోయిన తరువాత చిత్రహింసలు పెడితే అటువంటి ప్రజాస్వామ్యము ఎవరికి కావాలి? ఇక్కడ ఈ తీర్మానము పెట్టడము ఎందుకు? మొరార్జీగారి కొడుకుపైన చరణ్ సింగ్ గారు ఎలిగేషన్స్ పెడుతూ వుంటే జనతాపార్టీవారికి సిగ్గు అన్పించడము లేదా? నిన్నగాక మొన్న అక్కడ ఎమర్జన్సీని సపోర్టు చేసిన జగజీవన్ రామ్ ఇవాళ ఆయన కుమారునిపై దరిద్రమైన ఆరోపణలు వస్తే రాజీనామా చేయకుండా వున్నారు. ప్రజాస్వామ్యంలో నీతి లేదా అని అడుగుతున్నాను. జనతా ప్రభుత్వం వచ్చి 12 నెలలు దాటింది. ప్రజల గోడు వినే పరిస్థితి లేదు, ఢిల్లి నడిబజారులో పిల్లలు నడిచే పరిస్థితి లేదు, నడి వీధులలో పౌరులకు దిక్కు లేరు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—హైదరాబాదులో కర్ఫ్యూ....

శ్రీ పి. వెంకటరావు :—హైదరాబాదులో కర్ఫ్యూకు కారణం ఏమిటో మీకు తెలుసు. దానికి కారకులు ఎవరో మీకు తెలుసు. షా కమీషన్ రిపోర్టును లక్షలాది ప్రజల ముందు నడిబజారులో తగలపెట్టినా అది నేరం కాదని మనవి చేస్తున్నాను. షా కమీషన్ రిపోర్టు అసలు ఒక రిపోర్టు కాదు. ప్రిజుడిస్ మైండులో, ఏ విధంగానైనా శిక్షించాలనే ఉద్దేశంతో జనతా ప్రభుత్వానికి పంతాముగా షా కూర్చున్నాడు కాని ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా, ప్రజల తీర్పుకు అనుగుణంగా తను తీర్పు ఇవ్వడానికి కూర్చోలేదు. కేసులో ఎవరైనా సాక్ష్యం ఇవ్వటానికి వెడితే ఆయన చెప్పదలచుకున్నది ఈయన నోట్లో పెట్టి చెప్పించటానికి ప్రయత్నించిన సంఘటనలు షా కమీషన్ ముందు వున్నాయి. జనతా అధికారంలోకి వచ్చిన తరువాత షా కమీషన్ ముందు సాక్ష్యం ఇవ్వవలసిన కిషన్ చంద్ ఎందుకు, ఎలా చనిపోయాడని అడుగుతున్నాను ఇందిరాగాంధి పెట్టిన బాధల వల్ల చనిపోయాడా? కాంగ్రెసువారు పెట్టిన ఇబ్బందుల వల్ల చనిపోయాడా? మీ పోలీసువారే షా కమీషన్ ముందు ఈ మాటలు చెబుతావా లేదా అని బలవంతం చేసి ఆయన చేత చెప్పించటానికి ప్రయత్నం చేస్తే ఆయన ఆత్మహత్య చేసుకున్నాడు దేశంలో వున్న ప్రజాస్వామ్యాన్ని వెనక్కు లాగి ఆ స్థానంలో నియంతృత్వాన్ని నిలబెట్టటానికి ప్రయత్నిస్తూ షా కమీషన్ ద్వారా ఇందిరా గాంధిని శిక్షించాలనుకుంటే ఈ దేశంలోని కోట్లాది ప్రజలు తిరుగబడి మిమ్ములను సమూలంగా కేంద్రప్రభుత్వం నుండి పడదోసేవరకూ నిద్రపోరు, మీకు తుది వాక్యాలు పలుకుతారని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఈనాడు అధికార పక్షంలో వున్న ఇందిరా కాంగ్రెసు సభ్యులు కంటమెత్తి, అనర్గళంగా, ఘాటుగా ప్రజాస్వామ్యాన్ని గురించి, నియంతృత్వం గురించి, కేంద్రప్రభుత్వ నాయకుల

గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడే స్వేచ్ఛ వారికి లభించినందుకు, వారికి ఆ అవకాశం కలుగచేసిన జనతావారికి నూటికి నూరు పాళ్లు కృతజ్ఞులుగా వుండాలి. జనతాపార్టీ వారితో మాకు మౌలికమైన సమస్యల మీద తీవ్ర భేదాభిప్రాయాలు వున్నాయి అయినా కనీసం ఈవిధంగా ఈ సభలో మాట్లాడే అవకాశం నాకూ లభించిందని చెప్పటానికి సంకోచం లేదు.

ఇక, అసలు విషయానికి వస్తే షా కమీషన్ విచారణ కొంతమందికి నచ్చక పోవచ్చు. కొంతమంది బజార్లలో ఆ రిపోర్టును తగలపెట్టవచ్చు. దాని ఆధారంగా సివిల్ వార్ తీసుకురావచ్చు ఇక్కడ బల్లలు విరగగొట్టవచ్చు. కాని చరిత్ర ఇవాళ కాకపోయినా రేపైనా మీ ఇష్టప్రకారం, నా ఇష్టప్రకారం నిర్వచించేది కాదు అది యధార్థ పరిస్థితి బట్టి వుంటుంది. ఏ చరిత్రకారుడైనా దీనిని సువర్ణాక్షరాలతో లిఖిస్తాడు షా కమీషన్ నివేదిక భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకోసం జరుగుతున్న ప్రయత్నాలలో క భాగంగా చిరకాలం నిలచి వుంటుంది. జనతా ప్రభుత్వం మీద ఒక తీవ్ర ఆరోపణ వుంది. ఇందిరా గాంధి చేసిన నేరాలు, ఆమె ఆజ్ఞ ప్రకారం ఆమె అనుచరులు కాని, అధికారులు కాని చేసిన నేరాలు ఎంత తీవ్రమైనవంటే నడిబజారులో ఉరి వేయవలసిన నేరాలు. ఏర్పాటుచేయబడిన కమీషనలు పెట్టి ఆమె చేసిన నేరాలపై ప్రజలకు వున్న కోపం చల్లారే వరకూ కాలయాపన చేసి, వీరి నివేదికపై ఆసక్తి లేని విధంగా, జుగుప్సాకరంగా, అసలు సమస్య తీవ్రతను తీసేసే విధంగా చేయటాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ విషయంలో మాకు ఏకాభిప్రాయం లేదు దానిలో చేసిన ఆరోపణలు పరిశీలించినప్పుడు ఒక విషయం చెప్పాలి, ఆ రోజు ఎమర్జన్సి పెట్టడం రైటా? ఎమర్జన్సిలో మేము చేసిన పనులన్ని రైటు అని సమర్థించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలకు మెదడు లేదు, స్వంత ఆలోచన లేదు, మేము ఎంత చెబితే అది వింటారు అనే దానిని ఆధారం చేసుకొని ఇందిరగాంధి తీవ్ర పాప కృత్యాలు చేసింది. ఈ రోజుకు కూడా ఆమెకు నమ్మకం వుంది. తనయొక్క దుష్కృత్యాలు చెల్లుబాటు కావటానికి తగినంత మార్కెటు వుందని ఆమె చెబుతున్నది. అధికారం కోసం తాపత్రయ పడే మహానుభావులు కోకొల్లలు వున్నారు. అధికారంలో ఎవరు వుంటే వారివైపు వెళ్ళి కొమ్ము కాని గుమ్మైన ఊది వంధిమాగధులుగా తయారయ్యేవారు, ఒకరిని పొగుడుతూ మరొకరికి నిందించేవారు ఎందరు వుంటారో ఆ సంఖ్యను చెప్పలేము. ఎమర్జన్సి మూలంగా వీకర్ సెక్షన్, హరిజనులు, గిరిజనులు బాగు పడ్డారా? నేను ఛాలెంజి చేసి చెబుతాను, ఎమర్జన్సిలో అందరి కన్నా ఎక్కువ నష్టపడింది హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన మైనారిటి వర్గాల వారే ధనికులు నష్టపడ లేదు. పెట్టుబడిదారులు నష్టపడలేదు. పోలీసు దాడి అంతా గ్రామాలలో ఏ పేరుతో జరిగిన పేదవారి మీదనే జరిగింది. కూలీల మీద, హరిజనుల మీద, గిరిజనుల మీద, బలహీన వర్గాల మీద, మైనారిటీల మీద జరిగింది. వరి ఆర్థిక ప్రయోజనాలు కాపాడబడ్డాయి? సమ్మెలు నిషేధించారు. దానివల్ల ఎవరు బాగు పడ్డారు? కోటీశ్వరులు కోట్ల కొలది రూపాయలు లాభం సంపాదించారు. ఎమర్జన్సీతో

సంబంధం లేక పోయినా బ్యాంకుల జాతీయకరణ ఎవరికి లాభించింది? కోట్లకొలది రూపాయలు నష్టపరిహారం ఇచ్చి తీసుకొని చేసిన బ్యాంకుల జాతీయకరణ నిజమైన జాతీయకరణ అంటారా? జాతీయకరణను ముందునుండీ పోట్లాడిన వారంమేము ప్రజలకు నిజంగా లాభం కలగాలంటే నష్టపరిహారం లేకుండా జాతీయకరణ చేయండి. ఇంగ్లాండులో, అమెరికాలో జాతీయకరణ జరిగింది. ఏ వర్గం అయితే అధికారంలోకి వస్తుందో ఆ వర్గానికి ప్రయోజనం చేకూరుస్తుంది తప్ప బ్యాంకుల జాతీయకరణ అనేది దేశంలో అందరకూ, అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చదు. ఇందిరగాంధి ఆనాడు అధికారంలో వుండి ఏ గుత్త పెట్టుబడిదారులకు, బుర్జువా భూస్వాములకు, ప్రయోజనకరంగా పరిపాలించిందో వారికే జాతీయకరణ లాభించింది. ఆ లాభం మాత్రం పేదలకు లభించ లేదు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు. ప్రజాస్వామ్య ఎవరికి? నాకు, నా కొడుక్కు, నా పార్టీకి, నన్ను నమ్ముకొని నన్ను బలపర్చిన వారికే ప్రజాస్వామ్యమా? దేశంలో ఇంకో పార్టీ వుండనక్కర లేదు. ఇందిరగాంధి నాయకత్వం క్రింద వున్న పార్టీ మాత్రమే వుండాలి. ఇందిరగాంధి, సంజయ్‌గాంధిలను, పల్లకిబోయీల మాదిరిగా మానే వారికి మాత్రమే ప్రజాస్వామ్యమా? తమను వ్యతిరేకించే వారిని అధఃపాతాళానికి అణగద్రొక్కడం ప్రజాస్వామ్యమా? ఇదే ప్రజాస్వామ్యమైతే దానిని నిషేధించండి. అది మాకు వద్దు. ఇదే సమయంలో మరో విషయం అడుగుతాను. ఫండమెంటల్ రైట్స్‌లో రైట్ ఆఫ్ ప్రాపర్టీని ఎందుకు తీసేయలేదు? రాజ్యాంగ సవరణలు అనేకం తెచ్చినప్పుడు రైట్ ఆఫ్ ప్రాపర్టీని ఎందుకు తీసివేయలేదు? ఎమర్జన్సీలో పౌరహక్కులు ఏ మేరకు కుదించారు? జనతా ప్రభుత్వం ఏ పరిస్థితిలో ఎమర్జన్సీ పెట్టవలసి వస్తుందనే దానిపై తెచ్చిన సవరణకు ఇందిరాగాంధి పార్టీవారు పెట్టిన సవరణ ఏమిటి? సాయుధ తిరుగుబాటు వచ్చిన పరిస్థితుల్లో కాని, లేదా విదేశీ దురాక్రమణ వచ్చిన సందర్భంలో కాని ఎమర్జన్సీ పెట్టవచ్చు, మిగిలిన సందర్భాల్లో వద్దన్నా దానికి ఇందిరా కాంగ్రెస్‌వారు పెట్టిన సవరణ, ఎమర్జన్సీ అనేది ఎన్నడూ వద్దు అని. అటువంటి యీ మహానాయకులు భారతదేశములో 1975 జూన్ 25 వ తేదీ రాత్రి ఏ ఆధారముగా చేశారు ? ఏమైనా స్టాండర్డు వుందా ? రాజకీయ ఆలోచనలు, నిర్ణయాలు ఏమైనప్పటికి కాస్త విలువ అనేది చూపెడుతున్నారా అని ప్రశ్నిస్తున్నాను మూలమైన విషయం పరిశీలన చేద్దాము ఎమర్జన్సీ పెట్టి పౌరహక్కులు హరించిపోయిన తరువాత పౌరుల స్థితి ఏమిటి ? దూరము పోవలసిన పని లేదు. సుప్రీంకోర్టు చర్చలో ఎటార్నీ జనరల్ స్పష్టంగా చెప్పారు ఏ పౌరుడిని అయినా ఒక ఎస్. ఐ. అతని ఉనికి ప్రమాదం అనుకున్నప్పుడు ప్రాణాన్ని తీసిపారవేయవచ్చు. ప్రాణాన్ని తీసే అధికారం వచ్చింది. నేచురల్ లా కామన్ లా క్రింద సంక్రమించిన హక్కులను తీసి వేయవచ్చునా అనే అంశం అలా వుంచి ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం మనుష్యులను పుట్టించి బొడ్డు గజీ(?)పోసి సాకినట్లు తమకు చంపే అధికారము వుందనే విధంగా పోయినప్పుడు దీనికి ఫాసిజానికి తేడా ఏమిటి ? ఫాసిస్టు చర్యలు అమలుపరచినవారు ఫాసిస్టు నియంత

కాకుండా ఏమి అవుతుంది? హిట్లరు, ముసోలినిలకు స్పెషల్ కోర్టులు పెట్టినట్లు న్యూరెంబర్ లాంటి కోర్టులు పెట్టి విచారణ జరుపాలని భారతదేశములో వుండే ప్రజాతంత్రవాదులు అడుగుతున్నారు అది అమలు జరుపకపోతున్న జనతా పార్టీని జనతా ప్రభుత్వాన్ని నిందించవలసి వస్తున్నది. చారిత్రిక పాపాలు చెరిగిపోవు. ఇవి అన్ని ఏ ఆదర్శాన్ని పెట్టుకొని చేశారు, ఎవరికి వుపయోగంగా వున్నవనే విషయం మనసులోకి తీసుకోవలసి వుంటుంది. ఎమర్జన్సీలో కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగింది.

అధ్యక్షా, ఈ తీర్మానాన్ని ఒకసారి తమ దృష్టికి తెస్తున్నాను.

'This House recommends to the Central Government to take strong and immediate measures to punish the guilty persons identified by the Shaw Commission appointed by the Government of India."

నేను చెప్పే సర్వ మాటలు విథిన్ ది పర్‌ప్యూ ఆఫ్ ది రెజుల్యూషను వున్నవి ఇప్పుడు కొన్ని ముఖ్యమైన విషయాలు సభ దృష్టికి తెస్తాను ఘటనలు ఒక్కొక్కటి వివరించదలచుకుంటే సమయం పడుతుంది. 20 మాసాల ఎమర్జన్సీ పాలన ఒక చీకటి కాలము. ఈ ఎమర్జన్సీలో చివరకు అధికార పార్టీలో వున్న వారు కూడ నోరు ఎత్తలేకపోయారు. బయట ప్రతిపక్షాల సంగతి వదిలి పెట్టండి మేము విడుదల అయిన తరువాత అనేక మంది చెప్పారు. పేర్లు చెప్పడం భావ్యం కాదు. మీరు చిన్న జైలులో వుంటే మేము పెద్ద జైలులో వున్నామన్నారు. పోలీసులు నిజమైన పరిపాలన సాగించారు, సి.ఐ.డి. లు పరిపాలకులుగా వున్నారు. ఇందిరాగాంధీ వారికి పూర్తి స్వేచ్ఛను యిచ్చింది. ఏ ఒక్క వ్యక్తి, కాంగ్రెస్ మినిస్టరు-కేబినెట్ మినిస్టరు గాని, స్టేటు మినిస్టరు గాని స్వేచ్ఛగా లేడు. చివరకు యింటిలో ఏమి తింటున్నారో, ఆ యింటికి ఎవరు వస్తున్నారో ప్రతి అంశాన్ని సి.ఐ డి. లు రిపోర్టు తయారు చేసి ఇందిరాగాంధీకి యివ్వడం, తద్వారా తనపైన ఎవరైనా వ్యతిరేకం చేయబోతున్నారా అని తెలుసుకోవడం, తన వ్యక్తిత్వం నిలబెట్టుకోవడం కొరకు కాంగ్రెస్ సంస్థలో జిల్లా, తాలూకా. రాష్ట్రస్థాయిలో పని చేస్తున్నటువంటి వారినందరిని అణచడానికి లివరుగా వుపయోగించుకున్నది. ఆ సంగతి అందరకు తెలుసు. ఆఖరుకు మీటింగు పెట్టుకునే హక్కు లేకుండా చేశారు. ప్రజాతంత్ర వాదులైన కుర్రవాళ్లు ఎమర్జన్సీపోవాలని వూరేగింపు తీస్తే వాళ్ళను సిగరెట్లతో కాలుస్తారా? నెత్తులు గొరిగించి వూళ్ళో త్రిప్పుతారా? నగ్న శరీరాలతో వూళ్ళో త్రిప్పుతారా? ఫ్యామిలి ప్లానింగు అని పేరు చెప్పడానికే సిగ్గులేనటువంటి ఘోరాలు చేసి పేదలకు యిండ్లు యిస్తామని, కూలి వారి పేదవారి భూములను భూస్వాములకు అంటగట్టి, ప్రభుత్వ భూముల్లో వుండే పేదలను బేదఖలు చేసి కౌలుదారులను బేదఖలు చేసి ఖబ్జా భూముల్లో నిలబడటానికి అవకాశం లేకుండా చేసి యీ దుస్థితి కల్పిస్తూ, కొద్దిమంది మీకు అనుకూలంగా వుండే వారిని పోషించుకొని వారిని వీకరు సెక్షన్సుకు ప్రతీకగా పెట్టి ఎస్. సి., ఎస్. టి. ల

పూరేగింపుల మొదలు పెడితే వెనుకట నైజాంరాజు, బ్రిటిష్ కాలములో బ్రిటిష్ వారు చేశారు. మారిపోయిన ప్రభువులందరు చేశారు. ముఖ్యమైనటువంటి విషయం. ఈ నాడు మొరార్జీదేశాయ్ గారి కొడుకు తప్పు చేస్తే ఎందుకు విచారణ జరపకూడదు అంటున్నారు న్యాయమైనటువంటి కోరిక. కాని దాని చాటుగా యిది దాగకూడదు. హజారో చుపేకో ఖాకే బిల్లి హాజ్ కో గయా అనే విధంగా జరుగకూడదు కోట్ల తప్పులు చేసి మొరార్జీ కొడుకు చేసిన తప్పును పైకి తీయాలని చెప్పి తమ తప్పులను కప్పి పుచ్చుకోవాలనుకోవడం అవాంఛనీయం. ఎవరు ఏ తప్పు చేసినా దాచవలసిన పనిలేదు మొదటి నుండి నేరాలు చేసి అప్రతిష్టపాలై దేశాన్ని హంతకుల పాలు చేసినటువంటివారి విషయం క్షమించరాని విషయం ఈ విషయములో అధికారపార్టీ సభ్యులు ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

మాటిమాటికి సివిల్ వార్ అంటున్నారు. ఇందిరాగాంధిగారు ఏమి చెప్పారు ఎమర్జన్సీ పెట్టి కోర్టులను ధిక్కరించారు. ఖానూనును ధిక్కరించారు, ఎన్నుకోబడిన సభలను ధిక్కరించారు. ఈరోజు ఏమిటి? షా కమిషన్ అవసరం లేదు, హైకోర్టు లెక్కలేదు, సుప్రీం కోర్టు లెక్కలేదు భార్గవా కమీషను అక్కరలేదు ఆ కమిషన్ నివేదిక తగలబెట్టాలి, అసెంబ్లీని లెక్క చేయము, అవసరమైతే రక్తపాతాం దొర్లాలి అంటున్నారు. ఏ ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారము నినాదాలు యిస్తున్నారు. ఈ మాటలు మీరు ఇందిరా హయాములో అంటే బ్రతికేవారా? జనతా వారి పుణ్యమా అని యింతకాలానికి అవకాశం దొరికింది. పదవీ వ్యామోహముతో అవకాశవాదముతో గద్దెలు అంటిపెట్టుకుని వుండేవే పలుకుబడి వచ్చి నాలుగు ఓట్లు సంపాదించుకోవడానికి అవకాశం వుంటుందనేది గీటురాయిగా తీసుకుంటే ప్రజాతంత్రానికే మహా ప్రమాదం అవ్వవారి జంధ్యాలు అయ్యవారికే ముప్పు. ఎమర్జన్సీ నేరాలకు కమీషను స్పష్టంగా చేస్తున్న వ్యక్తులను ఇందిరాగాంధి. సంజయగాంధి. వారిని మీరు బలపరచిన దానికి దేశాన్ని ప్రమాదమైనటువంటి ఫాసిస్ట్ పంథాన తీసుకుపోయారు. నిజానికి ప్రజాతంత్రం భారతదేశములో కొంత కాలము సుస్థిరముగా ఉండాలంటే బూర్జువా భూస్వామ్య ప్రజాతంత్రమే, కార్మిక ప్రజాతంత్రం కాదు కార్మిక వర్గానికి యీ మాత్రము అయినా హక్కులు వుంటే కార్మిక కర్షక వుద్యమాలు బలపడతాయని మా విశ్వాసం. కాబట్టి ఎమర్జన్సీని ఖండించండి, షా కమీషను నివేదికను బలపర్చండి, నేరాలు జరిపినవారిపై కఠిన శిక్షలు వేయడానికి ముందుకు రండి. సివిల్ వార్ అంటే మంచి పద్ధతి కాదు, పైగా తాతకంటే ముసలోడు లేడు; ఏకూలీలు ఆగరు, ఏరైతులు ఆగరు. ఆగష్టు 28 వ తేదీన సుమారు మూడు లక్షలమంది యువకులు, విద్యార్థులు, రాష్ట్రీ పల్లు ప్రదేశాలతో భారీ ప్రదర్శనలు జరిపి ఏక కంఠముతో షా కమీషను ఆధారముగా దోషులను శిక్షించాలని కోరారు. అవి అన్ని మరచిపోవద్దని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్ వెంకయ్యనాయుడు :— ఈ అనధికార తీర్మానం ఒక పార్టీ ప్రమేయం లేకుండా—ఇందిరా కాంగ్రెస్, జనతా పార్టీ, కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అనే బేధాలు లేకుండా ఈ శాసనసభ మొత్తం యావత్తు, రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజాస్వామ్యవాదులందరూ ఈ తీర్మానాన్ని ఆమోదించవలసిన అవసరం ఉంది. ఈ దేశంలో, ఈ సమాజంలో ప్రజాస్వామ్య వ్యవస్థను నిలబెట్టాలి. ఏ వ్యవస్థ కోసం అయితే గాంధీ మహాత్ముడు, సర్దార్ వల్లభభాయ్ పటేల్, సుభాష్‌చంద్రబోస్ ఆనాడు బ్రిటిష్ వారితో పోరాటం సాగించి తీసుకొని వచ్చారో ఆ వ్యవస్థను మనం కొనసాగించడం కోసం ఈ తీర్మానాన్ని ఈవేళ ఆమోదించవలసిన అవసరం ఉంది. అందుకు పార్టీల యొక్క బారికేడ్సును పెట్టుకోకుండా, పార్టీ యొక్క సిద్ధాంతాలను ప్రక్కకుపెట్టి ప్రజాస్వామ్య పరిరక్షణకు, ఈ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను మళ్ళీ పునరుద్ధరించుటకు సహకరించవలసిందిగా నేను ఇందిరా కాంగ్రెస్ మిత్రులకు మనవిచేస్తున్నాను. ఇంతాక మిత్రులు శ్యామలరావుగారు, పాలకగు వెంకట్రావుగారు చెప్పారు. ఇప్పుడు ఈ సమయంలో వారు ఇక్కడ లేరు రఘురామయ్యగారు ఇందిరాగాంధీ గారి కుమారుడైన సంజయ్‌గాంధీ చెప్పులు-అన్నీ మోసారని, వారు ఈనాడు జనతా పార్టీలో ఉన్నారని చెప్పారు. నేను ఒక్కటి మనవిచేస్తున్నాను. అధికారం కోసం పాకులాడేవారు ఈరోజు ముఖ్యమంత్రిగారు మా ప్రక్కన ఉన్నాడు అని అనో లేక ఇంకెవ్వరి గాలో ఉందని ఆ గాలికి అనుకూలంగా జెండాలు ఎత్తి, పాటలు పాడి, మాటలు మార్చి నాటకాలు ఆడి, విమానాల చుట్టూ తిరిగేవారి యొక్క గతి కూడా రేపు ఇదేనని ఒకసారి గుర్తుపెట్టుకోండి. రఘురామయ్య వచ్చాడు, రేపు ఎంతమంది రావచ్చో ? మంత్రులు కాగలిగినవాళ్లు, ముఖ్యమంత్రులు కాగలిగిన వాళ్ళు చాలామంది మా జనతా పార్టీ నాయకుల చుట్టూ-మొరార్జీదేశాయ్ చుట్టూ, చరణ్‌సింగ్ చుట్టూ తిరిగిన విషయాన్ని మీరు మరచిపోతున్నారని మనవి చేస్తున్నాను. అనేక మంది మహానాయకులు ఈ రోజు ఇందిరా కాంగ్రెస్‌లో కూర్చున్నవారు నిన్నమొన్నటివరకు జనతాపార్టీ ప్రక్కన ఉన్నటువంటివారే. వారు ఈ టికెట్ కోసం ఎప్లయి చేసి టికెట్ దొరకదు, లాభం లేదనే పరిస్థితిలో ఆ ప్రక్కకు వెళ్లి ఈనాడు మాకు ధర్మపన్నాలు చెప్పి ప్రజాస్వామ్యం గురించి ఉపన్యాసాలు ఇస్తూ ఉంటే, మీ సంఖ్యాబలం పెరిగిందని, ఎక్కువ మంది మీ ప్రక్కకు వచ్చారని సంతోషపడుతున్నారేమో, ఇది మీకు 1-20 p.m

(Mr. Speaker in the Chair)

బలం కాదు, ఇది మీకు వాపు. ప్రజాస్వామ్య వ్యవస్థను కూకటి వేళ్లతో పెకలించడంకోసం కుట్రపన్నిన భాగంలో ఇది ఒక భాగం తప్ప ఇది మీ ప్రభుత్వానికి కాని, రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు కాని ఏ మాత్రమూ లాభకరం కాదనే విషయాన్ని గుర్తించుకోవాలని మనవిచేస్తున్నాను. ఆ రోజు వస్తుంది. జగజ్జీవన్‌రాం బాధ పడినరోజు, రఘురామయ్య బాధ పడినరోజు, వెంగళరావు బాధ పడినరోజు, ఇంకా అనేక మంది వ్యక్తులు పశ్చాత్తాపపడే రోజు ఈనాడు వచ్చింది. ఎమర్జన్సీ సందర్భంగా-ఇందిరాగాంధీ అలాపక, ఉన్మాద, కిరాతక

పైశాచిక కృత్యాలను ఆ రోజున పొరపాటున మనం సపోర్టు చేశామే, మనం తప్పు చేసామే, ఈ తప్పును మనం ఏవిధంగా పశ్చాత్తాపన చేసుకోవాలని ఆలోచించే ఎటువంటి రోజు మీకు చాలా దగ్గరలో ఉందని మనవి చేస్తున్నాను.

ఈ షా కమిషను రిపోర్టును నడివీధిలో తగులబెట్టాలని పాలడుగు వెంకట్రావు చెప్పాడు. నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. ఎవరైతే ఈ రాక్షస పాలనకు కారకులయ్యారో, ఎవరైతే ఈ దేశంలో లక్షలాది మంది జైళ్లలోకి త్రోసారో, ఎవరైతే గాంధీ తరువాత గాంధీ అంతటి వాడు నెహ్రూ అంతటివాడు అయిన జయప్రకాశ్ నారాయణ్‌ను అధికారంలోకి రమ్మని అంటే నాకు వద్దు అని చెప్పినటువంటి వ్యక్తిని, భీమ సేన్ సచార్, మొరార్జీ దేశాయ్, వాజ్‌పాయ్ మొదలైనటువంటి అనేక మంది ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులను చీకటికొటాలలోకి త్రోసారో, ఎవరైతే అధికారంలో కూర్చొని మదాంధం ఎక్కిన తరువాత గ్వాలియర్ మహారాణిని, గాయత్రి మహారాణిని స్నేహలతా దేవిని—అలాంటి అనేకమంది స్త్రీలను జైళ్లలో పెట్టి నానా హింసలు పెట్టారో, ఎవరైతే మైనారిటీస్ పేరు చెప్పుకొని వారి ఓట్లతో అధికారంలోకి వచ్చి వారికి బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్సు చేయించి టర్క్‌మెన్ గేట్, ముజఫర్‌పూర్ సంఘటనలలో బాధ్యులై లక్షలాది ముస్లిం సోదరుల యొక్క ప్రాణాలకు ముప్పు కలిగించడానికి కారకులయ్యారో వాళ్ల దిదులు బజారులో తగలబెట్ట వలసిన అవసరం ఎంతో ఉంది కాని షా కమిషను రిపోర్టు మాత్రం కాదని మీకందరికి మనవిచేస్తున్నాను ఏ మోషన్‌కు పోవద్దని కాంగ్రెస్-ఐ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఏదో జనతా పార్టీ సభ్యులు ఈ తీర్మానం పెట్టారని దీనిని వ్యతిరేకించవద్దు. మళ్లీ మీరు ఆలోచించుకునే రోజూ వస్తుంది. నియంతృత్వానికి వ్యతిరేకంగా మీరు కూడా మాతో కలసి పోరాటం సాగించ వలసిన అవసరం ఎంతో వస్తుంది కానిఅది మాత్రం ఆలోచించుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. శ్యామలరావుగారు చక్కని వక్త. కాని ఇలాంటి విషయాలలో మాత్రం ఎప్పుడు పొగడాలో, ఎప్పుడు పొగడ కూడదో ఆయనకు అర్థం కాదు. హరిజనులకు, గిరిజనులకు బ్యాంకులు జాతీయం చేయడం ఏమిటి? రాజభరణాలు రద్దు చేయడం—ఈ కథ ఏమిటి? ఎప్పటి కథ ఇది అంతా? ఇది పాత కదండీ ఇది ఎప్పుడో జరిగిన కథండి, ప్రజలు మరచిపోయిన కథండి, దాని నుంచి ఉపయోగం రాని కథండి, దాని వల్ల ఏమీ జరగని కథండి అది తీసుకొని వస్తే ఏమిటి? నేను ఒక ప్రశ్న అడుగుతాను. 1947 నుంచి 1977 వరకు అంటే 30 సంవత్సరాలు అధికారంలో ఉన్నది ఎవ్వరయ్యా?

శ్రీ జి. రాజారాం :—1977 లో మీరు కూడా వచ్చి చూపించారు.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—శ్రీమతి ఇందిరా గాంధీ అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్య ప్రజానీకానికి, హరిజనులకు, గిరిజనులకు మైనారిటీలకు బలహీన వర్గాలకు నేను సేవ చేస్తాను అంటే మేము అడ్డు వచ్చామా? మీరు అడ్డం వచ్చారా? లేక మీ ప్రక్కన కూర్చొని ఆనాడు ఎవరైతే

ఇందిరాగాంధీని వ్యతిరేకించారో వారు అడ్డం వచ్చారా? ఈ నాడు మీ ప్రక్కన చాలా మంది కూర్చొని ఉన్నారు. మేము ఇందిరా గాంధీని తిడుతున్నాము అంటున్నారు. ఆమె ఏదో దేవత, ఆమెను తిట్టడం పాపం అంటున్నారు. ఇందిరాగాంధీని పై నుంచి క్రిందివరకు వదలిపెట్టకుండా అనేకరకాలుగా మేము విమర్శించిన రీతిలో విమర్శించిన మహానాయకులు మీ పార్టీకి నాయకులు నాయనా, ఒకసారి వెనుక చరిత్రను వెతుక్కోండి, ఎవరు ఇందిరాగాంధీని విమర్శించారో చరిత్రను తిరగవేసి చూడండి. ఇందిరా గాంధీని విమర్శించడం తప్పు అని, విమర్శిస్తే విప్లవం వస్తుందని చెప్పాడు మీకు ప్రజాస్వామ్య వ్యవస్థలో నమ్మకం ఉందా? జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 మాసాలైపోయింది, ఏమి జరిగిందని అంటున్నారు. కాంగ్రెసు పరిపాలన వచ్చి 30 సంవత్సరాలు గడిచింది 11 మాసాల సంగతి దేవునికెరుక. 30 సంవత్సరాలు గడిచింది 15 నెలలు జైళ్లలో గడిచిపోయింది. ఇందిరాగాంధి యొక్క పైశాచిక పరిపాలనలో జనం అంతా నలిగిపోతే అప్పుడు మీకు ఆలోచన రాలేదా? అప్పుడు మీకు ప్రజాస్వామ్యం గుర్తు వచ్చిందా? అప్పుడే మీకందరికీ హక్కుల గురించి గుర్తు వచ్చిందా? ఓంకార్ గారు చెప్పినట్లు జనతా పార్టీ ప్రభుత్వం ఈ పాటికి ఎప్పుడో న్యూరెంబర్గు పద్ధతిలో ఫాసిస్టు వ్యక్తి అయిన హిట్లర్‌ను ఏ విధంగా ఆ రోజున విచారించవలసి వచ్చిందో ఆ పరిస్థితిలో ఇందిరాగాంధీని, ఇందిరాగాంధీ కొమ్ము కాచిన నాయకుల దరినీ పట్టపగలు నడివీధులలో విచారించి ప్రజా కోర్టులలో శిక్ష వేయవలసిన అవసరం ఎంతో ఉందని మనవి చేస్తున్నాను.

దాని విషయంలో జనతా పార్టీ ప్రభుత్వం చాలా ఆలస్యం చేసిందనే దానితో నేను ఏకీభవిస్తున్నాను. అందుకే ఈనాడు ఈ తీర్మానం రూపంగా శాసనసభా ముఖంగా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేద్దామని మనవి చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితి మళ్ళీ రాకుండా ఉండాలంటే, ఇటువంటి సంజయ్ గాంధీలు మరల పునరావృతం కాకుండా ఉండాలంటే, కోర్టుల నోరు మళ్లీ నొక్కి వేయకుండా ఉండాలంటే, పత్రికల నోరు మళ్లీ మూసి వేయకుండా ఉండాలంటే, ఆల్ ఇండియా రేడియో ఆల్ ఇందిర రేడియోగా కాని, మొరార్జీదేశాయ్ రేడియోగా కాని మారిపోకుండా ఉండాలంటే, భవిష్యత్తులో మళ్లీ అధికార దుర్వినియోగం జరుగకుండా ఉండాలంటే మనమందరం దీనిని ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని మనవి చేస్తున్నాను. కాంగ్రెసు-ఐ సభ్యులు మాట్లాడుతూ చెప్పులెత్తిన వ్యక్తులు పార్టీలు మార్చారని చెప్పారు. అందుకే నేను చెబుతున్నాను. ఇలాంటి అవకాశ వాదులకు అవకాశం ఇవ్వకుండా, అధికారాన్ని దుర్వినియోగం చేసి మళ్లీ పార్టీలు మార్చకుండా, ఏమిచేసినా ప్రజలు మరచిపోతారనే వ్యక్తులకు అవకాశం కల్పించకుండా ఉండడానికి షా కమిషను రిపోర్టు మీద తీవ్రమైన చర్యలు తీసుకోమని చెప్పి మేధావులు. సామాన్య ప్రజానీకం కోరుతున్నారనే విషయాన్ని గుర్తించుకోవాలని మనవిచేస్తున్నాను. ముజఫర్‌పూర్‌లో, టర్క్‌మెన్ గేటులో నష్టపోయింది ముస్లిం సోదరులు కాదా? గోదావరిఖనిలో ఆంజనేయులు అనే స్టుడెంటు ముఖ్యమంత్రి సభలో ఎమర్జన్సీకి వ్యతిరేకంగా

కరపత్రాలు పంచితే సిగరెట్లతో అతనియొక్క శరీరంలో ఉన్నటువంటి అన్ని భాగాలలో-92 స్థానాలలో కాల్చిన ఈ కిరాతక ప్రభుత్వంలో ఆనాడు వ్యక్తులుగా ఉన్నటువంటి వారిని మనం సపోర్టు చేయాలా ? దానిమీద చర్య తీసుకోమని చెబితే తప్పా ? స్నేహాలతను జైలులో నానా బాధలు పెట్టి ఆమె చని పోవడానికి కారకులయిన వ్యక్తులమీద చర్య తీసుకోమని అంటే తప్పా ? కుటుంబ నియంత్రణ ఆపరేషన్సుతో—పెళ్ళి అయిన వాళ్ళను, పెళ్ళి కాని వాళ్ళను-మగ వాళ్ళను, ఆడ వాళ్ళను, ఇద్దరూ కాని వారు ఎవరైనా ఉంటే వారిని-అందరినీ కూడా బలవంతంగా పట్టపగలు నడివీధులలో పట్టుకొని రాత్రులు సినిమాలకు పోయి వస్తూ ఉంటే విచక్షణ లేకుండా పట్టుకొని కత్తిరించి పారేశారే ? అటువంటి వ్యక్తులమీద, అధికార దుర్వినియోగం చేసినవారిమీద చర్య తీసుకోమంటే తప్పా ? దానిని మీరు ఛాలెంజి చేస్తున్నారా ? సివిల్ యుద్ధం వచ్చేస్తున్నదని పాలడుగు వెంకట్రావు చెప్పారు. రానీయండి, దానిని ఫేస్ చేస్తాము ఈ దేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థ పనికిరాదు అని మీరందరూ అనుకుంటే ఈ రాష్ట్రంలో మీరు అధికారంలో ఉండి కూడా మేము గూడ్సును డెలివరీ చేయలేము, సివిల్ వార్ ద్వారా సుగమంగాపోతుంది అని అనుకుంటే రండి. సివిల్ వార్ ద్వారా తేల్చుకుంటారు. కాని ఒక్క విషయం గుర్తు ఉంచుకోండి. 30 సంవత్సరాలు మేము ఓపికపట్టి ఉన్నాము. 5 ఎలక్షన్సులో మీకు అవకాశం ఇచ్చాము. మేము ప్రజాస్వామ్య వ్యవస్థమీద నమ్మకం కలిగి ఉన్నాము. అత్యవసర పరిస్థితి ప్రకటించినా, నాయకు లందరినీ జైళ్లలో పెట్టినా. మమ్ములనందరినీ జైళ్లలో పెట్టినా, కోర్టుల నోళ్లు మూసివేసినా, పత్రికలను త్రొక్కివేసినా, రేడియో గొంతను నలిపివేసినా, అనేక రకాలుగా అధికార దుర్వినియోగంచేసి పెద్దపెద్ద వాళ్లందరినీ మీ పార్టీలో చేర్చుకొని—టాటాల, బిర్లాల, డాల్మియాల ఆస్తులు, పెట్టుబడులు పెరగడానికి కారకులైనటువంటి మీకు 30 సంవత్సరాలు టైము ఇచ్చి మేము చూస్తే 11 మాసాలలో ప్రజాస్వామ్యం పోయింది అంటున్నారు. ఇందిరా గాంధీని తాకితే ఏమి అవుతారో అంటున్నారు. ఈ ఎమర్జన్సీ కిరాతకాలకు బాధ్యురాలైన ఇందిరా గాంధిని చిత్తుచిత్తుగా ఉత్తర దేశ జనం ఓడించారు. ఆమె స్వంత నియోజక వర్గంలో లక్షల మెజారిటీలో ఓడించిన ప్రజల తీర్పును మీరు కాదంటారా ? ఈ నాడు ఇందిరా గాంధి ఊరేగింపులో వచ్చింది, మీటింగులు పెడితే ఎంతో జనం వచ్చారని అంటున్నారు; సినిమా యాక్టరు వస్తే, విలన్ వస్తే జనం అంతా వస్తారు. హిట్లర్ వస్తే జనం వచ్చారు అటువంటి హిట్లర్‌ను బంధించి తీసుకొనివస్తే చూడడానికి లక్షలాది మంది వచ్చారు జనం వచ్చి ఇందిరా గాంధిని చూస్తే మారిపోతారా ? వాజపాయ్, మొరార్జీ దేశాయ్ వస్తే లక్షలాదిమంది జనం వచ్చారు కాబట్టి మీ ప్రభుత్వం రాజీనామా చేసి మాకు ఇమ్మని అడిగామా ? అది ప్రజాస్వామ్య వ్యవస్థ అనిపించుకోదు మిమ్ములను ప్రజలు ఓడించారు మీరు చేసిన తప్పులకు, ఎమర్జన్సీ కాలంలో మీరు చేసిన దారుణమారణ హింసా కృత్యాలకు ప్రజలు బుద్ధి చెప్పారు. బుద్ధి

తెచ్చుకొని ఈ 5 సంవత్సరాలలో మీరు మీ పద్ధతులు మార్చుకోండి. అత్యవసర పరిస్థితి పునరావృతం కాకుండా, దేశంలో ఇటువంటి పైశాచిక, కిరాతక కృత్యాలు తిరిగి పునరావృతం కాకుండా, ప్రజాస్వామ్యంలో నమ్మకం కలిగిన వ్యక్తులుగా మీ బుద్ధులు మార్చుకొని ప్రజలముందుకు రండి. మొరార్జీదేశాయ్ గెలుస్తాడో, ఇందిరా గాంధి గెలుస్తుందో, ఇంకొకరు గెలుస్తారో ఆనాడు తెలుసుకుందాము మళ్ళీ ఎలక్షను టైము రాకుండానే మీరు ఛాలెంజిచేస్తే మేము ఎందుకు సిద్ధంగా ఉండాలి ? మీకు అంతర్యుద్ధం కావాలి అంటే వీధులలో తేల్చుకోండి. ఎవరు ప్రోత్సహిస్తారో తెలుస్తుంది. పార్లమెంటులో జనతా పార్టీకి, జనతా పార్టీని బలపరచే మిత్ర పక్షాలకు మెజారిటీ ఉంది. వారిని ప్రజలు బలపరిచారు ప్రజలు—మాకు ఈ సోషలిస్టు శక్తులు మాకు వద్దు, ఎమర్జన్సీ మళ్ళీ పునరావృతం కాకూడదు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కలిగిన, మహాత్మాగాంధీ కలలుకన్న రాజ్యం కావాలని కోరినప్పుడు ప్రజాస్వామ్య తీర్పును గౌరవించకుండా, 11 మాసాలలో కొంప మునిగిపోయిందని తిరుగుబాటు చేస్తారా ? ఈ తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరచాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక నూతన పంథాను మీరందరూ చేబట్టవలసిందిగాను, చెప్పులు మోసే పరిస్థితి మీకు రాకుండా చూసుకోవాలని మనవి చేస్తున్నాను.

We must cut across the party limits because this is an issue concerning the entire State. concerning the entire Nation. అందువల్ల అన్ని వర్గాల వారు ఇందిరాగాంధిని శిక్షించాలని అంటున్నారు. మీరు కూడా కలసి రావాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

## Anuuncement

### Re:—Exstension of time for the withdrawal of nominations to the financial commitees

మిష్టరు స్పీకర్:—నేను ఒక ప్రకటన చేయవలసి ఉంది. నామినేషన్స్ విత్ డ్రాయల్స్‌కి 18 వ తేది వరకు పొడిగించుమని కోరారు. అందుచేత అందరూ ఏకీభవిస్తే ను 13 తేదీ వరకు పొడిగిస్తాను. మీరంతా అంగీకరించినట్లు భావిస్తున్నాను.

18 వ తేదీని సాయంత్రం 4 గంటల లోపల విత్ డ్రాయల్‌కు తీసుకుంటారు. అవసర మైన 15 తేదిన 10-00 గంటనుండి 1-00 పి. ఎం. వరకు ఎలక్షన్ జరుగు తుంది.

మనం తిరిగి రేపు ఉదయం 8-30 గంటలకు సమావేశం అవుదాము. 1

(Then the House then adjourned to meet again at 8-30 A. M. on 9-9-1970.)